
ఉప వేదాంగాలు

# పతంజలి యోగదర్శనము - ఒక పరిశీలనము



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్

www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org

Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# ాద్మసంహితలోని యోగపాదమ
# పతంజలి యోగదర్శనమ
## -ఒక పరిశీల



డా. డి.నరసింహార

# ముందుమాట

ప్రొఫెసర్ ఎస్ బి రఘునాథాచార్య
ఆచార్యులు & అధ్యక్షులు
సంస్కృతవిభాగం
శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం
తిరుపతి

వైదికవాఙ్మయం ప్రాదుర్భవించిన తరువాత, ధర్మశాస్త్రోద్భవానికి కొంచెం ముందు ఆగమశాస్త్రాలు రూపుదిద్దుకున్నాయని ఆధునిక విమర్శకులు అభిప్రాయపడుతున్నారు సంప్రదాయవాదులు వీరితో ఏకీభవించరు శ్రీమన్నారాయణ ముఖకమలం నుంచి ఆవిర్భవించిన పాంచరాత్రవాఙ్మయం జ్ఞాన-యోగ-క్రియా-చర్యాపాదాలుగా ఉపదేశించబడింది భగవదారాధనరూపమైన చర్యకు, జ్ఞాన-యోగ-క్రియలుమూడు, ఆగమాలలో అంగాలుగా అమరి ఉన్నాయి కర్షణాది ప్రతిష్ఠాన్త క్రియాకలాపంగాని, ఉత్సవాది ప్రాయశ్చిత్తాంత క్రియాకలాపంగాని ఆరాధనకు అంగమే అవుతున్నది ఆరాధన నిత్య-నైమిత్తిక-కామ్యోత్సవరూపం ఈ నేపథ్యంలోని యోగపాదం నిరూపిస్తున్న యోగప్రక్రియ ఈ శాస్త్రంలో చోటుచేసుకుంది

షడ్దర్శనాల్లో పాతంజలయోగదర్శనం అష్టాంగయోగమార్గంద్వారా యోగవిద్యను బోధిస్తున్నది చిత్తవృత్తినిరోధమే యోగమని పతంజలి అభిప్రాయం పతంజలి చెప్పిన యోగం అంగి ఆగమాలు బోధించే యోగం అంగం యోగస్వరూపాన్ని బోధించడంలో రెండుశాస్త్రాలకు సాదృశ్య-వైసాదృశ్యాలు చాలా ఉన్నాయి ఈ దృక్కోణంలో ఇంకా ఎంతో పరిశోధన జరగాల్సి ఉంది

శ్రీనరసింహారెడ్డి పాంచరాత్ర-వైఖానసాగమాలలో కొన్ని తత్వాలపై ఎమ్.ఫిల్, డిగ్రీ కోసం పరిశోధనచేస్తూ ఆ శాస్త్రాలతో పరిచయం సంపాదించుతున్నాడు కనుక పాతంజలయోగదర్శనం చెప్పే యోగానికి, పాంచరాత్రంలోని పాద్మసంహిత-యోగపాదంలోనిరూపించే యోగానికిమధ్యగల సాదృశ్య-వైసాదృశ్యాలను, ఆధాన-ప్రధానాలను పరిశీలిస్తే బాగుంటుందని ఈ అంశాన్ని అతని పరిశోధనకు సూచించాను అతను నా మార్గదర్శకత్వంలో శ్రద్ధగా, ఈ విశిష్టాంశాన్ని అధ్యయనం చేశాడు ప్రామాణికమైన సిద్ధాంతవ్యాసం తయారైంది ఆంధ్రప్రదేశ్‌లో గల విశ్వవిద్యాలయాల్లో ఆగమశాస్త్రాల్లో పరిశోధన చేసి, డిగ్రీని సంపాదించడం అతనితోనే ప్రారంభమవుతున్నది

ఇంతవరకు యోగమార్గంలో వెలుగులోనికి రాని అంశాలెన్నో ఈ సిద్ధాంతవ్యాసంలో వెలుగు చూశాయని చెప్పడానికి ఎంతో సంతోషిస్తున్నాను శ్రీరెడ్డి ముందు ముందుకూడా ఈ క్షేత్రంలోని తన పరిశోధన కొనసాగిస్తూ ఆగమశాస్త్రాలలోను, యోగదర్శనంలోను నిగూఢంగా ఉన్న అంశాలను సామాన్యులకు అందిస్తాడని, దానికి కావలసిన శక్తియుక్తులను అత్యధికంగా శ్రీపద్మావతీ జాని భగవాన్ శ్రీనివాసుడు అతనికి అనుగ్రహించాలని ప్రార్థిస్తున్నాను ఈ పరిశోధన ప్రబంధాన్ని ఆంధ్రులు ఆదరంతో స్వాగతిస్తారని భావిస్తున్నాను

శాస్త్రీయమైన ఈపరిశోధనలో కృతకృత్యుడై, ఫలాన్ని పదిమందికి అందించడానికి ముందుకొచ్చిన శ్రీనరసింహారెడ్డిని మనసారా అభినందిస్తున్నాను

సత్యమ్<br>
19-9-90

—ఎస్ బి రఘునాథాచార్య

# మంగళాశాసనము

కె. మోహనమురళీధరాచార్యులు
మీమాంసా శిరోమణి, శాస్త్ర
సంస్కృతాధ్యాపకులు
ప్రభుత్వ జూనియర్ కళాశాల
పాకాల

ప్రాచీన భారతీయ సంప్రదాయంలో శ్రియఃపతియగు భగవన్నారాయణుని అర్చావతారం వైభవమును తెలియజేయు ఆగమములు పాంచరాత్రము, వైఖానసము అని రెండువిధములు. అందు పాంచరాత్రాగమము "పాంచరాత్రస్య కృత్స్నస్య వక్తా నారాయణః స్వయం" అను వాక్యముపట్టి విశిష్టమైనది. అష్టోత్తర శతసంహితలలో పాద్మసంహిత సుప్రసిద్ధము. ఇందలి జ్ఞాన యోగ, క్రియా, చర్యాపాదములలో దేవాలయనిర్మాణము మొదలు మహోత్సవ ప్రతిష్ఠాది కర్మానుష్ఠానము వరకూ విశదీకరింపబడినవి.

పతంజలి నిరూపించిన యోగమునకు పాద్మసంహితలోని యోగమునకు సాధర్మ్య-వైధర్మ్యములను ఇంతవరకెవ్వరు నిరూపించినట్లవగతంకాలేదు. అట్టి లోటును పూర్తిచేయుటకు శ్రీ బి. నరసింహారెడ్డి పూనుకొనుట ముదావహము.

ఆగమములోని నిగూఢ విషయములను సామాన్య ప్రజానీకమునకు శ్రీ రెడ్డి ఇతోధికముగా అందించవలెనని, అందుకు తగిన శక్తియుక్తులను కలిగి ఆగమశాస్త్రమునకు అమూల్యమైనసేవ చేయవలెనని అభిలషించుచు, శ్రీ రెడ్డిని శ్రియఃపతియగు శ్రీనివాసుడు ఆయురారోగ్యములను ప్రసాదించి కాపాడవలెనని ఆచార్య మంగళాశాసనము.

పాకాల
27-10-1990

కె. మోహనమురళీధరాచార్యులు

# కృతజ్ఞతలు

శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం సంస్కృత విభాగమున ఇదం ప్రథమముగా ఆగమశాస్త్రములు – యోగదర్శనములపైన పరిశోధన చేయుటకు అవకాశము కల్పించడమే కాకుండా పర్యవేక్షణ బాధ్యతను స్వీకరించి అడుగడుగునా సూచనలిస్తూ, ప్రోత్సాహపరుస్తూ నా పరిశోధనను సఫలమగునట్లు చేసిన గురువర్యులు ప్రస్తుతశాఖాధ్యక్షులు ప్రొఫెసర్ ఎస్ బి రఘునాథాచార్యులగారికి

నన్ను పరిశోధన చేయుటకు ప్రోత్సాహపరచిన డా॥ వి వరదాచారి గారికి, ప్రొఫెసర్ వి ఆంజనేయశర్మ గారికి

అడిగినదె తడవుగా ఫోర్‌వర్డ్ వ్రాసి ఇచ్చిన ప్రొఫెసర్ ఎమ్ నరసింహాచారి గారికి

నా పరిశోధన నిర్విఘ్నంగా కొనసాగడానికి తగు ప్రోత్సాహమిచ్చిన శ్రీ బి ఎ హుస్సేని గారికి, మరియు మా శాఖాధ్యాపకులకు, శ్రీమురళీధరన్ గారికి, శ్రీ జి టి వి ఆర్ గారికి,

నా పరిశోధనకు సహకరించిన మిత్రులు డా॥ యస్ జి డి చంద్రశేఖర్, డా॥ ఇ చంద్రమౌళి, ఎస్ బి యస్ పాణి గార్లకు

నా పరిశోధన సమయమున మనసా వాచా కర్మణా చేదోడు వాదోడుగానున్న నా శ్రీమతి డి వసుంధరాదేవికి

మరియు ఎస్ వి యూనివర్శిటీ లైబ్రరీ అధికార్లకు ఎస్ వి

యు. ఓ. ఆర్, ఐ. అధికార్లకు కేంద్రీయ సంస్కృత విద్యాపీఠం గ్రంథాలయ అధికార్లకు, పాండిచ్చేరి ఫ్రెంచ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండాలజీ అధికార్లకు,

ఈ పుస్తక ప్రచురణకు తగిన ఆర్థికసహాయాన్ని అందించిన తిరుమల తిరుపతి దేవస్థానం అధికార్లకు, చక్కగా ముద్రించిన శ్రీసత్యసాయి ప్రింటర్స్ అధినేత డి. యస్. పి. రామకృష్ణ గారికి

ముఖపత్రాన్ని చక్కగా తీర్చిదిద్దిన డా॥ పేటశ్రీ, గోపి గార్లకు అందరికి నా కృతజ్ఞతలు.

డి. నరసింహారెడ్డి

# ప్రస్తావన

ఆరాధన విధులను బోధించు శాస్త్రములకు ఆగమశాస్త్రములని పేరు ఇవి శైవ-వైష్ణవ-శాక్త భేదముతో మూడు విధములుగ నున్నవి విష్ణ్వాలయములకు సంబంధించిన నిర్మాణ ప్రతిపాదులను నిత్యనైమిత్తిక కామ్యోత్సవాదులను ప్రాయశ్చిత్తములను నిరూపించి ఆరాధనముద్వారా సాధకులకు మోక్షప్రాప్తి కలుగునట్లు వైష్ణవాగమములు కృషిచేయుచున్నవి పాంచరాత్ర వైఖానస - భేదముతో ఈ వైష్ణవాగమములు రెండువిధములు

పాంచరాత్రాగమ వాఙ్మయము చాల విస్తారమైనది ఇందులో 108 సంహితలున్నట్లు పారంపరికమైన సంప్రదాయము తెలియజేయుచున్నది శాస్త్రాంతర ప్రకరణములలోని సంహితానామములను పరిశీలించినను ఈ అభిప్రాయము సత్యమేనని ఎంచుచున్నది వీటిలో కొద్ది సంహితలు మాత్రమే ఇప్పటికి ప్రచురింపబడినవి

రత్నత్రయములో ఒకటియగు జయాఖ్య సంహితనుండియే పాద్మసంహిత ఏర్పడి అభివృద్ధిచెందినది పాద్మసంహితయందు జ్ఞాన యోగ-క్రియా-చర్యా పాదములను నాలుగు విభాగములు కలవు

పాద్మసంహితలోని యోగపాదము ఆగమశాస్త్రములకు తగినట్లు కొన్ని యోగాంశములను ప్రతిపాదించుచున్నది పాతంజల యోగ దర్శన ప్రభావము పాద్మసంహితలోగల యోగపాదముపై ఎంతవరకున్నది? ఏయే అంశములపై యున్నది? మరియు పాంచరాత్ర యోగముయొక్క ప్రత్యేకత ఏమి? అను అంశములను కూలంకషముగా అధ్యయనము చేయుటయే నా పరిశోధన ముఖ్యోద్దేశ్యము ఈ సిద్ధాంత వ్యాసమును ఆరు అధ్యాయములుగా విభజించుకొని క్రింద పేర్కొనిన విధముగ విభిన్నాంశములను పరిశీలించితిని

ప్రథమాధ్యాయమున పాంచరాత్ర వాఙ్మయస్వరూపము నిరూపించి పాంచరాత్రశబ్దార్థ నిర్వచనము చేయబడినది పాంచరాత్ర శాస్త్రోత్పత్తి వికాసములను సమీక్షించి పాంచరాత్ర ప్రశంసను గూర్చి వివరించబడినది మరియు సంహితల సంఖ్య-సంహితా ప్రతిపాద్యము, సంహితా విభాగములను గూర్చి విపులముగా చర్చించబడినది

ద్వితీయాధ్యాయమున పాద్మసంహితా స్వరూపము, కాల-ప్రతిపాద్యాంశములు నిరూపించబడినవి పాద్మసంహితలోని యోగపాదము, దాని ఆవశ్యకత, యోగాంగములు వివరించబడినవి జయాఖ్య సంహితలోని యోగాఖ్యానమును గూర్చి చర్చించి, యోగాఖ్యాన-యోగపాదముల సాదృశ్య పరిశీలనము చేయబడినది

తృతీయాధ్యాయమున దర్శన వాఙ్మయము, యోగ ప్రభేదము యోగదర్శనము అను అంశములు విశదపరచబడినవి మరియు యోగ శబ్ద నిర్వచనము, యోగదర్శన కర్తృత్వమును గూర్చి చర్చించబడినది పతంజలుల సంఖ్యను గూర్చి విపులముగా నిరూపించబడినది యోగదర్శన కాలనిర్ధారణము, యోగాంగముల స్వరూపము, యోగప్రశంస ఈ అధ్యాయమున విశిష్టాంశములు

చతుర్థాధ్యాయమున యోగదర్శన యోగపాద పౌర్వాపర్యము సోపష్టంభముగ నిరూపించబడినది పాతంజల యోగము, పాంచరాత్ర యోగముల స్వరూపమును పరిశీలించి ఆ రెండింటికి గల విషయ భేదము-లక్ష్యభేదము స్పష్టముగ వివరించబడినది

పంచమాధ్యాయమున యోగాంగముల సాదృశ్య - వైసాదృశ్యములను నిరూపించి, యమ-నియమ-ఆసన-ప్రాణాయామ-ప్రత్యాహార-ధారణా-ధ్యాన-సమాధులు యోగదర్శనమునందు యోగపాదము నందును ఎట్లు ప్రతిపాదించబడినవో వివరించితిని మరియు అవి అట్లుండుటకు కారణమునేమో సమగ్రముగ సమీక్షించితిని తరువాత యోగ

పాదముపై యోగదర్శన ప్రభావమెంతవరకు గలదో పరిశీలించి క్రియా చర్యాపాదముల యందు యోగ ప్రసక్తిని గూర్చి విస్తరముగ చర్చించితిని.

చివరిదగు ఆరవ అధ్యాయమున నాపరిశోధనమున నిగ్గుతేలిన అంశములను ఉపసంహార వ్యాజమున సంగ్రహముగ పేర్కొంటిని.

పాంచరాత్ర యోగమును పాతంజల యోగమును ఒక్కచోట పరిశీలించవలెనను తలంపు ఈ పరిశోధనకు నిదానమైనది. యథాశక్తి ఆ రెంటిని ఈ సిద్ధాంత వ్యాసమున సాదృశ్య-వైసాదృశ్య పద్ధతితో పరిశీలించితిని

# విషయసూచిక


| | | |
|---|---|---|
| | ప్రస్తావన | x |
| 1 | ప్రథమాధ్యాయము | 1–52 |
| 1 1 | పాంచరాత్ర వాఙ్మయము | 1 |
| | పాంచరాత్ర శబ్దార్థము | 2 |
| | ఆగమశబ్ద నిర్వచనము | 3 |
| | ఆగమశబ్ద స్వరూపము | ” |
| | పాంచరాత్ర పదవ్యుత్పత్తి | 4 |
| | పాంచరాత్ర సత్రం | 11 |
| | పాంచరాత్రశాస్త్రము ఉత్పత్తి–వికాసములు | 12 |
| | ఏకాయన వేదము | 14 |
| | పాంచరాత్ర శాస్త్ర వికాసము | 29 |
| | ఆదికాలము | 30 |
| | ఆగమకాలము | ” |
| | ఆచార్యకాలము | 31 |
| | ఆధునిక కాలము | ” |
| | పాంచరాత్ర ప్రశంస | 32 |
| | సంహితలు వాటి సంఖ్య | 38 |
| | సంహితా ప్రతిపాద్యము | 47 |
| | దేవాలయములు – మూడుదశలు | 48 |
| | సంహితా విభాగము | 49 |
| | దివ్యము | 50 |
| | మునిభాషితము | ” |
| | మానుషము | ” |
| | సాత్త్వికాది భేదము | 51 |
| 2 | ద్వితీయాధ్యాయము | 53 77 |
| 2 1 | పాద్మసంహిత | 53 |
| | పాద్మసంహితా స్వరూపము | 54 |
| | పాద్మ సంహితా విభాగము | 55 |
| | పాద్మసంహితా కాలము | 56 |

| | | |
|---|---|---|
| | పాద్మసంహితా ప్రతిపాద్యము | 61 |
| | జ్ఞానపాదము | 62 |
| | యోగపాదము | 63 |
| | క్రియాపాదము | ,, |
| | చర్యాపాదము | 64 |
| 2 2 | యోగపాదము | 65 |
| | యోగపాదావశ్యకత | 66 |
| | యోగపాద ప్రతిపాద్యము | 67 |
| | ప్రథమాధ్యాయము | ,, |
| | ద్వితీయాధ్యాయము | 68 |
| | తృతీయాధ్యాయము | ,, |
| | చతుర్థాధ్యాయము | 69 |
| | పంచమాధ్యాయము | 70 |
| | యోగాంగములు | ,, |
| | యోగాఖ్యానము - యోగపాదము | 72 |
| 3 | తృతీయాధ్యాయము | 78 - 113 |
| | దర్శనవాఙ్మయము | 78 |
| | యోగప్రభేదములు | 79 |
| | యోగదర్శనము | 82 |
| | యోగశబ్ద నిర్వచనము | 83 |
| | యోగదర్శన కర్తృత్వము - పతంజలి | 85 |
| | పతంజలు లెందరు? | 88 |
| | యోగదర్శనకాలము | 93 |
| | యోగదర్శన ప్రతిపాద్యము | 100 |
| | సమాధిపాదము | ,, |
| | సాధనపాదము | 101 |
| | విభూతిపాదము | 102 |

| | | |
|---|---|---|
| | సమాధి | 145 |
| | యోగదర్శనము | ” |
| | యోగపాదము | ” |
| | సమీక్ష | 146 |
| 5.2 | యోగపాదముపై యోగదర్శన ప్రభావము | ” |
| 5.3 | క్రియాచర్యాపాదములు – యోగప్రసక్తి | 149 |
| | క్రియాపాదము | 150 |
| | చర్యాపాదము | 152 |
| 6 | షష్ఠాధ్యాయము | 158–161 |
| 6.1 | ఉపసంహారము | 158 |
| | ఉపయుక్త గ్రంథావళి | 163 |
| | 1 మూలగ్రంథములు (Original Texts) | ” |
| | 2. పరిశీలనలు (Studies) | 173 |
| | 3. పరిశోధన పత్రములు (Research Papers) | 178 |
| | సంస్కృతం | ” |
| | English | ” |
| | తెలుగు | 180 |
| | సంకేతపదసూచి | 181 |

# పాద్మసంహితలోని యోగపాదము - పతంజలి యోగదర్శనము - ఒక పరిశీలన

## 1 ప్రథమాధ్యాయము :

### 1.1 పాంచరాత్ర వాఙ్మయము :

ఆరాధనము సగుణ - నిర్గుణ భేదముచే రెండు విధములు సగుణారాధనము వ్యష్టి - సమష్టి భేదముచే ద్వివిధము. నిర్గుణారాధనము కేవల వైయక్తికము వ్యష్టిరూపమగు సగుణారాధనము గృహమునకే పరిమితము అది సమష్టిరూపమగునపుడు ఒక కేంద్రమవసరమగుచున్నది ఆ కేంద్రమే దేవాలయము

దేవాలయారాధనమును, దానికాశ్రయమగు దేవాలయ నిర్మాణ-ప్రతిష్ఠాదులను, ఉత్సవ ప్రాయశ్చిత్తములను, తదంగములను వర్గీకరించి ప్రతిపాదించునవి ఆగమ శాస్త్రములు ఇవి స్థూలముగ వైష్ణవ-శైవ భేదముచే రెండు విధములు. అందు వైష్ణవాగమములు పాంచరాత్ర - వైఖానస భేదముతో రెండు విధములుగా నున్నవి శైవాగమములు కామికాది భేదముచే అనేక విధములుగానున్నవి [1]

---

1 Gonda, Jan A History of Indian literature, Vol. II Fasc 1. otto Harrassowitz WIES BADEN, 1977 p 181.

కొందరు విమర్శకులు 1 వైష్ణవ 2 శాక్త 3 శైవభేదములతో ఆగమములు త్రివిధములని, శాక్తాగమములకు సంబంధించిన తంత్రములు చాలా ప్రాచీనమైనవని అభిప్రాయపడుచున్నారు[2]

ఋగాది వేదవిభాగము జరుగుట ముందున్న వేదరాశికి "ఏకాయన వేద"మని పేరు[3] ఋగాది వేదశాఖలేర్పడిన తరువాత ఆ ఏకాయన శ్రుతి నశించిపోయినది ఏకాయన వేదసారమును తీసికొని శ్రీమన్నారాయణుడు పాంచరాత్ర శాస్త్రమును చతుర్ముఖ - నారదాదులకు ఉపదేశించెను ఆ ఉపదేశ సంగ్రహములే సంహితలుగా ఏర్పడినవి శ్రీమన్నారాయణుని నుండి ఉపదేశమునందిన బ్రహ్మాదులు తిరిగి ఎందరికో మహర్షులకుపదేశించగా, వారు కాలక్రమేణ వారి శిష్యులకుపదేశించగా ఈ శాస్త్రము శాఖోపశాఖలుగా విస్తరించినది పాంచరాత్రమున అష్టోత్తరశత సంహితలున్నట్లు ప్రసిద్ధికలదు

1 1 1 పాంచరాత్ర శబ్దార్థము

పాంచరాత్ర శాస్త్రమునకు ఆగమమను వ్యవహారము గలదు సంస్కృత వాఙ్మయమున ఆగమ శబ్దము పలునార్థములలో ప్రయోగించబడినది ఈ శబ్దమునకు బహువిధములైన వ్యుత్పత్తులు దొరకుచున్నవి మోక్షసాధకమగు ఈ శాస్త్రమునకు సరిపోవు వ్యుత్పత్తులను ఇచట పరిశీలింతము

2 Varadachary V Agamas and South Indian Vaisnavism Prof M Rangacharya Memorial Trust Madras P 57

3 Apte P P Ekayanaveda CASS Studies Number I pp 145 155

ఆగమశబ్ద నిర్వచనము

ఆజ్ + గమ్ + అచ్ = ఆగమ ఆజ్ అను ఉపసర్గముందు
గమనార్థకమగు గమ్ ధాతువునకు అచ్ ప్రత్యయము చేర్చగా
" శబ్దమేర్పడుచున్నది గమనార్థక ధాతువులన్నియు జ్ఞానా
ర్థకములు కూడ అగుటవలన" జీవులకు సంసార బంధమును తప్పించి
శాశ్వతమైన మోక్షమును కలిగించు మార్గమును ఉపదేశించు తత్త్వ
శాస్త్రము" అని ఆగమ శబ్దమునకు అర్థము తెలియుచున్నది 5

ఆగమ స్వరూపము :

తారానాథ తర్క వాచస్పతి సమకూర్చిన తర్కవాచస్పత్యము
నందు ఆగమ శబ్ద స్వరూపమిట్లు వివరింపబడినది 6— 1 సృష్టి
2 ప్రళయము 3 దేవతార్చనము 4 సుఖసాధనము 5 మంత్ర
పురశ్చరణము 6 వశ్య - ఆకర్షణ - విద్వేషణ - మారణ మోహన -
స్తంభనములను, షట్కర్మలను సాధించుట 7 చతుర్విధ ధ్యాన
యోగము అను ఈ ఏడు లక్షణములతోనుండు శాస్త్రమును ఆగమమని
అందురు

---

5 V P 10
6 Raghunadhacharya S B Pancaratra Prasastyam
Souvenir All India Veda Vedanta Agama Literary
Exhibition Tirumala 1972 P 8
సృష్టిశ్చ ప్రళయశ్చైవ దేవతానాం తథార్చనమ్ ।
సాధనం చైవ సర్వేషాం పురశ్చరణ మేవ చ ॥
షట్కర్మ సాధనం చైవ ధ్యానయోగశ్చతుర్విధః ।
సప్తభిర్లక్షణైర్యుక్తం త్వాగమం తద్విదుర్బుధాః ॥ త వా పు 618

మరియు మోక్షప్రాప్త్యుపాయముల నుపదేశించుచు ఆచారములఁ జెప్పుటవలనను, శ్రీ మహావిష్ణు మాహాత్మ్యకథనము వలనను ఇది ఆగమమని ఎఱుఁగఁబడినదని శ్రీపురుషోత్తమసంహిత ప్రతిపాదించుచున్నది ?

1.1.3 పాంచరాత్ర పదవ్యుత్పత్తి

పాంచరాత్రము అను పదమునకు ప్రవృత్తి నిమిత్తము ఏమై యుండును ? అను అంశమున సంహితలలో భిన్నాభిప్రాయములు కనబడుచున్నవి. పాంచరాత్రశాస్త్రముపై పరిశోధనలు చేసిన ప్రాచ్య పాశ్చాత్య పండితులు ఈ అంశమును కూలంకషముగా విచారించి యున్నారు. వారి అభిప్రాయములన్నింటిని ఈ ప్రకరణమున విశ్లేషించి అన్నివిధముల ఈ శాస్త్రమునకు తగినవ్యుత్పత్తి ఏదియని నిర్ణయింతము.

పాంచరాత్ర శబ్దమును చాల సంహితలు పరామర్శించియున్నవి కనుక ఈ శబ్ద - స్వరూప స్వభావములను గుర్తించుటకు కొన్ని పాంచరాత్ర సంహితలు ప్రధానమైన ఆకరములగుచున్నవి. అట్లే । ప్రకృత శాస్త్రమునకు సాక్షాత్తుగ సంబంధించకపోయినను పంచరాత్ర శబ్దము శతపథబ్రాహ్మణమునందును ప్రయోగింపబడినది. అది సత్రయాగ పర్యాయము. అందువలన సాంప్రదాయికముగా ప్రముఖ పాంచరాత్ర సంహితలలో కనబడు వ్యుత్పత్తులను పరిశీలించి, అపైన శతపథ బ్రాహ్మణము నందలి పాంచరాత్ర సత్రమును గూర్చి తెలిసికొందము.

"పాంచరాత్ర" అను పదములో "పంచ" "రాత్ర" యను రెండు పదములున్నవి. "రాత్రి" యను పదమునకు ముఖ్యమైన అర్థము

---

ఆచార కథనాద్దివ్య గతిప్రాప్తి విధానతః ।
మాహాత్మ్యకథనాచ్చాగమశ్చేతి గద్యతే ॥ పు సం 2 । 13

రాత్రి కాని దీనిని కొన్ని సందర్భములలో "ఒకరోజు" అని లేక ఇరువది నాలుగుగంటల వ్యవధితో చెప్పబడు "అహోరాత్ర"మనియు అందురు [8] కొన్ని సంహితలలో "రాత్రి" శబ్దమునకు రాత్రి, చీకటి లేక అజ్ఞాన మనియు వివరణ కలదు

ఈ శాస్త్రము పురాణములను, వేదములను, వేదాంతములను, సాంఖ్యమును, యోగమును నిర్వృకాశ మొనర్చుటచే పాంచరాత్రమను పేరేర్పడినదని పౌష్కర సంహిత చెప్పుచున్నది [9]

ఈశ్వర సంహితలో శ్రీమన్నారాయణుడు తన పంచాయుధాంశములలో పుట్టిన శాండిల్య ఔపగాయన, మౌంజ్యాయన, కౌశిక భారద్వాజులకు అయిదు రాత్రులు ఈ శాస్త్రము నుపదేశించుటచే దీనికి పాంచరాత్రమను వ్యవహారము కలిగినదని చెప్పబడినది [10]

కాని పరమ సంహితలో బ్రహ్మకు, సనత్కుమారుడు, సనకుడు, సనందనుడు, సనాతనుడు అను మహర్షులకు నల్గురకు ఈ శాస్త్రము

---

8 పార సం 10 161 – 168

9 పురాణం వేద వేదాంతం తథాన్యత్సాంఖ్య యోగజమ్ ।
పంచప్రకారం విజ్ఞేయం యత్ర రాత్ర్యాయతేఽబ్జజ ।
పంచోత్కర్ష వశేనైవ పంచరాత్రమితి స్మృతమ్ ॥
పౌ సం 38 307–308

10 పంచాయుధానాం శాస్త్రే పంచ శాండిల్యశ్చౌపగాయనః ।
మౌంజ్యాయనః కౌశికశ్చ భారద్వాజశ్చ యోగినః ॥
పంచానాం పృథగేకైకం దివారాత్రం జగత్ప్రభుః ।
అధ్యాపయామాస యతః తదేతన్మునిపుంగవాః ॥
శాస్త్రం సర్వజనైర్లోకే పంచరాత్ర మితీర్యతే ।
ఈ సం 21 519, 532 33

అయిదురోజులలో శ్రీమన్నారాయణుడు ఉపదేశించుటచే దీనికి పాంచ
రాత్ర సంజ్ఞ కలిగినదను వివరణ కనబడుచున్నది [11]

పాద్మ సంహితలో— ఇతర శాస్త్రములైదు దీనివద్ద అంధకార-
మయములగు రాత్రుల వలె నిస్తేజస్కములగుచున్నవి కనుక దీనికి
పంచరాత్రమను వ్యవహారమేర్పడినదని — తారాగణము, చంద్రుడు
పగటిపూట ఎట్లు ప్రకాశించరో అట్లే ఇతర శాస్త్రములైదు ఈ శాస్త్రము
వద్ద ప్రకాశించవు కనుక దీనికి పంచరాత్రమను ప్రసిద్ధి కల్గినదనియు-
సూర్యుడు ప్రకాశించుచుండగా రాత్రులకెట్లు పంచత్వము కలిగి నశించి
పోవునో అట్లే ఇతర శాస్త్రములీశాస్త్రమునకు చేరువలో నిలువజాలవని -
కనుక దీనికి పంచరాత్రమని పేరు కల్గినదనియు మూడు విధములుగా
ప్రతిపాదించబడినది [12]

ఇదే విషయమును విశ్వామిత్ర సంహిత కూడ చెప్పుచున్నది [13]
పంచేంద్రియములు, శబ్దాది విషయములు, పంచభూతములు వాటి

---

11 తేభ్యో జ్ఞానం దదౌ సర్వం పంచరాత్రేణ సర్వశః ॥
వ సం 31 186

12 పంచేతరాణి శాస్త్రాణి రాత్రీయన్తే మహాన్త్యపి ।
తత్సన్నిధౌ సమాఖ్యేయం తేన లోకే ప్రవర్తతే ॥
చంద్ర తారాగణం యద్వదౌప్యతే నైవ వాసరే ।
తథేతరాణి శోభన్తే పంచ నైవాస్య సన్నిధౌ ॥
పంచత్వ మథవా యద్వద్దీప్యమానే దివాకరే ।
ఋచ్ఛన్తి రాత్రయస్తద్వత్ ఇతరాణి తదన్తికే ॥
పా సం 1 72 74

13 అథవా రాత్రయో యద్వత్ సన్నిధౌ పంచతాయ హై ।
నీ యంతే ఇద్వదన్యాని శాస్త్రాణ్యేతస్య సన్నిధౌ ॥
విశ్వా సం 9 7

గుణములు "పంచ" శబ్దాభిధేయములని విద్వాంసులు చెప్పియున్నారు "రా" అను ధాతువునకు ఆదానము – తీసుకొనుట అని అర్థము కనుక విషయములను, ఇంద్రియములను, భూతములను తీసుకొనువారు "పంచరాః" అనగా మనుష్యులు "పంచరాన్ మనుష్యాన్ త్రాయత ఇతి పాంచరాత్రమ్" మనుష్యులను జన్మ-మరణ పరంపరలనుండి కాపాడునది పాంచరాత్రమని విశ్వామిత్ర సంహిత చెప్పుచున్నది[14] ఈ వ్యుత్పత్తిలో నూతనమైన భావన గోచరించుచున్నది

కృతయుగమునందు కేశవుడు, మొదటి రాత్రి అనంతునకు, రెండవ రాత్రి గరుడునకు, మూడవ రాత్రి విష్వక్సేనునకు, నాల్గవ రాత్రి బ్రహ్మకు అయిదవ రాత్రి రుద్రునకు ఈ శాస్త్రమును ఉపదేశించుటచే దీనికి "పాంచ రాత్ర"మని పేరేర్పడినదని విహగేంద్ర సంహిత వివరించుచున్నది[15] ఇందు బ్రహ్మతో పాటు రుద్రుడు మొ॥వారు చేరినారు

---

14 పంచేంద్రియాణి విషయాః పంచభూతాని తద్గుణాః ॥
పంచ శబ్దాభిధేయాని విద్వాంసోఽప్యాచచక్షిరే ।
"రా" ఇత్యయమపి ప్రోక్తో ధాతురాదాన వాచకః ॥
విషయేంద్రియ భూతానామాదాతారశ్చ పంచరాః ।
మనుష్యాః పాలనాత్తేషాం పంచరాత్రమితి స్మృతమ్ ॥
విశ్వా సం 2 3-5

15 ఆదౌ కృతయుగే ప్రాప్తే కేశవేన ప్రసాదితః ॥
అనంతో గరుడశ్చైవ విష్వక్సేనః కపాలభృత్ ।
బ్రహ్మా ఇత్యేవ పంచైతే శృణ్వంతి పృథగీరితమ్ ॥
అనంతః ప్రథమే రాత్రే గరుడశ్చ ద్వితీయకే ।
తృతీయరాత్రే సేనేశశ్చతుర్థే వేధసా శ్రుతమ్ ॥
రుద్రః పంచమరాత్రే చ శ్రద్ధాశాస్త్రం పృథక్ పృథక్ ॥
Raghavan V The name Pancaratra
Journal of the American Oriental Society 85 [1965] p 75

పాంచరాత్రశాస్త్ర సమక్షమున సాంఖ్యము, యోగము, శైవము, వేదము, వేదాంతము అను ఈ ఐదు అత్మానంద సమర్పణము వలన ప్రకాశములేని రాత్రుల వలె అగుచున్నవి కనుక పై ఐదుశాస్త్రముల ఉన్నతమైన పరమానందమును ఈ శాస్త్రము స్వయముగ జీవుల కందించుచున్నదిగాన దీనికి పాంచరాత్రమను పేరేర్పడినదని శాండిల్య సంహిత ప్రతిపాదనము [16]

ఐయిదు రాత్రులయందు ఉపదేశించుటచే దీనికి పాంచరాత్రమను పేరు కలిగినదను అంశమును అంగీకరించుచు ఆ రాత్రులను బ్రహ్మరాత్రము, శివరాత్రము, ఇంద్రరాత్రము, నాగరాత్రము, ఋషిరాత్రము అని ప్రత్యేకముగా భారద్వాజ సంహిత పేర్కొనుచున్నది [17]

కోటిన్నర శ్లోకములు గల ఈ పాంచరాత్ర శాస్త్రమును ఐదు రాత్రులలో శ్రీమన్నారాయణుని నుండి బ్రహ్మదేవుడు పొందుటచే దీనికి పాంచరాత్రమను పేరు ఏర్పడినదని పురుషోత్తమ సంహిత చెప్పుచున్నది [18]

---

16 సాంఖ్యం యోగం తథా శైవం వేదారణ్యేచ పంచకమ్ ।
రాత్రిద్వంతే రాత్రయః కాంతే అత్మానంద సమర్పణాత్ ।
పంచానా మీప్సితో యోఽర్థః తయత్ర స్వయమావ్యతే ।
పరమానంద విశేష ప్రాప్తేః పత్రమాత్మనః ॥ శా సం 1475-76

17 ప్రథమం బ్రహ్మరాత్రం చ ద్వితీయం శివరాత్రకమ్ ।
తృతీయ మింద్రరాత్రంతు చతుర్థం నాగరాత్రకమ్ ॥
పంచమ మృషిరాత్రంతు పంచరాత్ర మిది స్మృతమ్ ॥
భా సం 2 12 13

18. సార్ధకోటి ప్రమాణేన బ్రహ్మణా కేశవాచ్ఛ్రుతమ్
రాత్రిః పంచభి స్సర్వం పాంచరాత్రాగమం స్వయమ్ ॥
పు సం 1 6.

అదే విధముగ పరమపురుష సంహిత[19] మార్కండేయ సంహితలు[20] కూడ అభిప్రాయపడినవి

ఈ పాంచరాత్రము పురాణములు, న్యాయశాస్త్రము, మీమాంసా శాస్త్రము, సాంఖ్యము, యోగము వీటిని సంగ్రహించి బోధించిన దగుటచే దీనికి పేరేర్పడినదని ఈశ్వర సంగ్రహమందు చెప్పబడినది మరియు ఆగమము, భరతశాస్త్రము, శిల్పశాస్త్రము, వైద్యశాస్త్రము, జ్యోతిశ్శాస్త్రము అను ఐదు శాస్త్రముల కలయిక అగుటచే దీనికి పాంచ రాత్రమను వ్యవహారమేర్పడినదని కూడ ఈశ్వర సంగ్రహము తెలియ చేయుచున్నది[21]

ఎఫ్ ఓ ష్రేడర్ [F O Schrader] అను పాశ్చాత్య విమర్శకుడు "రాత్ర" శబ్దమునకు జ్ఞానమని అర్థమని అజ్ఞానము ఈ శాస్త్రములో 1 తత్త్వము 2 ముక్తిప్రదము 3 భుక్తిప్రదము 4 యోగికము

---

19 శ్రీమాన్ నారాయణశ్శౌరిః హరిః పరమపూరుషః ।
పంచరాత్రిషు తత్సర్వం బ్రహ్మాదే చావదత్ స్వయమ్ ॥
ప పు సం 1 24

20 సార్ధకోటి ప్రమాణేన కథితం తస్య విష్ణునా ।
రాత్రిభి పంచభిః సర్వం పంచరాత్రమతః స్మృతమ్ ॥
మా సం 1 22-23

21 పురాణం న్యాయ మీమాంసాం తథాన్యత్సాంఖ్యయోగతః ।
పంచప్రకారం విజ్ఞేయం పంచరాత్రమితి స్మృతమ్ ॥
ఆగమం భరతం శిల్పం వైద్యం జ్యోతిషమేవచ ।
పంచశాస్త్రాణి సంయోగాత్ పంచరాత్ర మితి శ్రుతమ్ ॥
ఈ సం పు 15

5 వైషయికము అని ఐదు విధములుగ ఉన్నదని వివరించెను 22 ఇట్టి జ్ఞానమును ఐదు విధములుగా బోధించుశాస్త్రము గనుక పాంచ రాత్రమను వ్యవహారమేర్పడి యుండవచ్చును

పాంచరాత్ర శాస్త్రములోని ప్రయోగ గ్రంథములలో కూడ ఈ శాస్త్రోత్పత్తిని గూర్చిన ప్రస్తావన కలదు మహోత్సవ విధియందు శ్రీమన్నారాయణుడు అయిదురోజులలో 1 లక్ష్మీదేవికి 2 ఆదిశేషునకు 3 గరుత్మంతునకు 4 బ్రహ్మదేవునకు 5 విష్వక్సేనునకు ఈ శాస్త్రము నుపదేశించుట వలన దీనికి పాంచరాత్రమను ప్రసిద్ధి కలిగినదని పేర్కొనబడినది 23

సంహితలలోను ప్రయోగ గ్రంథములలోను చెప్పబడిన పాంచ రాత్ర శబ్దవ్యుత్పత్తులను సాకల్యముగ పరిశీలించిన ఎడల ఈ క్రింది అభిప్రాయమును మనము సమర్థించ వచ్చుననిపించుచున్నది—

అయిదుగురు వ్యక్తులగ శ్రీమన్నారాయణుడు ఈ శాస్త్రమును ఒక్కొక్క అహోరాత్రమునందు ఒక్కొక్కరికి ఉపదేశించుట వల్లనే

---

22 So it is indeed understood in the apocryphal Nar ıdiya which says that the five kinds of Ratrı = Knowledge are tattva muktiprada bhaktiprada Yaugika and Vaisayika that is to say that they are concerned respe ctively with 1 Ontology [cosmology] 2 Liberation 3 Devotion 4 Yoga and 5 the objects of sense Schrader F O Introduction to Pancaratra and Ahirbudhnya Samhita Adyar Library Madras p 27

23 శ్రీశేష పక్షీశ్వర పద్మగర్భ
సేనేశ ముఖ్యాన్ ప్రతి బోధయన్తమ్ ।
శ్రీపాంచరాత్రాగమ శాస్త్రమాద్యం
విష్ణుం సదాహం శరణం ప్రపద్యే ॥ మ వి ప 1

దీనికి పేరు సిద్ధించినది కనుకనే "పంచభీ రాత్రీభిః నిర్వ్యూఢో౽నోవ్యప దేశ ఇతి పాంచరాత్రమ్" అను ప్రసిద్ధమైన వ్యుత్పత్తి ప్రచారము లోనికి వచ్చినది

1 1 1 4 పాంచరాత్ర సత్రం

ఇంతవరకు పాంచరాత్ర శబ్దార్థమును గూర్చి సంహితలలో గల అభిప్రాయములు వివరింపబడినవి ఇప్పుడు శతపథ బ్రాహ్మణము నందు పంచరాత్ర శబ్దము ఎందుకు ప్రసక్తమైనదో పరిశీలింతము శతపథ బ్రాహ్మణము[24] నందు "పంచరాత్ర" మను యాగము చేయ బడినట్లు సూచించబడినది ఇచట పురుషనారాయణుడు ఈ యాగమును అయిదురోజులు చేసి జీవులందరికంటెను ఎక్కువ స్థితిని పొందెను ఇదే బ్రాహ్మణమునందు ఇంకొక సందర్భమున పురుష నారాయణుడు శరీర త్యాగము చేయగా దానివలన ప్రపంచా విర్భావము జరిగినట్లున్నది[25] ఐదురోజులు జరుగు ఈ యజ్ఞక్రతువులోని కర్మకాండ క్రమమిట్లున్నది- మొదటి రోజున అగ్నిష్టోమయాగం, రెండవ రోజున ఉక్థ్యయాగం, మూడవరోజున అతిరాత్రి యాగం, నాల్గవరోజు ఉక్థ్యయాగం, ఐదవ రోజు అగ్నిష్టోమ యాగం కనుననే ఈ యాగమునకు పంచరాత్రమను పేరు వచ్చినది దీనినే పురుషమేధమని కూడ చెప్పుదురు పురుషుడు చరాచర జీవులను తన అధీనమందుంచుకొనదలచి ఈ యాగము చేసెనని "హరిస్వామి" తెల్పెను ఈ యాగము చేసినందువలననే అతడు నారాయణుడాయెను కాని పంచరాత్రమను సత్రయాగమునకు పాంచరాత్ర శాస్త్రమునకు శబ్దసారూప్యము తప్ప ఇతరసంబంధమేదియు కనబడుటలేదు

---

24 స ఏతం పురుషమేధం పంచరాత్రం యజ్ఞక్రతుమపశ్యత్

శ బ్రా 13 6 1 1

25 అందులోనే, 12 3 4 1

## III పాంచరాత్ర శాస్త్రము - ఉత్పత్తి - వికాసములు

ఇంతకు పూర్వము పాంచరాత్ర శబ్దార్థమును నిరూపించు సందర్భమున ఈ శాస్త్రోత్పత్తికి సంబంధించిన కొన్ని అంశములను కూడ పేర్కొంటిని ఈ ప్రకరణమున పాంచరాత్రశాస్త్రము ఎప్పుడు ఎట్లు ఏర్పడినదో, కాలక్రమేణ ఎట్లు అభివృద్ధిచెందినదో సంగ్రహముగా నిరూపింతును

పాంచరాత్ర శాస్త్రమునకు సంబంధించి మనకు అందుబాటులో నున్న సంహితేతర వాఙ్మయమును పరిశీలించినచో ఈ శాస్త్రము ఎప్పుడు ఎట్లు ఉత్పన్నమైనదను విషయము అంతస్పష్టముగా బోధ పడుటలేదు పాంచరాత్ర సంహితలయందు శాస్త్రోత్పత్తిని గూర్చి ప్రతిపాదించబడిన అంశములను ఆంతరిక సాక్ష్యములుగను, ఇతర వాఙ్మయములందు ఉపలబ్ధ మానములగు కొన్ని అంశములను బాహ్య సాక్ష్యములుగను పరిగ్రహించి ఈ శాస్త్రపు పుట్టుకను గూర్చి విచారించవలెను

శాస్త్రోత్పత్తిని గూర్చి పరామర్శచేసినచో ప్రధానముగ మనకు రెండుసిద్ధాంతములు కనబడుచున్నవి అందు మొదటిది- భారతీయుల సంప్రదాయ వాదము రెండవది పాశ్చాత్యుల నవ్య వాదము

విశ్వోదయ నిర్మాణమును, ప్రతిష్ఠను, నిత్యనైమిత్తికాది ఉత్సవ విశేషములను, ప్రపత్తి స్వరూపమును, పురుషార్థసాధనములను, మనకు బోధించు శాస్త్రము శ్రీపాంచరాత్రము సాంప్రదాయికుల వాదమును అనుసరించి సంసార విషవలయమున దగుల్కొని నిరంతర దుఃఖో ద్విగ్నమానసులగు జీవుల నుద్ధరించుటకు నిరవధిక కృపాంతరంగు డగు శ్రీమన్నారాయణుడు అయిదు అహోరాత్రములలో నిత్యాన పాయిని యగు శ్రీదేవికి, స్వనాభి కమల సంజాతుడగు బ్రహ్మదేవునకు,

నిరంతర శయ్యా కైంకర్య పరుడగు ఆదిశేషునకు, సంతతవాహన భూతుడు సర్వవేదమయుడగు గరుత్మంతునకు, సర్వసైన్యాధ్యక్షుడగు విష్వక్సేనునకు ఈ శాస్త్రమును "ఏకాయన వేద" మను పేర నుపదేశించెను 26 అయిదు అహోరాత్రములలో ఉపదేశింపబడినదగుటచే ఏకాయనశ్రుతికి కాలక్రమేణ పాంచరాత్రమను సంజ్ఞ ఏర్పడినది 27

జీవులకు మోక్షమును కలిగించుటకు ఈ శాస్త్రమొక్కటే సరియైన మార్గముగాన దీనికి ఏకాయన మను పేరు సార్థకమైనది ఈ శాస్త్రము ప్రారంభమున కేవలము మోక్షోపాయమును మాత్రమే ప్రతిపాదించినదను అంశమును మనము గుర్తించుకొనవలెను

నారాయణ ముఖోద్గతత్వ సామ్యముచే దీనివలె వేదమునకు, వేదమువలె దీనికిని స్వతః ప్రామాణ్యము సిద్ధమగుచున్నది శ్రీ యామునాచార్యులు ప్రతిపక్ష నిరసన పురస్సరముగ దీని వైదికతను ప్రామాణ్యమును ఆగమ ప్రామాణ్యమున విస్తరముగ నిరూపించియున్నారు 28 శతపథ బ్రాహ్మణము పంచరాత్రమను పేరుగల పురుషమేధమైన యజ్ఞక్రతువును పేర్కొనుచున్నది 29

ఇది పాంచరాత్ర శాస్త్రోత్పత్తిని గూర్చి ఎక్కువగా వివరించకపోయినను, పురుషునకు నారాయణునకు గల సంబంధమును తెలియజేయు అయిదు రాత్రుల క్రతువని స్పష్టమగుచున్నది

---

26 ము వి 1 1

27 "పంచభీ రాత్రిభిః నిర్వ్యూఢోఽస్యోపదేశ ఇతి పాంచ రాత్రమ్" జ సం ప్రస్తావన కృష్ణమాచార్య ఎడిటార్ పు 48

28 ఆ ప్రా పు 31 1 12

29 స ఏతం పురుషమేధం పంచరాత్రం యజ్ఞక్రతు మపశ్యత్ శ బ్రా 1 1 63

1.1.2.1 ఏకాయన వేదము :

ఈ శాస్త్రము ఏకాయన వేదమునుండి ఏర్పడినది. వైదిక వాఙ్మయమున ఛాందోగ్యోపనిషత్తు ఋగాదివేదములతోకూడా ఏకాయన వేదమును నారదుడు అధ్యయనము చేసినట్లు తెలియజేయుచున్నది.[30]

నారదుడు ఇతర విద్యలతో ఏకాయన వేదమును కూడ అధ్యయనముచేసినట్లు చెప్పుటవలన ఇది వేదములతో సమాన ప్రతిపత్తి గలదనియు, పురాతనమైనదనియు, అప్పటికి వేద విద్యారంగమున ఏకాయన వేదాధ్యయనము ప్రసిద్ధమనియు ఊహించుటకు వీలగుచున్నది.

ఇతిహాస పురాణములను పరిశీలించినచో రామాయణమునందు[31] మహాభారతమునందును[32] పాంచరాత్ర ప్రశంస కనబడుచున్నది.

---

30 ఋగ్వేదం భగవోఽధ్యేమి యజుర్వేదం సామవేద మథర్వాణం చతుర్థ మితిహాస పురాణం పంచమం వేదానాం వేదం పిత్ర్యం రాశిం దైవం నిధిం వాకోవాక్యమేకాయనం ఇతి

ఛాం. ఉ. 7.1.2

31 పురాణైశ్చైవ వేదైశ్చ పంచరాత్రైస్తథైవ చ ।
ధ్యాయన్తి యోగినో నిత్యం క్రతుభిశ్చ యజన్తి తమ్ ॥

జ. సం. ప్రస్తావన పు. 38

32 ఇదం శత సహస్రాద్ధి భారతాఖ్యాన విస్తరాత్ ।
ఆవిధ్యమతి మంథానం దధ్నోఘృతమివోద్ధృతమ్ ॥
నవనీతం యథా దధ్నో ద్విపదాం బ్రాహ్మణో యథా ।
అరణ్యకం చ వేదేభ్యః ఓషధీభ్యో యథామృతమ్ ॥

మ. భా. 12.331.2-3

పాంచరాత్ర శాస్త్రము ఏకాయన వేదముయొక్క పరిణామమే గనుక వేదమువలె అపౌరుషేయము శ్రీమన్నారాయణ ముఖకమల వినిర్గతము శ్రీమన్నారాయణుడు సాక్షాత్తుగ ఈ శాస్త్రమును మొట్టమొదట నారదునకు ఉపదేశించెనని మహాభారతము తెలియజేయుచున్నది 33 తరువాత నారదుడు మిగత మహర్షులకు తిరిగి ఉపదేశించి ఈ శాస్త్రమునకు నాంది పలికెను శ్రీమద్భాగవతము నందు కపిల దేవహూతి సంవాదమున సాత్త్వతతంత్రము పేర్కొనబడినది శ్రీమద్భాగవత వ్యాఖ్యానము శ్రీధరీయము సాత్త్వతమనగా పాంచరాత్రశాస్త్రమని వ్యాఖ్యానించినది 34

దీనినిబట్టి పాంచరాత్రశాస్త్రము ఇతిహాస పురాణకాలమునకే ప్రసిద్ధమైనదని తెలియుచున్నది స్వాయంభువ మనువు ఈ శాస్త్రమునుండి ధర్మములను ప్రవర్తింపజేయునని, ఇతర ధర్మశాస్త్రములకు ఇది నిదానమగునని మహాభారత కథనము కనుక ధర్మశాస్త్రోత్పత్తికి పూర్వమే పాంచరాత్ర శాస్త్రమున్నట్లు అర్థమగుచున్నది వరాహాది పురాణము

---

33 ఇదం మహోపనిషదం చతుర్వేద సమన్వితమ్ ।
సాంఖ్యయోగ కృతంతేన పంచరాత్రాను శబ్దితమ్ ॥
నారాయణ ముఖోద్గీతం నారదోఽ శ్రావయత్పునః ।
బ్రహ్మణస్సదనే తాత యథాదృష్టం యథాశ్రుతమ్ ॥
మ భా 12 326 100-101

34 తంత్రం స్వాత్త్వత మాచష్ట నైష్కర్మ్యం కర్మణాం యతః ।
శ్రీ భా వావిళ్ళ రామస్వామి శాస్త్రు అండ్ సన్స్,
1 3 7 మద్రాసు 1941

అను పాంచరాత్ర శాస్త్రమును పేర్కొనినట్లు తెలియుచున్నది[35]

ఉత్పలుడు (క్రీ శ 10వ శతాబ్దం) తన స్పంద ప్రదీపికలో ప్రస్తావించిన- పాంచరాత్ర శ్రుతి[36] పాంచరాత్రోపనిషద్వాక్యములు[37] ఏకాయన వేద వాఙ్మయమును పరామర్శించుచున్నవి అట్లే ఆతడు స్పందప్రదీపికలో పేర్కొనిన కొన్ని వాక్యముల శైలిని ప్రమేయమును

---

35 వేదేన పంచరాత్రేణ భక్త్యా యజ్ఞేన చ ద్విజాః ।
ప్రాప్యోఽహం నాన్యథా ప్రాప్యో వర్షలక్షశతైరపి ॥
పంచరాత్రం సహస్రాణాం యది కశ్చిద్గ్రహీష్యతి ।
కర్మక్షయే చ మద్భక్తో యది కశ్చిద్భవిష్యతి ॥
తస్య వేదాః పంచరాత్రం నిత్యం హృది వసిష్యతి ।
యదిదం పంచరాత్రం మే శాస్త్రం పరమదుర్లభమ్ ॥
తద్భవాన్ వేత్స్యతే సర్వం మత్ప్రసాదాన్న సంశయః ।

జ సం ప్రస్తావన పు 38-39

36 పాంచరాత్ర శ్రుతావపి — "యద్వత్సోపానేన
ప్రాసాద మారుహేత్ ప్లవేన వా నదీం
తరేత్ తద్వచ్ఛాస్త్రేణ హి భగవాన్
శాస్త్రేణావగన్తవ్యః"

స్పం ప్ర పు

37 పాంచరాత్రోపనిషది చ — "జ్ఞాతా చ
జ్ఞేయం చ వక్తా చ వాచ్యం చ
భోక్తా చ భోజ్యం చ

అందులోనే, పు 40

పరిశీలించినచో అవియును ఏకాయన శాఖకు సంబంధించినవిగనే తోచుచున్నవి 38 ఉత్పలుడు ఇతర సందర్భములందు పాంచరాత్ర సంహితలను పేరుతో చెప్పి ఈసందర్భమున కేవలము పాంచరాత్రము నందని చెప్పుటవలన ఈవాక్యములు ఏకాయన వేదములోనివని ఊహించుటకు అవకాశ మేర్పడు చున్నది

ఉత్పలుని ఉదాహరణ లన్నింటినీ ఒకచోటచేర్చి చూచినచో 1 పాంచరాత్ర శ్రుతి 2 పాంచరాత్రోపనిషత్ 3 పాంచరాత్రసంహిత అను మూడుదశలు ఆతనికి తెలియునని, క్రీ శ 10 వ శతాబ్దమునాటికి ఇప్పుడు దొరకుచున్న సంహితలు మాత్రము గాక పాంచరాత్ర శ్రుతి-పాంచరాత్రోపనిషత్ అనునవి కూడ లభ్యమైనవని ఊహించుటకు వీలగుచున్నది ఇట్లు పాంచరాత్ర సంహితల కంటె భిన్నమైన భారతీయ వాఙ్మయమున ఈ శాస్త్రోత్పత్తిని గూర్చిన అభిప్రాయములు బాహ్య సాక్ష్యములుగా మనకు ఉపయోగ పడుచున్నవి

---

38 యదాఽత్మని సర్వభూతాని పశ్యతి, ఆత్మానం చ
తేషు, పృథక్ చ తేభ్యః తదా మృత్యోర్ముచ్యతే జన్మతశ్చ
స్పం ప్ర పు 29
—నతత్రాదిత్యో భాతి పు 35
—త్రివిధో దోషః స్వభావజస్త్వాఘనో వికల్పజో రాజసః పు. 8
—యావత్త్వేనైవ దేహేన వశీభవతి భగవద్భూతస్తదా
సర్వజ్ఞో భవతి సర్వధర్మః సర్వేశ్వరః సర్వశక్తిః పు 8
—తద్యథాగ్నిర్నామ కస్మింశ్చిద్దాహ్యే నాన్యత్కించిదుపాదత్తే
తేన ధక్ష్యామీతి స్వయం దహతి ఏవమయమాత్మా—
ఽనుపాదాయ జ్ఞాతాఽనుపాదాయకారీ స్వాత్మనైవ సర్వకరః
పు 22

పాంచరాత్ర సంహితలను పరిశీలించనచో శాస్త్రోత్పత్తినిగూర్చి అనేక విధములగు అభిప్రాయములు కనబడు చున్నవి సంగ్రహముగ కొన్నింటిని మాత్రమిచట పరామర్శింతము

రత్నత్రయమను ప్రసిద్ధిగల సాత్త్వత, పౌష్కర,-జయాఖ్య సంహితల అభిప్రాయము లిట్లున్నవి—

సాత్త్వతసంహితలో భగవాన్ వాసుదేవుడు సంకర్షణునకు త్రేతాయుగమున ఈశాస్త్రము నుపదేశించినట్లు చెప్పబడినది శ్రీవాసుదేవుడు కొంచెము ఎఱ్ఱబడగా ఇట్లు రూప విపర్యయమునకుకారణమేమని సంకర్షణు డాయన నను ప్రశ్నించెను దానికి భగవానుడు "ఇది సత్త్వ గుణముతో జీవులున్న కాలము కాదు రజోగుణముతో జీవులు రగిలి పోవుచున్న కాలము వారి రజోగుణమును నేను తీసికొని భరించు చున్నాను కనుక ఎఱ్ఱగా కనబడుచున్నాను" అనెను అయినచో రజోగుణము నశించుటకు మార్గమేమి? యని సంకర్షణుడడిగిన ప్రశ్నకు వాసుదేవుడు ఇట్లు సమాధానము నిచ్చెను పర వ్యూహ,విభవ రూపములను ఎవరు ఆరాధించుదురో వారికి "రాగము దూరముగా-నుండును" ఆ అరాధనా ప్రకారమును వాసుదేవుడు సంకర్షణునకు ఉపదేశించగా, దానిని నారదుడు ఋషులకు తెలియజేసినట్లుఈ శాస్త్రోత్పత్తి వర్ణించ బడినది [39]

---

39 పురాஉతీతే కృతే ప్రాప్తే త్రేతాఖ్యే హ్యపరే యుగే॥
ఈషదారక్తతాం యాతే జగద్ధాతరి చాచ్యుతే।
అథ సంకర్షణో విష్ణుం జ్ఞాత్వా వినయవానసం॥
కిమిదం దేవ పశ్యామి తవరూప విపర్యయమ్।
ప్రహస్యోవాచ భగవాన్మేఘ గంభీరయాగిరా॥
నాయం స కాలో యత్రాసీత్సత్త్వైక బహులో జనః।
అద్య రాగపరో లోకస్తద్వృత్తం ధారయామ్యహమ్॥
కాలస్వభావజః కేన కర్మణా రాగ ఈదృశః।
నాచ్ఛాదయతి లోకానాం త్వద్భక్తానాం విశేషతః॥
త్రివిధేన ప్రకారేణ పధమం బ్రహ్మ శాశ్వతమ్।
ఆరాధయన్తి యే తేషాం రాగస్తిష్ఠతి దూరతః॥
సా పం 1 18-23

రత్నత్రయము నందు రెండవదైన పౌష్కరసంహితలో ఈ శాస్త్రోత్పత్తిని గూర్చిన విచారము లేనే లేదు కానీ భగవాన్ శ్రీమన్నారాయణుడు పౌష్కరునకు ఈ శాస్త్రము నుపదేశించి నట్లు వారిద్దరి సంభాషణ రూపముగ ఈ సంహిత ఏర్పడినట్లు కనబడుచున్నది పౌష్కరుడు కమలోద్భవుడని సంబోధనల ద్వారాతెలియుచున్నది 40

పాంచరాత్ర శాస్త్రోత్పత్తిని గూర్చి రత్న త్రయమునందు మూడవదైన జయాఖ్య సంహిత ఇట్లు ప్రతిపాదించుచున్నది—

శాండిల్య మహర్షి ప్రథమాధ్యాయమున ఈ శాస్త్రోత్పత్తినిట్లు వివరించెను—"బ్రహ్మగర్భమగు ఈ శాస్త్రమును శ్రీమహా విష్ణువు మొదట నారదునకు ఉపదేశించెను "41 అతి రహస్యమైన ఈ శాస్త్రము చాలాకాలము గోప్యముగనేయున్నది కొద్దిరోజులకుఇదిఅంతర్ధానమును పొందినది తిరిగి శ్రీమహావిష్ణువు తన అంశతో జన్మించిన మునికి దీనిని బదర్యాశ్రమము నందు ఉపదేశించినాడు 42

ఇంకను శాండిల్యుడు ఇట్లు చెప్పుచున్నాడు "పూర్వము సంసార తారకమగు ఈ ధర్మమును నారదుని వలన నేను ఉపదేశము నందినాను ఉత్తమ జ్ఞానరూపము, ధర్మార్థ కామ మోక్ష ప్రదము అగు

---

40 తత్రానేక ప్రకారాణి స్థానాని కమలోద్భవ!

పౌ సం 2 2

41 శృణుధ్వం సంయతాస్సర్వే విష్ణారద్భుత తేజసః।
సారభూతమిదం శాస్త్రం జ్ఞానోప నిషదం మహత్॥
రహస్యమప్రకాశ్యం చ బ్రహ్మగర్భంచ శాశ్వతమ్।
అను గ్రహార్థం చ పురా కథితం నారదస్య తత్॥

జ సం 1 40 41

42 జ.సం 1-43-47.

ఈశాస్త్రమును మీకు ఉపదేశించు చున్నాను" 43

అట్లే రత్నత్రియము నుండి ఏర్పడిన ఈశ్వర-పారమేశ్వర పాద్మసంహితలలో శాస్త్రోత్పత్తిని గూర్చి ఏమిచెప్పబడినదను అంశమును ఈ వరదర్పణమున విదారించుట ఉచితము.

ఈశ్వరసంహితలో ప్రథమాధ్యాయమున శాస్త్రావతరణమును గూర్చి ఎంతో విపులముగ వర్ణించ బడినది—

నరనారాయణాశ్రమమున తపస్సు సల్పుచున్న నారాయణునకు మహర్షులు ఎంతో కాలము సేవలు చేసిరి ఆ సేవలకు మెచ్చిన నారాయణుని ఆదేశము ప్రకారము నారదుడు వారికి సాత్వతశాస్త్రమును ఉపదేశించెను 44

మోక్షప్రాప్తికి ఇంతొక మార్గములేదు గనుక దీనికి ఏకాయన మని పేరేర్పడినది వేదవృక్షమునకు ఈ ఏకాయన వేదము మూలము వంటిది పరబ్రహ్మయగు వాసుదేవుడే ముఖ్యాశ్రయముగా కలది "బల" మొదలగు దివ్య మంత్రములతోను పరబ్రహ్మప్రతిపాదకములగ

---

43 తచ్ఛ్రుణుధ్వం మునిశ్రేష్ఠాః ధర్మం సంసారతారకమ్।
యాదృక్ప్రాప్తం మయా పూర్వం పఠతస్త్వాచ్చ నారదాత్॥
అందులోనే, 1 48 49

44. అథ నారాయణో దేవస్త్రమాహ మునిపుంగవమ్ ।
మునయో యే శ్వేత తిష్ఠన్తి ప్రార్థయానా హరేః పదమ్ ।
వివిధాంసాత్వతం శాస్త్రము వదిష్యంత్వమర్హసి॥ ఈ సం. 1.్రీ.

అన్యమంత్రములతోను కూడినది ఈ శాస్త్రము 45

ఇది ప్రకృతి వేదము వాసుదేవుని మాత్రము తెలియుజేయు ఈ ఏకాయనవేదమును కృత త్రేతాదియుగములయందు భగవానుడే ప్రవర్తింపజేయుచున్నాడు ఇతర వేదములన్నియు వికారవేదములు అవి మిగత దేవతలను మనకు గోచరింపజేయుచున్నవి 46

వేద మహావృక్షమునకు ఏకాయనవేదము మూలమువంటిది ఋగాది వేదములునాలుగు దానికి కణుపులవంటివి యోగులు దానికిశాఖలవంటివారు జగన్మూలభూతుడగు వాసుదేవుని ప్రతిపాదించుటచే దీనికి మూలవేదము అను సంజ్ఞ ఏర్పడినది 47

కృతయుగమున ఇది భాగవత ధర్మముగా నున్నది త్రేతాయుగమున మానవులు అనేక కోరికలతో వ్యామిశ్రయాజులై ఈ సనాతనధర్మమును వదలివేసినారు కనుక ఈ ఏకాయనవేదము అంతర్ధాన

---

45 శృణుధ్వం మునయస్సర్వే వేదమేకాయనాభిధమ్
మోక్షయనాయ వై పన్థా ఏతదన్యో న విద్యతే ।
తస్మాదేకాయనం నామ ప్రవదన్తి మనీషిణః ॥
మూల భూతస్తు మహతో వేదవృక్షస్య యో మహాన్
సద్బ్రహ్మ వాసుదేవాఖ్య పరతత్త్వైక సంశ్రయమ్ ॥
దివ్యైరర్థ్వలాదికైర్మన్త్రైః సాక్షాత్ప్రతిపాదకైః ।
అలంకృత మసందిగ్ధ మవిద్యా తిమిరాపహమ్॥ ఈ సం 1 18-21

46 ఏష ప్రకృతి ధర్మాఖ్యో వాసుదేవైక గోచరః ॥
ప్రవర్త్యతే కృతయుగే తతస్త్రేతాయుగాదిషు ।
వికార వేదాస్సర్వత్ర దేవతాంతర గోచరాః॥ ఈ సం 1 22 23

47 మహతో వేదవృక్షస్య మూలభూతో మహానయమ్ ।
స్కన్ధభూతా ఋగాద్యాస్తే శాఖాభూతాశ్చ యోగినః ॥
జగన్మూలస్య వేదస్య వాసుదేవస్య ముఖ్యతః ।
ప్రతిపాదకతా సిద్ధా మూలవేదాఖ్యతా ద్విజాః ॥

అందులోనే 1 24-25

మైన: పూర్వము నేను (నారదుడు) శ్వేతద్వీపమున ఈ ఏకాయన వేదమును అధ్యయనము చేసినాను 48

సనుడు, సనత్సుజాతుడు సనకుడు, సనందనుడు సనత్కుమారుడు, కపిలుడు, సనాతనుడను ఏడుగురు ఈధర్మమునకు ఆచార్యులు ప్రవర్తకులు కూడ మరీచి అత్రి అంగిరసుడు పులస్త్యుడు, పులహుడు క్రతువు వశిష్ఠుడు చిత్రశిఖండి అను ఎనిమిది మంది మహర్షులు స్వాయంభువ మనువు, జగత్పతి యైన శ్రీమన్నారాయణుని ఆరాధించు ఆయన సన్నిధిలో వేయి దివ్య సంవత్సరములపాటు ఈ మూలశ్రుతిని అధ్యయనము చేసిరి తరువాత ఆ ఎనిమిదిమంది మహర్షులు లక్షశ్లోక పరిమితమగు మూలవేదమును, సాత్త్వతాది దివ్యశాస్త్రములను ఆదరముతో నిరీక్షించి తంత్రమను శాస్త్రమును ప్రవర్తింపజేసిరి ఇట్లే మూలశ్రుతిలోని విశేషములను దృష్టిలో నిడుకొని మన్వాదులు ధర్మశాస్త్రములను ప్రవర్తింపజేయుదురు 49

---

48 ఈ సం 1 26-8

49 సనస్సనత్సుజాతశ్చ సనకశ్చ సనందనః ॥
సనత్కుమారః కపిలస్సప్తమశ్చ సనాతనః ।
ఏతే ఏకాన్తి ధర్మస్య ఆచార్యాశ్చ ప్రవర్తకాః ॥
మరీచిరత్ర్యాంగిరసౌ పులస్త్యః పులహః క్రతుః ।
వశిష్ఠశ్చ మహాతేజా ఏతే చిత్ర శిఖండినః ॥
మనుః స్వాయంభువశ్చాపి సమారాధ్య జగత్పతిమ్ ।
మహతా తపసా చైవ దేవం నారాయణం ప్రభుమ్ ॥
దివ్యం వర్ష సహస్రం తు తదన్తే సమధీత్య చ ।
మూలశ్రుతిం యథావచ్చ ఋషయోఽధ్యాపి తాస్తు తే ॥
తతస్తే ఋషయస్త్వష్టౌ లోకానాం హిత కామ్యయా ।
శ్లోకానాం శతసాహస్రైః మూలవేదం నిరీక్ష్య చ ॥
తథా దివ్యాని శాస్త్రాణి సాత్త్వతాదీని చాఽదరాత్ ।
నిరీక్ష్యాన్యత్తు తంత్రాఖ్యం శాస్త్రం విదధిరే ద్విజాః ॥
ఏవం మూలశ్రుతేరర్థాన్ జ్ఞాత్వా మన్వాదయోఽపి చ ।
ధర్మశాస్త్రాణ్యనేకాని కరిష్యన్తి యథాయథమ్ ॥
ఈ సం 1 19-26

పూర్వము తోదా (శా) ద్రిపైన శాండిల్యమహర్షి కొన్నివేల సంవత్సరములు తపస్సుచేసి ద్వాపరయుగాంతమున కలియుగ ప్రారంభమున సంకర్షణుని నుండి సాక్షాత్తుగ ఏకాయనవేదమును పొంది లోకహితము కొఱకు, సుమన్తు జైమిని, భృగు, ఔపగాయన, మౌంజ్యాయనులకు దీనిని అధ్యాపనము చేసెను 50

పౌష్కరసంహిత ఆధారముగా నేర్పడిన పారమేశ్వరసంహితలో శాస్త్రోత్పత్తి ఈ విధముగ వర్ణింపబడినది—

సనకుడను మహర్షి వంద సంవత్సరములు తపస్సుచేసి కూడా పరమాత్మ సందర్శనము కాక దుఃఖించెను అట్లు దుఃఖితుడైన సనకునకు భగవాన్ వాసుదేవుడు అదృశ్యుడై ఇట్లు ఆదేశము నొసంగెను 51 "శాండిల్య మహర్షి భోగ మోక్షఫలప్రదమైన దివ్యమంత్రక్రియోపేతమైన పాంచరాత్రశాస్త్రమును అధ్యయనము చేసినాడు సాత్త్వత పౌష్కర- జయాఖ్యలను సంహితలను గూడ అతడు తెలిసికొనినాడు కనుక నీవాతని ఆశ్రమమునకు వెళ్ళినచో అతడు నీకు భాగవత ధర్మమును తెలియజేయును 52

---

50 ఈ సం 1 38 41

51 పార సం 1 6 10

52 ఎవం సకలశాస్త్రజ్ఞః శాండిల్యః పరమో గురుః ।
ఆస్తే శశైలః పరివృతః స్వాః శమే శ్రమనాశనే॥
పాంచకాల్యం పరం యజ్ఞం కుర్వాణః సర్వదా వశీ ।
సతే వక్ష్యతి ధర్మజ్ఞో ధర్మం భాగవతం మునీన్ ॥
తమాశ్రయస్వ భద్రంతే భగవద్ జ్ఞానసిద్ధయే ।
ఇత్యుక్త్వాఽన్తర్మితా వాణీ వాసుదేవ సమీరితా ॥
పార సం 1 20_22

భగవంతుని ఆజ్ఞను శిరసావహించి సనకుడు హిమాలయము లోని శాండిల్యాశ్రమమునకు చేరెను శాండిల్యుడు సనకుని వినయము నకు మెచ్చి ఆయనకు వేద వృక్షమునకు మూలము పరవాసుదేవ పరబ్రహ్మ ప్రతిపాదకము బలాది దివ్యమంత్ర సముపేతము. అగు ఏకాయన వేదమును బోధించెను [53]

అటు తరువాత ఈ శాస్త్రోత్పత్తిని, స్వరూపమును గూర్చి శాండిల్యుడిట్లు వివరించెను—

కృతయుగమునందు ఈ ధర్మము "నిరాశీ కర్మ" (నిష్కామ కర్మ) అను పేరుగలదై యోగము యోగధర్మము, శాస్త్రము అను విభాగములతో ప్రవర్తింపజేయబడినది త్రేతాయుగమున ద్వాపర యుగమున దీని ప్రచారము తగ్గినది తరువాత అనంతచేష్టుడైన అనిరుద్ధునిచే ఏర్పడిన విశ్వసృష్టి పరిణామమున— ప్రథముడు మానస భవుడైన బ్రహ్మ రెండవవాడు చాక్షుషభవుడైన బ్రహ్మ మూడవవాడు వాచికసృష్టియైనబ్రహ్మ నాల్గవవాడు శ్రోత్రసృష్టియైన బ్రహ్మ ఐదవ వాడు నాసిక్యసృష్టియైన బ్రహ్మ ఆరవవాడు అండభవుడైన బ్రహ్మ

---

53 ఆదిష్టోఽహం భగవతా భవదర్థం తపోనిధే ।
ఇత్యుక్త్వాఽధ్యాపయామాస వేదమేకాయనాభిధమ్॥
మూలభూతస్తు మహతో వేదవృక్షస్య యో మహాన్।
సద్బ్రహ్మ వాసుదేవాఖ్య పరతత్త్వైక సంశ్రయమ్॥
దివ్యైర్బలాదికైర్మన్త్రైః సాక్షాత్ప్రతిపాదకైః।
అలంకృత మసందిగ్ధ మవిద్యాతిమిరాపహమ్॥
అధ్యాప్య సంజగాదాస్య స్వరూపం చ సమాగతిమ్ ।
పార సం 1,32 35

ఎడవవాడు పద్మభవుడైన బ్రహ్మగా ఎర్పడినారు [54]

బ్రహ్మచేత మునిశ్రేష్ఠులచేత, సువర్ణాదులచేత, వాలఖిల్య మహర్షులచేత రాజర్షులచేత సప్తమమైన పద్మజసృష్టిలో ప్రథమముగు ఈ ప్రకృతి ధర్మము భగవానునినుండి అధ్యయనము చేయబడినది తరువాత వివస్వంతుడు అటుతరువాత మనువు ఇక్ష్వాకువు ఈ ధర్మమును అధ్యయనము చేసిరి తరువాత ఇక్ష్వాకు మహారాజు దీనిని లోకమున ప్రచారపథమున పెట్టినాడు [55]

జయార్థప్రతిపాదకమగు పాద్మసంహితలో శాస్త్రోత్పత్తినిగూర్చి ఇట్లు పేర్కొనబడినది

---

54 ఎష కార్తయుగో ధర్మో నిరాశీ కర్మసంజ్ఞితః ॥
యోగాఖ్యోయోగ ధర్మాఖ్యః శాస్త్రాఖ్యశ్చ సమాగమ ।
ప్రవర్త్యతే భగవతా ప్రథమే పశ్రిమ యుగే ॥
యుగేషు మందసంచార ఇతరేష్వతరేష్వం ।
అనంతచేష్టాదవ్యక్తా దనిరుద్ధాత్ సనాతనాత్ ॥
బ్రహ్మణోమానసం జన్మ ప్రథమం చాక్షుషం స్మృతమ్ ।
ద్వితీయం వాచికం చాన్యచ్చతుర్థం శ్రోత్రసంభవమ్ ॥
నాసక్యమపరం చాన్య దండజం పద్మజం తథా ।
పార సం I 35-39,

55 ఏతేష్వం చ సర్వేషు సాక్షాద్భగవతో విభోః ॥
బ్రహ్మణా మునిముఖ్యైశ్చ సువర్ణాద్యైర్మహర్షిభిః ।
వాలఖిల్యముఖైశ్చాన్యైః క్రమాద్రాజర్షిభిస్తదా ॥
ఏష ప్రకృతి ధర్మాఖ్యః ప్రోథితః ప్రథమోద్విజ ।
సప్తమే పద్మజే సర్గే ప్రాప్తో భగవతస్తథా ॥
వివస్వతాతతః ప్రాప్తో మనునేక్ష్వాకుణాతతః ।
ఇక్ష్వాకుణా చ కథితోవ్యాప్య లోకానవస్థితః॥ పార సం I 39-42,

కైవల్య ప్రాపకశాస్త్రమును గూర్చి ఋషులు కణ్వుని ప్రశ్నించి నపుడు కణ్వుడు సంవర్తుని నుండి తాను అధ్యయనము చేసిన ఈ సాత్త్వతశాస్త్రమును గూర్చి వివరించెను సంవర్తుడు మోక్షోపాయ శాస్త్రమును ఉపదేశించమని బ్రహ్మను కోరగా, అతడు– "కపిలునకు నేనిదివరకే ఉపదేశించినాను కపిలుడిప్పుడు పాతాళలోకమున నున్నాడు ఆయనవద్ద తెలిసికొమ్మని చెప్పెను నాగపాలితమగు పాతాళలోకమునకు సంవర్తుడు వెళ్ళి కపిలునకు తన కోరికను తెలియ జేయగా కపిలుడు నాగరాజైన పద్ముని "నీవు నానుండి అధ్యయనము చేసిన శాస్త్రమును ఈ సంవర్తునకుపదేశించుమని" ఆదేశించెను 56

అప్పుడు పద్ముడిట్లు పలికెను "ఈ శాస్త్రమును కేశవునినుండి బ్రహ్మ కోటిన్నర గ్రంథసంఖ్యతో తెలిసికొనెను బ్రహ్మ కపిలునికి ఐదు లక్షల గ్రంథములలో దానిని ఉపదేశించెను కపిలుడు పద్మునకు ఒక లక్షగ్రంథములుగల ఈ సంహితను ఉపదేశించెను పద్ముడు నాకు ఈ సంహితను ఎనుబదివేల శ్లోకములలో బోధించెను" పద్ముడు ఈ సంహితను సంవర్తునకుపదేశించుటవలననే దీనికి పాద్మసంహిత అని పేరేర్పడినది 57

---

56 పా సం I 1–30

57 ఉక్తేన కపిలేనైవం పద్మాఖ్యేన మహాత్మనా।
ఉదితం యన్మహాశాస్త్రం తత్సర్వం ప్రబ్రవీమితే ॥
సార్ధకోటి ప్రమాణేన బ్రహ్మణా కేశవాచ్ఛ్రుతమ్ ।
కపిలాయ దదౌ బ్రహ్మా లక్షాణాం పంచకం పునః ॥
కపిలోఽపి చ పద్మాయ ప్రదదౌ లక్షమాత్రయా ।
పద్మోఽపి దత్తవాన్ మహ్య మయుత గ్రంథసంఖ్యయా ॥
యస్మాత్పద్మేన దిష్టేయం తస్మాత్పాద్మసంహితా ।
పా సం I 31–34

ఇట్లు పాంచరాత్ర శాస్త్రోత్పత్తిని గూర్చి బాహ్యసాక్ష్యములను — అంతరసాక్ష్యములను పరిశీలించిన తరువాత సంప్రదాయ వాదము ననుసరించి ఈ క్రింది నిర్ణయములు చేసికొనుటకు వీలుకలుగుచున్నది

1 మొట్టమొదట ఏకాయన వేదమును శ్రీమన్నారాయణుడు శ్రీ, శేష గరుడ, పద్మగర్భ, విష్వక్సేనులకు అయిదు అహోరాత్రములతో ఉపదేశించెను

2 అట్లే నారదుడు కూడ శ్రీమన్నారాయణునివలననే ఏకాయన వేదమును ఉపదేశముగా పొందెను

3 మోక్షైక ఫలముగనే ఇ ప్రారంభావస్థలో భగవంతునిచే బోధింపబడినది తరువాతనే ఇతర పురుషార్థములనుకూడ ఈ శాస్త్రమునకు ఫలముగా చెప్పినారు

4 కృతయుగమున మొట్టమొదట ఈ ఏకాయన వేదమును శ్రీమన్నారాయణుడు ఉపదేశించినాడు తరువాత త్రేతా ద్వాపరయుగములయందు ఇది అంతర్థానమునందినది తిరిగి కలియుగాదిన ఈ శాస్త్రము పాంచరాత్రమను పేర ప్రచారములోనికి వచ్చినది

ఇక నవ్యవాదమును పరిశీలించినచో కొందరు భారతీయులు మరికొందరు పాశ్చాత్యులు ఈ శాస్త్రోత్పత్తిని గూర్చి తమ పరిశోధనలలో కొన్ని అభిప్రాయములను వెలిబుచ్చియున్నారు

వారిలో ప్రముఖులు ఎఫ్ ఒ ష్రేడర్ (F O Schrader) కె సి వరదాచారి, వన్ బాయితెనెన్ (Van Buitenen), బి భట్టాచార్య, హెచ్ డి స్మిత్ (H D Smith) వి, రాఘవన్, వి వరదాచారి, ఎమ్ నరసింహాచారి, ఎ ఎ ఆప్టే మొదలగువారు వీరు తమ పరిశోధన వ్యాసములలోను, గ్రంథములలోను ఈ శాస్త్రోత్పత్తిని గూర్చి చర్చించియున్నారు

వీరిలో ఎఫ్ ఒ ష్రేడర్ Introduction to the Pañca ratra and Ahirbudhnya Samhita అను తనగ్రంథమున ఈ శాస్త్రము ఎప్పుడు ఏర్పడినదో స్పష్టముగా చెప్పలేదు కాని, సంహితల కాల పర్యవమును నిర్ణయించుచు 1 పౌష్కర, వారాహ, బ్రహ్మ, 2 సాత్త్వత 3 అహిర్బుధ్న్య 4 పారమేశ్వర 5 పాద్మ 6 ఈశ్వర సంహితలు క్రీ శ 8వ శతాబ్దమునకు ముందే ఏర్పడినట్లు ప్రతిపాదించినాడు [58]

బి భట్టాచార్య జయాఖ్యసంహితకు వ్రాసిన తొలిపలుకునందు రత్నత్రయములో ఒకటియగు ఈ సంహిత క్రీ శ 450 ప్రాంతమున ఏర్పడియుండవచ్చునను అభిప్రాయమును వెలిబుచ్చెను [59]

హెచ్ డి స్మిత్ "The Three Jerms of the Pancaratragama Canon An Appraisal" అను తన పరిశోధన వ్యాసమున సాత్త్వత – పౌష్కర - జయాఖ్య సంహితలు మూడును క్రీ శ 450 వ సం॥మునకు తర్వాత ఏర్పడినవేయని నిర్ణయించుచు బి భట్టాచార్య అభిప్రాయములో ఏకీభవించెను [60]

---

58 I P A S P 23

59 Bhattacharya, B Foreword to Jayākhya Samhita, Ed Embar Krishnamacharya, Baroda, Gaekwad Oriental Series, Vol 54 1931 pp 26-35

60 Smith H D The Three Jems of the Pañcaratragama canon An Appraisal, Adapted from a paper delivered at the 176th Annual Meeting of the American Oriental Society, Philadelphia Penumsylvania, U S A 1966

ఎ ఎ ఆప్టే రత్నత్రయమని ప్రసిద్ధి చెందిన సాత్త్వత–పౌష్కర జయాఖ్య సంహితలు క్రీ శ 200 నుండి 500 ల మధ్యకాలమున ఏర్పడి యుండ వచ్చునని అట్లే ఈశ్వర పారమేశ్వర పాద్మ సంహితలు క్రీ శ 600 నుండి 800 సం॥ ల మధ్య కాలమున ఏర్పడి యుండునని ప్రతిపాదించెను 61

మొత్తముపైన నవ్యవాదమున ప్రాచ్యపాశ్చాత్య పరిశోధకుల అభిప్రాయములన్నింటిని పరిశీలించినచో పాంచరాత్ర సంహితల న్నియు క్రీ శ 200 సం॥ నుండి 800 సం॥ లోపు ఉత్పన్నమైన వని తెలుచున్నది

1 1 2 2 పాంచరాత్ర శాస్త్ర వికాసము

ఇంత వరకు పాంచరాత్ర శాస్త్రోత్పత్తికి సంబంధించిన వివిధ మతములను సమీక్షించితిమి ఈ ప్రకరణమున దీని వికాసము ఎట్లు ఏర్పడినదను అంశమును సంగ్రహముగా పరిశీలింతము

ఈ శాస్త్రము యొక్క ఉత్పత్తిని గూర్చి గాని దీనిక్రమిక వికాసమును గూరిగాని ఇంత వరకు సరియైన నిర్ణయములేవి జరుగలేదు ఆంతరిక బాహ్య సాక్ష్యములుగా నున్న వాఙ్మయముపై తగిన పరిశోధనలు జరుగక పోవుటయే దానికి కారణము ఇంకను దీనిపై ఎంతో పరిశోధన జరగ వలసియున్నది

పాంచరాత్రవికాసము సుమారు నాలుగు దశలలో జరిగినట్లు ఎ ఎ ఆప్టే అభిప్రాయ పడుచున్నారు 62 స్థూలముగా ఈ దశలను

---

61 Apte, P P Mandalaradhana, Journal of the Oriental Institute Vol No XXII No 4 P 502

62 Apte p p pancaratra Name & origin Cass Studies Number 2 pp 83 111

ఈ క్రింది విధముగా విభజింపుకొన వచ్చును

1 ఆదికాలము— శతపథ బ్రాహ్మణ కాలము నుండి మహాభారత కాలము వరకు ఉన్నకాలము. ఇది క్రీ పూ వెయ్యి సంవత్సరముల కాలము

2 ఆగమకాలము— మహాభారతము నుండి ఆగమ వాఙ్మయము దేవాలయ సంస్కృతి ఏర్పడినంతవరకు గల కాలము ఇది క్రీ శ సుమారు వెయ్యిసంవత్సరముల కాలము

3 ఆచార్యకాలము—పాంచరాత్ర సిద్ధాంతములోని వైష్ణవాచార్యులు ధార్మిక-సాంఘిక కార్యక్రమములు నిర్వహించిన కాలము. ఇది సుమారు క్రీ శ 1000 సం॥ నుండి 1900 సం॥ల వరకు

4 ఆధునికకాలము— ప్రాచ్య-పాశ్చాత్య పండితులు పాంచరాత్రము పై పరిశోధన జరిపిన ఈ శతాబ్దము

పైనాలుగు దశలలో పాంచరాత్ర శాస్త్రవికాస మేర్పడినదనుటకు స్పష్టమైన సాక్ష్యములు మనకు దొరకు చున్నవి

1 1 2 3 ఆదికాలము :

ఋగాది వేదములకు మూలభూతమైనదిగా మూల వేదమని ఏకాయన వేదమని ప్రసిద్ధి నొందిన కృతయుగపు నాటి దశ మొదటిది అటు తరువాత ఏకాయన వేదము త్రేతాయుగమున, ద్వాపరయుగమున అంతర్ధానము నంది ప్రచారములో లేకపోయినది ఇది సంధిదశ

1 1 2 4 ఆగమకాలము

మహాభారత యుద్ధానంతరము ద్వాపర యుగాంతమున లేక

కలియుగ ప్రారంభమున సాత్త్వత విధిగా ప్రచారములోనికి వచ్చినది ఇది రెండవ దశ ఈదశలోనే రత్నత్రయమను ప్రసిద్ధిగల సాత్త్వత–పౌష్కర–జయాఖ్య సంహితల స్వరూపమేర్పడినది ఈ శాస్త్రములో ఇవియే మూలసంహితలు ఇవి క్రీ శ 200 500 సం॥ ముల మధ్య కాలమున ఏర్పడియుండ వచ్చునని చారిత్రికుల ఊహ

ఈ రెండవ దశలోనే పాంచరాత్రవాఙ్మయము, అందులోనివివిధిన్న సిద్ధాంతములు రూపుదాల్చినవి అతి విస్తరమైన ఈ సంహితలలోని అర్థమునుసంగ్రహించుచు ఏర్పడినవే ఈశ్వర– పారమేశ్వర– పాద్మ సంహితలుఇవి క్రీ శ 600–800 సంవత్సరముల మధ్య ఏర్పడి యుండునని పరిశోధకులు అభిప్రాయ పడుచున్నారు

ఈ దశలోనేఇతర పాంచరాత్ర సంహితలు ఎర్పడినవనుటకు అవకాశము కనబడు చున్నది ఈశ్వర–పారమేశ్వర–పాద్మ సంహితలకు ముందు వెనుకలుగా క్రీ శ అయిదవ శతాబ్దము నుండి ఎనిమిదవ శతాబ్దములోపు 1 అహిర్బుధ్న్య సంహిత 2 లక్ష్మీతంత్రము 3 పరమ సంహిత 4 సనత్కుమార సంహిత 5 విష్వక్సేన సంహిత మొదలైన సంహితలు కూడఎర్పడినవి

1 1 2 5 ఆచార్యకాలము

ఈ దశలో ఏకాయన వేదము నుండి పారంపర్యముగా సంహితలలో సంక్రమించిన సిద్ధాంతములు వ్యూహ సిద్ధాంతము, ఏకాంతిధర్మము పంచకాల ప్రక్రియ, ప్రపత్తి మొ॥ వాటినిఆధారముగా తీసుకొనిఆచార్య పురుషులు వైష్ణవ ధర్మమును రూపొందించిరి అట్లు ఈమూడవదశ పాంచరాత్ర సిద్ధాంతసారభూతముగ వైష్ణవ ధర్మమును సమాజమున వ్యాపింప జేసినది

1 1 2 6 అధునిక కాలము

ఈ దశలో ముఖ్యములైన కొన్ని సంహితలు ముద్రింప బడినవి

ఉదాహరణకు సాత్త్వతసంహిత, పౌష్కర సంహిత, జయాఖ్యసంహిత ఈశ్వర సంహిత పారమేశ్వర సంహిత, పాద్మసంహిత, మొదలగు ఇతర సంహితలు ప్రకటింపబడినవి అట్లే భండార్కర్, వి రాఘవన్ బి భట్టాచార్య, ఎంబార్ కృష్ణమాచార్య, వి కృష్ణమాచార్య కె ఎ వరదాచారి, ఎమ్ నరసింహాచారి ఎ శ్రీనివాసయ్యంగార్ వరదాచారి, ఎ పి ఆప్టే కె కె ఎ వెంకటాచారి, ఎస్ ఆర్ భట్, ఎస్ బి రఘునాథాచార్య మొదలగు భారతీయపరిశోధకులు, ఎఫ్ ఒ ష్రేడర్, వన్ బొయిటినెన్, హెచ్ డి స్మిత్, జాన్ హోండ మొదలైన పాశ్చాత్య పరిశోధకులు ఈ శాస్త్రముపై అనేక పరిశోధనలు సలిపి తత్ఫలితములను పుస్తకరూపమున ప్రకటించినారు

అమెరికాలోని సిరక్యూస్ విశ్వవిద్యాలయమున మతవిభాగాచార్యుడగు హెచ్ డి స్మిత్ ప్రత్యేకముగా మద్రాసులో పాంచరాత్ర పరిశోధన పరిషత్ అను సంస్థను స్థాపించి దానిద్వారా ఈ శాస్త్రమునకు సంబంధించిన పాద్మసంహిత మొదలగు గ్రంథములను ప్రకటించెను.

ఇట్లు పాంచరాత్రశాస్త్ర వికాసము చరిత్రకందని కాలమునుండి ప్రారంభమై ఈనాటివరకు ఎన్నోదశలలో ఎన్నో మలుపులుతిరిగినది

### 1 1 3 పాంచరాత్ర ప్రశంస

విష్ణ్వాలయమునకు సంబంధించిన నిర్మాణప్రతిష్ఠాదులను నిత్య-నైమిత్తిక కామ్యోత్సవాదులను ప్రాయశ్చిత్తములను నిరూపించి అరాధనము ద్వారా సాధకులకు మోక్ష ప్రాప్తి కలుగు నట్లు వైష్ణవాగమములు కృషిచేయుచున్నవి లోగడ చెప్పినట్లు (1 1) పాంచరాత్ర-వైఖానసభేదముతో వైష్ణవాగమములు రెండువిధములు అందు పాంచరాత్రాగమమునుగూర్చిన ప్రశంసను మనము ఆగమేతర ప్రాచీన వాఙ్మయము నుండిఅగమ సంహితల నుండి కూడ గ్రహించుటకు వీలున్న

పాంచరాత్రశాస్త్ర పూర్వస్వరూపము ఏకాయనవేదము ఏకాయన వేదమును ఛాందోగ్యోపనిషత్తు ఈ విధముగ ప్రశంసించుచున్నది

" ఋగ్వేదం భగవోఽధ్యేమి యజుర్వేదం సామవేద మాథర్వణ చతుర్థ మితిహాస పురాణం పంచమం వేదానాం వేదం పిత్ర్యం రాశిం దైవం నిధిం వాకోవాక్య మేకాయనం చైవ విద్యామ్ "63

ఇందు "వేదానాం వేదం" అనుటచే అవి భక్తమైన వేదరాశికి ఏకాయన మూలభూతమైనదను అంశము తెలియుచున్నది

తరువాత వైదికవాఙ్మయమున శతపథ బ్రాహ్మణము, పంచ రాత్రమను యజ్ఞక్రతువును పేర్కొనినది అచ్చట ఈశాస్త్రమునకు సాక్షాత్సంబంధము లేకపోయినను పంచరాత్ర శబ్దసంబంధమిట్లు కన్పట్టు చున్నది

"స ఏతం పురుషమేధం పంచరాత్రం యజ్ఞక్రతు మపశ్యత్" 64

మహాభారతము, ఏకాయనవేదమును, పాంచరాత్రశాస్త్రమును పేర్కొనినది ఏకాయనవేదమును గూర్చి పాంచరాత్ర సంహితలలో చెప్పబడిన విధముగానే ఇది మూలవేదమని, ఋగాదులు దీనికి స్కంధ భూతములని మహాభారతము ఈ శాస్త్రమును ఈ విధముగ ప్రశం సించినది

ఇదం శతసహస్రాద్ధి భారతాఖ్యాన విస్తరాత్ ।
అవిధ్య మతిమంథానం దధ్నో ఘృత మివోద్ధృతమ్॥
నవనీతం యథా దధ్నో ద్విపదాం బ్రాహ్మణో యథా ।
ఆరణ్యకం చ వేదేభ్యః ఓషధీభ్యో యథా ఘృతమ్॥65

---

63 ఛాం ఉ 7 1 2

64 శ బ్రా 13 6 1 1

65 మ భా 12 331 2_3

నారాయణముఖోద్గీతము, చతుర్వేద సమన్వితము, సాంఖ్య యోగకృతము మహోపనిషదమునగు ఈపాంచరాత్రమును నారదుడు మునులకు ఉపదేశించినట్లు మహాభారతమునందలి మోక్షధర్మమిట్లు పేర్కొనుచున్నది

ఇదం మహోపనిషదం చతుర్వేద సమన్వితమ్ ॥
నారాయణ ముఖోద్గీతం నారదోఽశ్రావయత్పునః ।66

విష్ణుపురాణము కూడ సాత్త్వతులు వాసుదేవుని పూజించుచున్నట్లు తెలియ జేయుచున్నది

"వాసుదేవశ్చ సాత్త్వతైః"67

స్పందప్రదీపికలో ఉత్పలాచార్యుడు పాంచరాత్రశ్రుతిని, పాంచ రాత్రోపనిషత్తును పేర్కొని బహుధా ప్రశంసించినాడు 68

వేదాంతదేశికుడు తన సచ్చరిత్రరక్షలో69 ఏకాయనబ్రాహ్మణమును

---

66 అందులోనే 12 326 100–101

67 వి పు 15 17 16

68 పాంచరాత్రశ్రుతావపి– యద్వత్స్నేహేన ప్రాసాదమారుహేత్ ప్లవేన వా నదీం తరేత్ తద్వచ్ఛాస్త్రేణ భగవాన్ శాస్త్రేవగన్తవ్యః
పాంచరాత్రోపనిషది చ–జ్ఞాతా చ జ్ఞేయం చ వక్తా చ వాచ్యం చ భోక్తా చ భోజ్యం చ స్ప ప్ర పు 2, 40

69 ఏకాయన బ్రాహ్మణే చ "ఓంకారః స్వరః మకారో వ్యంజనమ్ యః స్వరః సా ప్రకృతిః" ఇతిస్వర ప్రాధాన్యమేవ ప్రోక్తమ్
స.ర పు 140

చరాత్రరక్షలో70 ఏకాయనవేదమును రహస్యామ్నాయముగను
పేనినాడు

ఇంతవరకు పాంచరాత్ర సంహితలంటె భిన్నమైన ప్రాచీన
యమునందు పాంచరాత్ర ప్రశంసను గూర్చి ప్రస్తావించితిని
కొన్ని ముఖ్య పాంచరాత్ర సంహితలలోగల ఈ శాస్త్రప్రశస్తిని
గ్రహముగ నిట ప్రస్తావింతును

సాత్త్వతసంహితలో పరబ్రహ్మయగు పరవాసుదేవుని ఆరాధించు
పరమలక్ష్యభూతము వివేకప్రదము, బ్రహ్మోపనిషద్భూతమై
దివ్యమార్గ ప్రబోధకము, మోక్షైకఫలలక్షణము ఈ శాస్త్రమని
ండినది 71

పౌష్కర సంహిత పురాణము– వేదము వేదాంతము –సాంఖ్యము –
ము ఈ శాస్త్రసన్నిధిలో రాత్రివలె నిస్తేజస్కమగునని దీనిని

---

తత్ర రహస్యామ్నాయాఖ్య ఏకాయనభాగః కేవల
భగవత్పర అయం మోక్షాయనత్వాదేకాయనాఖ్యో
రహస్యామ్నాయః
తద్భాగాశ్చ పూర్వత్రైవ వాక్ – నిషదాది శబ్దైః వ్యపదిశ్యన్తే
అతఏవ ఋగ్వేదాది వేద తద్భాగేషు అనుశ్రవ అనుహాక–
ఉపనిషదాది శబ్దాః పాం ర పు 45పే
బ్రాహ్మణానాం చ సద్బ్రహ్మ వాసుదేవాఖ్య యాజినామ్ ।
లక్ష్యభూతః యదా సృష్టేర్హ్యాది ష్టమధి కారిణామ్ ॥
వివేకదం పరం శాస్త్రం బ్రహ్మోపనిషదం మహత్ ।
దివ్యమార్గ సమోపేతం మోక్షైకఫల లక్షణమ్ ॥
సా సం 2 4–5

ప్రశంసించుచున్నది [72]

జయాఖ్య సంహితలో శాండిల్యునిచే ఈశాస్త్రమిట్లు స్తుతింప బడినది. ధర్మార్థ కామ మోక్షములను వెనువెంటనే సిద్ధింపజేయునది సంసారతారకము, సకలజ్ఞానక్రియా యుక్తమైనది, సర్వసిద్ధులను సాధించునది, వివేకమును కలిగించునది, ఉత్తమజ్ఞానరూపమైనది శ్రీ పాంచరాత్రశాస్త్రము దానిని నారదుని నుండి నేను ఉపదేశము నందితిని 73

ఈశ్వర సంహిత "మోక్షప్రాప్తికి ఈశాస్త్రమొక్కటే మార్గ మనియు, కనుకనే దీనికి ఏకాయన వేదమను పేరేర్పడినదనియు, వేదవృక్షమునకిది మూలభూతమైనదనియు, సద్బ్రహ్మ పరతత్త్వము నగు వాసుదేవుని ప్రతిపాదించునదియు, ప్రకృతి సేగమనియు

---

72. పురాణం వేద వేదాన్తం తథాన్యత్సాంఖ్యయోగజమ్ ।
పంచప్రకారం విజ్ఞేయం యత్ర రాత్రీయతే ఋజు ।
ఫలోత్కర్షవశేనైవ పంచరాత్రమితి స్మృతమ్ ।
పా సం 38 307-308

73 తచ్ఛృణుధ్వం మునిశ్రేష్ఠాః ధర్మం సంసారతారకమ్ ।
యాదృక్ప్రాప్తం మయా పూర్వం పరితుష్టాచ్చనారదాత్ ॥
సర్వజ్ఞాన క్రియాయుక్తం సర్వసిద్ధి ప్రసాధనమ్ ।
సంక్షిప్తం చాముమర్థం యాత్తథా సమ్యగ్వివేకదమ్ ॥
జ్ఞాత్వైవం సారభూతం చ అధీతం వా పురామయా ।
యస్మాద్భైవ ధర్మ కామార్థ మోక్షాణామనుసిద్ధికృత్ ॥
జ సం 1 48 50

ఈశాస్త్రమును ప్రశంసించుచున్నది [74]

పారమేశ్వర సంహితలో ఇది వాసుదేవైక గోచరమగు ప్రవృత్తి ధర్మమనియు, ఇది కృత-త్రేతాదులలో ప్రవర్తింపచేయబడినదనియు, ఇతర వేదములన్నియు దేవతాంతర గోచరములని, ఇది మాత్రము వేద వృక్షమునకే మూల భూతమైన దనియు, యుగాదులు దీనికి స్కంధము లవంటివని, జగన్మూల భూతుడైన వాసుదేవుని ప్రతిపాదించుట చేతనే దీనికి మూల వేదమను వ్యవహార మేర్పడినదనియు చెప్పబడినది[75]

పాద్మసంహిత ఈ శాస్త్రప్రశస్తి నిట్లు చెప్పుచున్నది చంద్రుడు తారకలు పగటి పూట ఎట్లు ప్రకాశించవో అట్లే ఇతర శాస్త్రములు ఏదు ఈ శాస్త్రసన్నిధిలో ప్రకాశించవు సూర్యుడుదయించగా రాత్రు లెట్లు

---

74 శ్రుణుధ్వం మునయస్సర్వే వేద మేకాయ నాభిధమ్।
మోక్షాయ నాయమైవన్థా ఏతదన్యో న విద్యతే॥
తస్మాదేకాయనం నామ ప్రవద న్తిమనీషిణః।
మూల భూతస్తు మహతో వేదవృక్షస్య యోమహాన్॥
సర్వప్రిహ్మ వాసుదేవాఖ్య పరతత్త్వైక సంశ్రియమ్।
ఈ సం, 1 18 2॥

75 ఏష ప్రవృత్తి ధర్మాఖ్యో వాసుదేవైకగోచరః।
ప్రవర్తతే కృతయుగే తత స్త్రేతాయుగాదిషు॥
వికారవేదాస్సర్వత్ర దేవతాంతర గోచరాః।
మహతో వేదవృక్షస్య మూలభూతో మహానయమ్॥
స్కంధ భూతా యుగాద్యాస్తే శాఖాభూతా స్తథాముపే।
జగన్మూలస్య దేవస్య వాసుదేవస్య ముఖ్యతః॥
ప్రతిపాదకతా సిద్ధా మూలవేదాఖ్యతా ద్విజః॥
పార సం 1 74 77

అంతర్థానమగునో పాంచరాత్ర సన్నిధిలో మిగత శాస్త్రము లట్లు ప్రకాశము కోల్పోవును 76

ఆహిర్బుధ్న్య సంహిత, పరవ్యూహ విభవాది భగవత్స్వరూప నిరూపక మైన పాంచరాత్ర శాస్త్రము మోక్షైక ఫల ప్రతిపాదకమని చెప్పుచున్నది 77

ఇట్లే శాండిల్య భారద్వాజ-పురుషోత్తమ-పరమపురుష-మార్కండేయ-విహగేంద్ర పరమ-విష్ణు-తంత్రాది సంహితలలో ఈ శాస్త్రము అనేక విధములుగా ప్రశంసింప బడినది

1 1 4 సంహితలు-వాటి సంఖ్య :

ఒకే అర్థముతో ఒకచోట కూర్పబడిన విభిన్నార్థ సందర్భములకు సంహితలని పేరు వైదిక వాఙ్మయమున ఋక్సంహిత మొదలగు సంజ్ఞాతలవలె ఆగమ వాఙ్మయమున కూడ మూలగ్రంథములకు సంహితలని పేరు ఏర్పడినది పాంచరాత్ర శాస్త్రమున సంహితల స్థూల స్వరూపము ఇట్లు చెప్పబడినది—

---

76 చంద్ర తారాగణం యద్వత్ కౌశికే నైవభాసతే।
తథేతరాణి శాస్త్రాణి పంచరాత్రస్య సన్నిధౌ॥
పంచత్వ మథవా యద్వద్వ్యక్తిమాసే దివాకరే।
ఋచ్ఛన్తి రాత్రయస్తద్వత్ ఇతరాణితదన్తికే॥
పా. సం 1 70-74

77 తత్పర వ్యూహ విభవ స్వభావాది నిరూపణమ్।
పంచరాత్రాహ్వయం తంత్రం మోక్షైక ఫల లక్షణమ్॥
అ. సం 11 63—64

ముప్పది రెండు అక్షరములు గల శ్లోకము గ్రంథమందురు అటువంటి పన్నెండువేల గ్రంథములుగాని అంతకు కొంచెము ఎక్కువ గాని సంఖ్యయున్నచో దానిని "సంహిత" యని వ్యవహరింప వచ్చును [78]

పాంచరాత్ర శాస్త్ర సంప్రదాయము ననుసరించి ఈ శాస్త్రమున 108 సంహితలున్నట్లు తెలియుచున్నది ప్రయోగ గ్రంథముల యందు ఈ క్రింది విధముగ పాంచరాత్రశాస్త్రసంహితలను గూర్చిన ప్రస్తావము కనబడు చున్నది—

> "అష్టోత్తర శత సంహితాకార శ్రీ పాంచరాత్ర భగవచ్ఛా
> స్త్రోక్త ప్రకారేణ"

దీనిని బట్టి ఈ శాస్త్రము నందు 108 సంహితలు ఒకప్పుడు ప్రచారములో నుండి యుండెడివని భావించుటకు వీలగుచున్నది ప్రతి సంహితలోను శాస్త్రావతరణ ప్రకరణము నందు కొన్ని సంహితల పేర్లు మహర్షులచే పేర్కొన బడుచున్నవి అయినప్పటికి ముద్రింప బడిన సంహితలలోని సంహితా గ్రంథముల పేర్లనన్నింటిని ఒకచోట చేర్చి చూచినచో సుమారు 210 పేర్లు వచ్చుటకు అవకాశమున్నది ఎఫ్ ఒ ష్రేడర్ పాంచరాత్రాగమము లోని అహిర్బుధ్న్య సంహితను సంపాదించుచు వ్రాసిన సుదీర్ఘమైన ఉపోద్ఘాతమున ముద్రిత గ్రంథములలో దొరకుచున్న సంహితల పేర్లన్నింటిని లెక్కకు తీసికొని మొత్తము 225 సంహితలు ఈ శాస్త్రము నందున్నట్లు పేర్కొనెను [79] ఆయన పేర్కొనిన సంహితా పట్టికను ఇచ్చట పొందుపరచుచున్నాను

---

8 ద్విషట్ సహస్ర పర్యంతం సంఖ్యాకాఖ్యాం సదాగమమ్।
యేచాన్యే చాంతరాలాస్తై శాస్త్రోర్ద్దినాధికా శతైః
సర్వేషాం సంహితా సంజ్ఞా బోద్ధవ్యా కమలోద్భవ।
పా సం 40 158

9 IPAS P 6-12

## ముద్రిత గ్రంథములలోని

# పాంచరాత్ర సంహితల పేర్లు

1 అగస్త్య సంహితా
2 అంగిరసః ”
3 అచ్యుత ”
4 అత్రి ”
5 అధోక్షజ ”
6 అనంత ”
7 అనిరుద్ధ ”
8 అంబర ”
9 అరుణ ”
10 అహిర్బుధ్న్య ”
11 ఆగ్నేయ ”
12 ఆనంద ”
13 ఈశ్వర ”
14 ఉత్తరగార్గ్య ”
15 ఉపేంద్ర ”
16 ఉమా ”
17 ఉమామహేశ్వర ”
18 ఉశన ”
19 ఐన్ద్రి ”
20 ఔపగాయన ”
21 కణ్వ ”
22 కపింజల ”
23 కపిల ”
24 కాత్యాయన ”
25 కామతన్త్రమ్
26 కాలిక ”
27 కాశ్యప సంహితా
28 కుబేరతంత్రమ్.
29 కుమార ”
30 కూర్మతన్త్రమ్
31 కృష్ణ సంహితా
32 కేశవ తంత్రమ్
33 క్రతు ”
34 గజేన్ద్ర సంహితా
35 గణేశ ”
36 గరుడధ్వజ ”
37 గరుడ ”
38 గాంధర్వ ”
39 గార్గ్య ”
40 గాలవ ”
41 గోవింద ”
42 గౌతమీయ తంత్రమ్
43 చతుర్మూర్తి సంహితా
4 జనార్దన ”
45 జయాఖ్య ”
46 జయోత్తర ”
47 జాబాల ”
48 జామదగ్న్య ”

49 జైమినీయ సంహితా
50 జ్ఞానార్ణవ ”
51 తత్త్వసాగర ”
52 తార్క్ష్య ”
53 త్రిపుష్కర ”
54 త్రివిక్రమ ”
55 త్రైలోక్యమోహనతన్త్రమ్
56 త్రైలోక్య విజయసంహితా
57 దక్ష ”
58 దత్తాత్రేయ ”
59 దధీచి ”
60 దామోదర ”
61 దుర్గా తంత్రమ్
62 దుర్వాసః సంహితా
63 దేవల ”
64 ధనంజయ ”
65 ధ్రువతన్త్రమ్
66 నలకూబర సంహితా
67 నారదీయ ”
68 నారదోత్తర ”
69 నారసింహ ”
70 నారాయణ తంత్రమ్
71 నైఋత ”
72 పంచతత్త్వ సంహితా
73 పంచప్రశ్న సంహితా
74 పద్మనాభ ”
75 పద్మోద్భవ తంత్రమ్
76 పరమ పురుష సంహితా
77 పరమ ”
78 పాణినీయ ”
79 పాద్మ ”
80 పారమేశ్వర ”
81 పారాశర్య ”
82 పారిషద ”
83 పింగల ”
84 పుండరీకాక్ష ”
85 పురుష ”
86 పురుషోత్తమ ”
87 పులస్త్య ”
88 పులహ ”
89 పుష్కల ”
90 పుష్టి ”
91 పైంగల ”
92 పైప్పల ”
93 పౌష్కర ”
94 ప్రద్యుమ్న ”
95 ప్రహ్లాద ”
96 ప్రాచేతస ”

97 బలభద్ర సంహితా
98 బృహస్పతి ”
99 బోధాయన ”
100 బ్రహ్మ ”
101 బ్రహ్మాండ ”
102 భాగవత ”
103 భారద్వాజ ”
104 భార్గవ ”
105 భూతతన్త్రమ్
106 భూమి సంహితా
107 మత్స్య తంత్రమ్
108 మధుసూదన ”
109 మను ”
110 మరీచి సంహితా
111 మహాజ్ఞాన ”
112 మహాతంత్రమ్
113 మహాపురుష ”
114 మహాలక్ష్మి ”
115 మహాసనత్కుమార సంహితా
116 మహిప్రశ్న ”
117 మహేంద్ర తంత్రమ్
118 మాంగలిక ”
119 మాధవ సంహితా
120 మాయా తంత్రమ్
121 మాయావైభవ ”
122 మార్కండేయ సంహితా
123 మార్కండేయ సంగ్రహ ,
124 మహేశ్వర ”
125 మిహిర ”
126 ముకున్ద ”
127 మూల ”
128 మేదినీ పతి ”
129 మేరు ”
130 మైత్రేయ ”
131 మౌదర ”
132 యాజ్ఞ మూర్తి తంత్రమ్
133 యమ సంహితా
134 యాజ్ఞవల్క్య తంత్రమ్
135 యోగరహస్య ”
136 యోగహృదయ ”
137 రాఘవ సంహితా
1 8 రోమశ ”
139 లక్ష్మీ తంత్రమ్
140 లక్ష్మీతిలకమ్
141 లక్ష్మీనారాయణ తంత్రమ్
142 లక్ష్మీపతి ”
143 లాంగల సంహితా
144 వైంగ తంత్రమ్
145 వసు ”
146 వాగీశ ”

147 వాసుదేవ సంహితా
148 వామన ”
149 వాయువీయ ”
150 వరాహ “
151 వారుణ తంత్రమ్
152 వాల్మీకి ”
153 వాసిష్ఠ ”
154 వాసుదేవ సంహితా
155 విప్లవ ”
156 విరించి ”
157 విశ్వ ”
158 విశ్వామిత్ర ”
159. విష్ణు తత్త్వ ”
160 విష్ణు తంత్రమ్
161 విష్ణు తిలకమ్
162 విష్ణు యోగ తంత్రమ్
163 విష్ణు రహస్యమ్
164 విష్ణు వైభవమ్
165 విష్ణు సంభవమ్
166 విష్ణు సంహితా
167 విష్ణుసద్భావతంత్రమ్
168 విష్ణుసార తంత్రమ్
169 విష్ణు సిద్ధాంత ”
170 విష్వక్సేన సంహితా
171 విహగేంద్ర ”
172 వీర ”
173 వైకుంఠ ”
174 వైజయన్తి “
175 వైనతేయ ”
176 వైభవ ”
177 వైహాయస ”
178 వ్యాస ”
179 శుక్ర ”
180 శాకటాయన ”
181, శాకల ”
182 శాండిల్య ”
18 శాతాతప ”
184 శాన్తి తంత్ర
185 శాబర ”
186 శాశ్వత సంహితా
187 శుకప్రశ్న ”
188 శుకరుద్ర ”

189 శుక్ర సంహితా
190 శేష "
191 శౌనకీయ "
192 శ్రీకర "
193 శ్రీ తంత్రమ్
194 శ్రీధర సంహితా
195 శ్రీనివాస తంత్రమ్
196 శ్రీకృష్ణ సంహితా
197 శ్రీవల్లభ తంత్రమ్
198 శ్వేతకేతు "
199 సంకర్షణ సంహితా
200 సంవర్త "
201 సత "
202 సదా విష్ణు "
203 సనః "
204 సనత్కుమార "
205 సనందన "
206 సర్వ మంగళ "
207 సాంఖ్యాయన తంత్రమ్
208 సాత్త్వత సంహితా
209 సారస్వత తంత్రమ్
210 సుబోధక "
211 సౌమ్య "
212 సౌర సంహితా
213 స్కాన్ద "
214 స్వాయంభువ తంత్రమ్
215 హయగ్రీవ సంహితా
216 హరి తంత్రమ్
217 హారీత సంహితా
218 హిరణ్యగర్భ "
219 హృషీకేశ "
220 కాలోత్తర "
221 చిత్రశిఖండి "
222 జయత్సేన "
223 తేజోద్రవిణ "
224 సాత్యకి తంత్రమ్
225 సౌసుప్త్వ సంహితా

పాంచరాత్ర సంహితలోని ఇతర సంహితలపేర్లను ఉదహరించు శాస్త్రివతారాధ్యాయములను పరిశీలించినచో సంహితల సంఖ్యావిషయమున సంహితలకు పరస్పరము అభిప్రాయ భేదమున్నట్లు స్పష్టముగా తెలియుచున్నది ఉదాహరణకు పాద్మసంహితలసంఖ్యను 108 గా పేర్కొనగా, విష్ణుతంత్రము 154 అని చెప్పుచున్నది అలాగే విశ్వామిత్ర సంహిత 108 అని చెప్పగా పురుషోత్తమ సంహిత 108 అనియు, భారద్వాజ సంహిత 103 అనియు కపింజల సంహిత 100 అనియు, మార్కండేయ సంహిత 91 అనియు పేర్కొనుచున్నది [80]

కొన్ని సంహితలలో పేర్కొనబడిన సంహితలపేర్లను పరిశీలించినచో సమానార్థకపదములతోను, చిన్నచిన్నమార్పులతోను, సంహితల సంఖ్య పెరిగినట్లు కన్పడుచున్నది ఉదాహరణకు– గరుడసంహిత తార్క్ష్య సంహిత, విహగేంద్ర సంహిత మొదలైనవి

పాంచరాత్రశాస్త్రమున మూలగ్రంథములను సంహితలనియు తంత్రములనియు వ్యవహరించుచున్నట్లు ఈ శాస్త్రగ్రంథ పరిశీలనమున తెలియుచున్నది ఈ శాస్త్రమునకు సంబంధించిన ముద్రితాముద్రిత గ్రంథములను పరిశీలించిన తరువాత సాంప్రదాయికులు తమ తమ నిత్య నైమిత్తిక కామ్య, ప్రయోగ విధులయందు పేర్కొన్నట్లు పాద్మసంహిత నిర్దేశించినట్లు [81] ఈ శాస్త్రమునందలి సంహితల

---

80 A S V PP 244 245

81 శతమేక మథాష్టౌచ పురాణే కణ్వ తుత్తమ ।
నామధేయాని చైతేషాం శ్రూయతాం కథ్యతే మయా ॥
పాద్మంపద్మోద్భవం మాయావైభవం నలకూబరమ్ ।
త్రైలోక్యమోహనం విష్ణుతిలకం పరమాహ్వయమ్ ॥
నారదీయం ధనదీయం వాసిష్ఠం పౌష్కరాహ్వయమ్ ।

సనత్కుమారం సనకం సత్యాఖ్యం విశ్వ సంహితా ॥
అనంతాఖ్యం మహిప్రశ్నం శ్రీప్రశ్నం పురుషోత్తమమ్ ।
మహేంద్ర సంహితా పంచప్రశ్నాఖ్యం తత్త్వసాగరమ్ ॥
వాగీశం సాత్త్వతం చైవ ద్రవిణం శ్రీకరాహ్వయమ్ ।
సంవర్తం విష్ణుసద్భావం సిద్ధాన్తం విష్ణుపూర్వకమ్ ॥
విష్ణుతంత్రం చ కౌమారం తథాఽహిర్బుధ్న్య సంహితా ।
విష్ణువైభవికం సౌరం సౌమ్య మీశ్వర సంహితా ॥
అనంతాఖ్యం భాగవతం జయాఖ్యం మూలసంహితా ।
పుష్టితంత్ర శౌనకీయం మారీచం దక్షసంహితా ॥
ఉపేంద్రం యోగహృదయం హారీతం పారమేశ్వరమ్ ।
ఆత్రేయం మాన్దరం విష్వక్సేన మౌశన సాహ్వయమ్ ॥
వైఖానసం విహగేంద్రం భార్గవం పరపూరుషమ్ ।
యాజ్ఞవల్క్యం గౌతమీయం పౌలస్త్యం శాకలాహ్వయమ్ ॥
జ్ఞానార్ణవం జామదగ్న్య- యామ్యం నారాయణాఖ్యకమ్ ।
పారాశర్యం చ జాబాలం కాపిలం వామనాహ్వయమ్ ॥
జయోత్తరం బార్హస్పత్యం జైమినం సాత్త్వతాహ్వయమ్ ।
కాత్యాయనీయం వాల్మీక మౌపగాయన సంహితా ॥
హైరణ్యగర్భ మాగస్త్యం కాణ్వం బోధాయనాహ్వయమ్ ।
భారద్వాజం నారసింహం గార్గ్యముత్తర పూర్వకమ్ ॥
శాతాతపం చాంగిరసం కాశ్యపం పైంగలాహ్వయమ్ ।
త్రైలోక్యం విజయం యోగం వామపీయం చ వారుణమ్ ॥
కృష్ణం చాప్యథమాగ్నేయం మార్కండేయస్య సంగ్రహః ।
మహాసనత్కుమారాఖ్యం వ్యాసాఖ్యం విష్ణు సంహితా ॥

సంఖ్య 108 అనుట యుక్తియుక్తముగా నున్నదనిపించుచున్నది

### 1 1 5 సంహితా ప్రతిపాద్యము

కర్మబద్ధుడైన జీవుడు సంసారచక్రమున తగుల్కొని "పునరపి జననం పునరపి మరణం" అనునట్లు అనేక జననమరణ పరంపరల యందు మునిగితేలుచు సుఖదుఃఖాత్మకమైన కర్మఫలము ననుభవించుచున్నాడు ఇతడు తిరిగి జననమరణముల నందకుండ శాశ్వతమైన స్థానమును చేరవలెనన్న ఎదియో యొక ఉపాయమును అనుష్ఠింపవలయును సృష్ట్యాదినుండియు మహాతపస్సంపన్నులగు మహర్షులు తమ తమ తపశ్శక్తితో ఈ ఉపాయమునుగూర్చి ఎంతయో ఆలోచనలు సలిపియున్నారు వాటి ఫలములే కర్మ జ్ఞాన భక్తియోగములు

పై మూడు యోగములద్వారా సాక్షాత్తు కర్మబంధము తొలగిపోవుట కష్టతరమైనది అందువలననే అంతకంటెను సులభోపాయము నకై వారుఎన్నియో సంవత్సరములు తపస్సు చేసి భగవదనుగ్రహమును పొందిరి ఈ విషయము శ్రీపాంచరాత్ర సంహితలలోని ఉపోద్ఘాత ప్రకరణములలో ప్రస్తావించబడినది కనుకనే ఈ సంహితలు మొదట జ్ఞానపాదము, యోగపాదము, క్రియాపాదము, చర్యాపాదము

---

మార్కండేయం పారిషదం బ్రహ్మనారద సంజ్ఞితా ।
సంవాదం శుకరుద్రాభ్యాం ముమామాహేశ్వరాహ్వయమ్ ।
దత్తాత్రేయం చ శర్వాఖ్యం వారాహ మిహిరాహ్వయమ్ ।
సఙ్కర్షణాఖ్యం ప్రద్యుమ్నం వామనం కల్కిరాఘవమ్ ।
ప్రాచేతసాఖ్య మిత్యేతే శతమష్టోత్తరం స్మృతమ్ ।
ఏతాని తంత్ర నామాని మయోక్తాని మహామతే ॥

పా స పు 4 98 114

యని నాలుగువిధములుగా విభజింపబడినవి కాని ఈనాడు మనకు దొరుకుచున్న సంహితా గ్రంథములలో ఒకటి రెండిట తప్ప మిగతా వాటియందు క్రియా చర్యాపాదములే కన్పడుచున్నవి స్థూలముగా ఈ నాలుగుపాదములలో ప్రతిపాదింపబడు విశేషములను ఈ క్రింది విధముగా పేర్కొనవచ్చును

ఆగమశాస్త్రములలోని సంహితలన్నియు ప్రధానముగా విగ్రహా రాధనను సాకల్యముగ ప్రతిపాదించుటకు ఏర్పడినవి కనుక విగ్రహా రాధనకు కావలసిన పూర్వాంగములను ఉత్తరాంగములను సమగ్రముగా ప్రతిపాదించుటయే సంహితల ముఖ్యోద్దేశము

వివిధ దేవతామూర్తుల లక్షణములు, ఆయా లక్షణములతోకూడిన విగ్రహనిర్మాణము, దానికవసరమగు శిలాదారులోహములు, వాటిని సంగ్రహించు పద్ధతి, ఈవిగ్రహములను ప్రతిష్ఠించి నిత్యనైమిత్తిక కామ్యోత్సవములు జరుపుటకు ప్రధాన కేంద్రములగు దేవాలయములు దేవాలయ నిర్మాణమునకు కావలసిన ప్రణాళిక, ద్రవ్యములు, అనేక విధములైన విమానములు, వాటి నిర్మాణపద్ధతి, మొదలగు అంశములు స్థూలముగా పాంచరాత్రసంహితలలో ప్రతిపాదించబడుచున్నవి

### 1 1 5 1 దేవాలయములు - మూడుదశలు

దేవాలయవ్యవస్థను ఆగమశాస్త్రజ్ఞులు మూడు దశలుగా వర్గీకరించిరి కర్షణము నుండి ప్రతిష్ఠవరకు జరుగు క్రియాకలాపము అందులో ప్రథమదశగా పేర్కొనబడుచున్నది దేవాలయ ప్రతిష్ఠ, విగ్రహప్రతిష్ఠ మొదలగునవి పూర్తి అయినప్పటినుండి అందు జరుగు నిత్యనైమిత్తిక కామ్యోత్సవముల నిర్వహణకు సంబంధించిన క్రియా కలాపము రెండవదశ ఇక ఆయా కర్మలాచరించునపుడు ఆకస్మికముగా సంభవించు లోపములను సవరించుటకు చేయు ప్రాయశ్చిత్తముల స్వరూపము మూడవదశగా గుర్తించబడుచున్నది అందువలననే

ఆగమ శాస్త్రజ్ఞుల పరిభాషలో ఈమూడుదశలు ఈక్రింది విధముగా పేర్కొనబడుచున్నవి

" కర్షణాది ప్రతిష్ఠాంతం ప్రతిష్ఠాద్యుత్సవాంతం ఉత్సవాది ప్రాయశ్చిత్తాంతమ్"

ఇట్లే దేవాలయము నిర్మించుటకు ముందు కావలసిన వైదిక లౌకిక కర్మలను దేవాలయ నిర్మాణమైన పిదప జరుగు ఉత్సవాదులను ఆయా కర్మల యందలి లోపములను పూరించు ప్రాయశ్చిత్తాదులను ప్రధానముగా పాంచరాత్ర సంహిత ప్రతిపాదించుచున్నది ఈ అంశములన్నింటిని పాంచరాత్రసంహితలలోని క్రియా, చర్యా పాదములలో మనము తెలుసుకొనవచ్చును

ఈ క్రియా చర్యాపాదములేకాక కొన్ని సంహితలలో జ్ఞానయోగ పాదములుకూడా ఉన్నవి జ్ఞానపాదమున ప్రపంచసృష్టి జీవుడు, సంసారము, మోక్షమార్గము, వివరించబడినది యోగపాదమున జీవుని మానసికప్రవృత్తిని, తద్ద్వారా శారీరకక్లేశములను క్రమబద్ధమొనర్చు టకు కావలసిన సాధనభాగము ఉపదేశించబడినది

మొత్తము పైన సంసారబద్ధుడైన జీవుడు సాధనతో ఇంద్రియ మనోనిగ్రహమును సంపాదించి, భగవద్భక్తితో అర్చామూర్తిని అనేక విధముల ఆరాధించి మోక్షము బడయుటకు కావలసిన మార్గమును ఉప దేశించుట పాంచరాత్ర సంహితలలోని ప్రధాన ప్రతిపాద్యముగా భావింపవచ్చును

1 1 6 సంహితా విభాగము

పాంచరాత్ర సాహిత్యము ఉపదేశ పరంపర ననుసరించి 1 దివ్యము 2 మునిభాషితము 3 మానుషమని మూడు విధములుగా విభజింపబడినది

1161 దివ్యము

భగవంతుడగు వాసుదేవునిచే స్వయముగా బ్రహ్మరుద్రాదుల కుపదేశించబడి దివ్యలోకములో ప్రవర్తింపజేసిన శాస్త్రము దివ్యము ఉదాహరణకు— 1 సాత్త్వత - పౌష్కర - జయాఖ్య సంహితలు ఈవిషయమే పారమేశ్వర సంహితయందు కూడ చెప్పబడినది 82

1162 మునిభాషితము

బ్రహ్మ రుద్రాది దేవతలచేత, తపోధనులగు మహర్షులచేత స్వయముగా నిర్మింపబడిన శాస్త్రము మునిభాషితము ఉదాహరణకు- ఈశ్వర, పారమేశ్వర, భారద్వాజాది సంహితలు ఈ విభాగములోనికి రాగలవు 83

1163 మానుషము

కేవలము మానవులచే ఆయా సంప్రదాయానుగుణముగ చెప్పబడిన శాస్త్రము పౌరుషము, లేక మానుషశాస్త్రమనబడును 84 మరియు మనుష్య నిర్మితములైన గ్రంథములు మానుషములు ఉదాహరణకు— క్రియాకైరవ చంద్రిక, మహోత్సవవిధి మొ॥ ప్రయోగ గ్రంథములు

---

82 వాసుదేవేన యత్ప్రోక్తం శాస్త్రం భగవతా స్వయమ్।
అనుష్టుప్ ఛన్దోబద్ధేన సమాస వ్యాస భేదతః ॥
తథైవ బ్రహ్మరుద్రేంద్ర ప్రముఖైశ్చ ప్రవర్తితమ్।
లోకేష్వపి చ దివ్యేషు తద్దివ్యం విద్ధిసత్తమ ॥
పార సం 10 336_337

83 బ్రహ్మరుద్రముఖైర్దేవై ఋషిభిశ్చ తపోధనైః।
స్వయం ప్రణీతం యచ్ఛాస్త్రం తద్విద్ధిమునిభాషితమ్ ॥
పార సం 1 17

84 పార సం 1 20

సంహితావ్యాఖ్యానములు ఈ విభాగమున చేరును కాని ఈశ్వర సంహితలో పాంచరాత్ర సాహాత్మ్యము దివ్యమని, మునిభాషితమని రెండు విధములుగా విభజింపబడినది 85

1 1 6 4 సాత్త్వికాదిభేదము

పై చెప్పిన విభాగము గాక పాంచరాత్ర సంహితలకు ఇంకొక రకమైన విభాగము కూడ కలదు. దాని ప్రకారము సంహితలు సాత్త్వికములు, రాజసములు, తామసములని మూడు విధములుగా చెప్పబడుచున్నవి శ్రీమన్నారాయణుని నుండి గ్రహించిన శాస్త్రము నట్లే స్వకీయరచనలో ఉపయోగించినచో దానిని సాత్త్వికమని యందురు శ్రీమన్నారాయణుడుపదేశించిన దానిలో కొంతవిషయమును సంక్షేపముగా స్వకీయ భావనలతో బ్రహ్మాదులచేగాని, మహర్షులచేగాని తిరిగి చెప్పబడినచో అది రాజసము కేవలము తమ భావనాబలముచే చెప్పబడిన శాస్త్రము తామసము.86

1 సాత్త్వికములు – ఈశ్వర– భారద్వాజ సామంతవ –పారమేశ్వర– వైహాయస – చిత్రశిఖండి – జయోత్తరాది సంహితలు

85 తద్దైవ బ్రహ్మరుద్రేంద్ర ప్రముఖైశ్చ ప్రవర్తితమ్
లోకేష్వం చ దివ్యేమ తద్దివ్యం మునిభక్తమాః ।
బ్రహ్మరుద్రముఖైర్దేవైః ఋషిభిశ్చ తపోధనైః ।
స్వయం ప్రణీతం యచ్ఛాస్త్రం తజ్ఞేయం మునిభాషితమ్ ॥
ఈ సం I 55_58

86 Raghunadhacharya S B Pañcarātra prasastyam, Sovenir, All India Veda Vedanta Āgama Literary Exhibition, Tirumala, 1972 p II

2 రాజసములు – సనత్కుమార పద్మోద్భవ – శాతాతప–శివోద్రివిణ మాయా వైభవిక సంహితలు

3 తామసములు – శుకప్రశ్న–తత్త్వసాగర సంహితలు [87]

ఇవిగాక ‘రత్నత్రయి’ యను ప్రసిద్ధిగల మూడుసంహితలు ఈశాస్త్రమున కలవు సాత్త్వత పౌష్కర జయాఖ్య సంహితలకు “రత్నత్రయి”యని పేరుకలదని ఇంతకుముందు ప్రకరణములో పేర్కొంటిని సంప్రదాయపరముగా చూచినట్లైతే ఈ మూడు సంహితలు చాల పురాతనమైనవి అందుకే ఇవి “దివ్య” వర్గములో చేర్పబడినవి వీటిని ఆధారముగా చేసుకొని ఈశ్వర-పారమేశ్వర-పాద్మసంహితలేర్పడినవి

| రత్నత్రయీ ప్రస్థానం | | |
|---|---|---|
| సాత్త్వత | పౌష్కర | జయాఖ్య |
| ఈశ్వర | పారమేశ్వర | పాద్మ |

ఈ విధముగా పాంచరాత్ర సంహితలను అనేకవర్గములుగా విభజించుట మనకు సంహితలలో కనబడుచున్నది

87 రక్షాగ్రంథాః-సంపాదకులు శ్రీఉత్తమూర్ వీరరాఘవాచార్యులు మద్రాసు పు 309 310

# 2 ద్వితీయాధ్యాయము

## 2 1 పాద్మ సంహిత

సాత్త్వత-పౌష్కర-జయాఖ్య సంహితలకు పాంచరాత్ర శాస్త్రమున రత్నత్రయమని పేరు   ఈమూడు సంహితల సారమే తిరిగి ఈశ్వర-పారమేశ్వర-పాద్మ సంహితలుగ విర్పడినవి రత్నత్రియమునందు చివరిదైన జయాఖ్య సంహిత ప్రతిపాదించిన అర్థమునే సంగ్రహముగ పాద్మసంహిత నిరూపించినది [2] పద్ముడను మహరి సంవర్త మహర్షికి ఉపదేశించుటచే దీనికి పాద్మ సంహిత అను పేరేర్పడినది [3]

కర్షణాది-ప్రతిష్ఠాంత-క్రియాకలాపము,   ఉత్సవాది-ప్రాయ

---

1 సాత్వతం పౌష్కరం చైవ జయాఖ్యం తంత్రముత్తమమ్।
రత్నత్రయ మితిఖ్యాతం తద్విశేష ఇహోచ్యతే॥
జ సం 1 2 (అధికపాఠః)

2 జయాఖ్యస్యాస్య తంత్రస్య వ్యాఖ్యానం పాద్మముచ్యతే।
జ సం 1 8, (అధికపాఠః)

3 యస్మాత్పద్మోపదిష్టేయం తస్మాత్సా పాద్మసంహితా పా సం 1 ౹౹

శృత్యాంత చర్యాభాగము ఈసంహితలో సాంగోపాంగముగ నిరూపించ బడినది ఉదాహరణ యోగ్యమగు ఒక పాంచరాత్ర సంహితకు ఉండ వలసిన లక్షణములన్నియు సమగ్రముగ ప్రతిపాదించ బడియుండుట వలన పాద్మసంహితకు పాంచరాత్ర వాఙ్మయమున సమున్నతస్థానము లభించినది 4

పాద్మసంహితలో జ్ఞానపాదము, యోగపాదము, క్రియాపాదము చర్యాపాదము అను నాలుగు పాదములు పూర్తిగా దొరకుచున్నవి ఇందు జ్ఞానపాదమున విజ్ఞానశబ్దార్థము, సృష్టి, ముక్తి, బ్రహ్మ సంసారహేతువు, గుణత్రయము, సాయుజ్యాది భేదము, లోకస్వరూపము మొదలగు అంశములు నిరూపించబడినవి యోగపాదమున యోగాంగముల నిరూపణము, క్రియాపాదమున గ్రామ నిర్మాణము, దేవాలయ నిర్మాణము, ఆలయభేదములు, ప్రతిష్ఠ, చర్యాపాదమున నిత్యనైమిత్తిక కామ్యోత్సవములు ప్రాయశ్చిత్తములు, సమగ్రముగా నిరూపించబడుట వలన పాంచరాత్ర సంహితా వాఙ్మయమునందు ఈ సంహితకొక విలక్షణ స్థానము లభించినది

### 2.1.1 పాద్మసంహితా స్వరూపము

పాంచరాత్ర శాస్త్రమున గల సంహితలన్నింటిలో పాద్మసంహిత

---

4 This Samhita, which is based on the Jayākhya is intended to be used in the temple at kañci yet it has been more popular than other texts by reason of giving compete information on all aspects of Āgama This is therefore adapted as the standard text where ever the Pañcaratra more Prevails A.S,V P 287

కొక ప్రత్యేక స్థానము కలదు ఈ సంహితలోని ఉపోద్ఘాత ప్రకరణమును బట్టి కపిలుని శిష్యుడగు పద్మడను మహర్షి సంవర్తుడను ఋషి వరేణ్యునకు ఈ శాస్త్రమునుపదేశించినట్లును పద్మునిచే ఉపదేశింపబడుట వలన 'పాద్మ' మని పేరు ఏర్పడినట్లును ఇంతకు పూర్వమే చెప్పియున్నాను "రత్నత్రయము" అని ప్రసిద్ధి నందిన సంహితలలో జయాఖ్య సంహిత ప్రతిపాదించు విషయమునే పాద్మసంహిత ప్రతిపాదించుచున్నట్లు తెలియు చున్నది

మంత్ర-ఆగమ-తంత్ర తంత్రాంతర సిద్ధాంతములలో సర్వోత్కృష్టమగు మంత్ర సిద్ధాంతమును ఈసంహిత అనుసరించుచున్నదని పండితుల అభిప్రాయము సిద్ధాంత సాంకర్యముజరుగ కూడదను వారు కూడపూర్వ పూర్వసిద్ధాంతము ఉత్తరోత్తర సిద్ధాంతముల ననుసరించు స్థలముల యందు ప్రవర్తించ వచ్చునని నియమించిరి కనుకమంత్ర సిద్ధాంతమును ప్రతిపాదించు పాద్మ సంహితకు ఇతర సిద్ధాంతములననుసరించు స్థలములందు కూడా ప్రవేశమున్నది కాన దీనికి ప్రాధాన్యము లభించినది

2 : 2 పాద్మ సంహితా విభాగము :

జ్ఞాన యోగాది పాదచతుష్టయమును సాంగోపాంగముగ ప్రతిపాదించిన పాంచరాత్ర సంహితలలో పాద్మసంహిత ప్రథమోదాహరణముగా నిలబడుచున్నది పాద్మ సంహితను ప్రథమోదాహరణమని ఎందుకు అనవలసి వచ్చెనో ఈప్రకరణమున సమగ్రముగా పరిశీలింతము

ఇంతకు పూర్వమే చెప్పినట్లు ఆగమశాస్త్రముల ప్రధానలక్ష్యము నిరంతర భగవదారాధన అది వ్యష్టి, సమష్టి రూపము వ్యష్టి విధానమనిన వైయక్తికముగా ఆచరించు గృహారాధన సమష్టి విధానమనగా

లోకక్షేమము రాజక్షేమము రాష్ట్రక్షేమము సమాజ కళ్యాణముల కొరకు ఉద్దేశింపబడి, గ్రామ నిర్మాణమునకుముందే దేవాలయనిర్మాణము చేసి,అందు శాస్త్రలక్షణ లక్షితములగు ఇష్టదేవతామూర్తుల ప్రతిష్ఠించి, నిత్య-నైమిత్తిక-కామ్యోత్సవాదులద్వారా భగవదారాధన చేయుట

అందువలన "కర్షణాది ప్రతిష్ఠాంతం ప్రతిష్ఠాద్యుత్సవాంతమ్ ఉత్సవాదిప్రాయశ్చిత్తాంతమ్" ఒరుగవలసిన వైదిక కర్మలను లౌకిక కర్మలను, క్రియాచర్యా పాదములను పేర్లతో సంహితలు ప్రతిపాదించు చున్నవి అంతే కాక ప్రపంచసృష్టి మోక్షము, భూరాదిలోకములు, అష్టాంగయోగములు ప్రాణాయామము మొదలగు విశిష్ట విషయములను ప్రతిపాదించు జ్ఞానయోగపాదములు కూడా ఈ సంహితలో కలవు మొత్తము ఇట్లు జ్ఞాన మార్గము, యోగ మార్గము కూడ ఆరాధనకు అంగములుగా ఈసంహితలో ప్రతిపాదించబడినవి కనుక ఈసంహితను జ్ఞానపాదము, యోగపాదము క్రియాపాదము, చర్యాపాదము అను పేర్లతో నాల్గు భాగములుగా మహర్షులు విభజించిరి ఈ నాల్గుపాదములలోను ప్రతిపాదించ బడిన విభిన్నాంశములను గూర్చి మున్ముందు (1.4) పాద్మ సంహితా ప్రతిపాద్యమను ప్రకరణమున తెలుసుకొందము

1.3 పాద్మసంహితా కాలము

ఏకాయన వేదమును ఆధారముగా చేసుకొని చతుర్వేదములును, తర్వాత పాంచరాత్రాగమ శాస్త్రమును అభివృద్ధి చెందినవని మునుపటి ప్రకరణములో చర్చించియున్నాము అనగా ఆగమములకు, వేదముల కంటే ముందే ఈ ఏకాయన మనుగడ యున్నట్లు తెలియుచున్నది వేదములందును ఉపనిషత్తులందును ఇతిహాసము లందును పురాణములందును ఈ "ఏకాయన శ్రుతి" ప్రశంసింప బడినది

ఈ అంశమును వెనుకటి ప్రకరణములో చర్చించియున్నాను విష్ణువు నుండి ఈ పాంచరాత్రశాస్త్రమును నారదుడు ఉపదేశమునంది తరువాత ఋషులకుపదేశించినట్లు మహాభారతము ద్వారా తెలియుచున్నది[5] దీనినిబట్టి మహాభారత కాలము తర్వాతనే ఈ పాంచరాత్రశాస్త్రము అభివృద్ధి చెందినదని చెప్పవచ్చును కావున "ఏకాయనవేద"ప్రశంస వేదములందు, రామాయణ - మహాభారతములందు ఉండుటచే వీటి తర్వాత కాలమునందు పాంచరాత్ర సంహితా వాఙ్మయము అభివృద్ధి చెందినదనుటకు వీలు కలుగుచున్నది

లౌకిక సాహిత్యమునందు మొదట గద్యము తరువాత శ్లోకము అభివృద్ధి చెందినట్లున్నది వేదాంగ సాహిత్యముకూడ దాదాపు గద్య రూపమే తరువాతనే మహాభారతము, రామాయణము పురాణములు, ఆగమములు, మరియు ఇతర గ్రంథములు శ్లోకరూపమున వ్రాయ బడినవి క్రీ పూ 1వ శతాబ్దము నుండియే శ్లోకరూప సాహిత్యము అభివృద్ధి చెందినట్లు విమర్శకులు అభిప్రాయపడుచున్నారు

తర్వాత జయాఖ్యసంహితను ఆధారముగా చేసుకొని అభివృద్ధి చెందినదే ఈ పాద్మసంహిత పాంచరాత్రాగమ శాస్త్రములో కొన్ని సంహితలలో మాత్రమే నాలుగు పాదములున్నవి జయార్థ ప్రతి పాదకమగు పాద్మసంహిత జ్ఞాన, యోగ, క్రియ, చర్య అను నాలుగు పాదములు కల్గియున్నది బ్రహ్మాండ సంహితలోకూడా నాలుగు పాదములు కలవు సనత్కుమార సంహితలో నాలుగు పాదములున్నవి

---

5 ఇదం మహోపనిషదం చతుర్వేద సమన్వితమ్ ।
సాంఖ్యయోగకృతం తేన పంచరాత్రాను శబ్దితమ్ ॥
నారాయణ ముఖోద్గీతం నారదోఽశ్రావయత్పురా ।
మ భా శాంతి 12. 326 100-101

కాని అవి బ్రహ్మ, శివ ఇంద్ర, ఋషి రాత్రములని ఎలువబడుచున్నవి హయశీర్షసంహితలో ఆది సంకర్షణలింగ, సౌరయను నాలుగు పాదములు కలవు [6]

పాంచరాత్రసంహితలయందు రత్నత్రయ'మనబడు సాత్త్వత-పౌష్కర - జయాఖ్య సంహితలు మొట్టమొదట ఉద్భవించినవి వీటిని ఆధారముగా చేసుకొని ఈశ్వర - పారమేశ్వర - పాద్మసంహితలు ఏర్పడినవి కావున మొదట జయాఖ్యసంహితా కాలము నిర్ణయించి తరువాత "పాద్మ" సంహితాకాలమును నిర్ణయించుట యుక్తము

జయాఖ్య సంహితా కాలమును నిర్ణయించునపుడు దానిస్వరూప స్వభావములను మనము తప్పక దృష్టియందుంచు కొనవలయును

ఈ సంహితకూడ ఇతర సంహితలవలె వాకోవాక్యరూపమున నున్నది. వాకోవాక్యమనగా పరస్పరసంభాషణము ఇందు మొదట సంవర్తుడను మహర్షి తండ్రి ఔర్వునితోను తరువాత నారదుడు శ్రీమహావిష్ణువుతోను, అపైన శాండిల్యుడు ఇతర మహర్షులతోను జరిపిన సంభాషణలే జయాఖ్య సంహితగా రూపొందినవి [7] ఈ వాకోవాక్యపద్ధతి పురాణములందును కలదు కానీ పౌరాణిక సంభాషణలకు జయాఖ్యసంహితలోని సంభాషణలకును ఎటువంటి పోలికలేదు

బౌద్ధసంగీతుల (సమావేశము) యందు బుద్ధుడు ఎన్నో ధర్మోపన్యాసములను చేసెను ఉపన్యాసమధ్యమున సభ్యులడిగిన చిన్న చిన్న సందేహములకు అతడు సమాధానముల నిచ్చెను కానీ బౌద్ధ సంగీతులలోని సంభాషణలకు జయాఖ్యసంహితలోని సంభాషణలకు

---

6 A S V P 246
7 జ సం పు 1

సంబంధములేదు 8

తంత్రములలో శివపార్వతుల సంభాషణలకు జయాఖ్యసంహిత లోని సంభాషణలకు పోల్చుపోలికలు కనబడుచున్నవి కానీ తంత్రముల లోని సంభాషణల పూర్వావస్థ జయాఖ్యసంహితలో కనబడుచున్నది కనుక జయాఖ్యసంహితలలోనిసంభాషణలకు పురాణములలోనిసంభాషణల కంటే తంత్రములలోని సంభాషణలతో సన్నిహితసంబంధము కనపడు చుండుటచే పురాణయుగమునకు తంత్రయుగమునకు మధ్య జయాఖ్య సంహిత ఏర్పడి యుండవచ్చునని ఊహించుటకు అవకాశము కలుగు చున్నది తంత్ర వాఙ్మయము 7వ శతాబ్దమున అభివృద్ధి చెందిన దగుటచే జయాఖ్యసంహిత 7వ శతాబ్దమునకు ముందే ఏర్పడియుండు ననుటకు వీలగుచున్నది

జయాఖ్య సంహితలో తాంత్రిక పద్ధతులు చాలా అభివృద్ధి చెందిన దశ కనబడుచున్నది కనుక క్రీ శ 2వ శతాబ్దమునకు చెందిన "ఆర్య మంజు శ్రీమూలకల్ప"మున కంటె ఇది తరువాత ఏర్పడియుండ వచ్చును అట్లే క్రీ శ 3వ శతాబ్దమునకుచెందిన "గుహ్యసమాజ"మను తాంత్రికగ్రంథమున ప్రారంభావస్థలో కనబడుచున్న మండలప్రస్తారము షట్కర్మ సాధనము 9 జయాఖ్య సంహితలో చాలా అభివృద్ధి చెందినట్లు

---

8 J S Foreword, P 26

9 The mudras, mandalas and the tantric rites and practices quite a large number of them–are to be found in it The six cruel rites, which may be considered as the special monoploy of the later tantrics are all to be found there There are santika rites, paustika rites, vidvesana, marana uccatana stambhana and accurate direction for performing them and oblaining success from them are carefully started

J S Foreword p 27 38

కనబడుచున్నది అంటె క్రీ శ మూడవ శతాబ్దము తరువాతనే ఈ సంహిత ఏర్పడినట్లు తెలుసుకొనవచ్చును

క్రీ శ ఏడవశతాబ్దమునకు సంబంధించిన బౌద్ధ తంత్రగ్రంథము "భూతడామర తంత్రము"న కంటె జయాఖ్య సంహిత ప్రాచీనమైనది 6వ శతాబ్దమున ప్రవేశపెట్టబడిన దీనారములు అమరకోశములో పేర్కొనబడినవి జయాఖ్య సంహిత అంతకంటె ముందే ఎర్పడి యుండుననుకొనుటకు అవకాశమున్నది

ప్రాచీనశాసనాధారముల పరిశీలించినను క్రీ శ 414 సంవత్సరమునకు సంబంధించిన "బిల్సాద్" శాసనమునకు ముందుగాని క్రీ శ 500 సంవత్సరమునకు చెందిన "తోర్మాన" శాసనమునకు తరువాతగాని జయాఖ్యసంహిత ఎర్పడియుండుటకు వీలులేదు కనుక ఈ అంశముల నన్నింటిని దృష్టిలోనిడుకొని జయాఖ్య సంహిత క్రీ శ 450 సంవత్సరమున ఏర్పడియుండునని నిర్ణయించుట సత్యదూరము కాదనిపించుచున్నది

జయాఖ్య సంహిత ప్రతిపాదించిన అంశములసారమునే పాద్మ సంహిత ప్రతిపాదించు చున్నదను సంప్రదాయము ననుసరించియు క్రీ శ 5వ శతాబ్దము తరువాతనే పాద్మసంహిత ఏర్పడియుండుననుట కుదురుచున్నది డా॥ ఎ ఎ అప్టె శాసనముల ననుసరించి క్రీ పూ రెండవ శతాబ్దము నుండి క్రీ శ మూడవ శతాబ్దము మధ్య కాలము వరకు పాంచరాత్ర వాఙ్మయము అభివృద్ధి చెందినదని చెప్పెను [10] ప్రొఫెసర్ హెచ్ డి స్మిత్ (prof H D Smith)కూడ పాంచరాత్రాగమ గ్రంథములు క్రీ॰శ 450 వ సంవత్సరమునకు ముందు అభివృద్ధి

---

10 Apte, P P Pañcaratra name and origin pp 101 102

చెందలేదని చెప్పుచున్నారు[11] ప్రొఫెసర్ వి వరదాచారిగారు ఆగమ శాస్త్రములు ఉత్తర భారతదేశమున ఉత్పన్నమై దక్షిణభారతదేశమున వ్యాపించి అభివృద్ధి చెందినవని చెప్పుచున్నారు వారి అభిప్రాయము ప్రకారము ముఖ్యమైన పాంచరాత్ర సంహితలు పౌష్కర-జయాఖ్య-సాత్త్వత సంహితలు, ఈశ్వర, పరమ, సనత్కుమార అహిర్బుధ్న్య సంహితలు క్రీ శ 8 వ శతాబ్దమునకు ముందే ఏర్పడినవి ఎందువల్లనంటే క్రీ శ 9 వ శతాబ్దమునకు చెందిన ఉత్పలుడు, 10వ శతాబ్దమునకు చెందిన శ్రీయామునాచార్యులు,తమరచనలలో పాంచరాత్ర సంహితలు ప్రతి పాదించిన సిద్ధాంతములను పేర్కొనిరి కనుక క్రీ శ 8వ శతాబ్దమునకు ముందే పాంచరాత్ర సంహితలు అభివృద్ధి చెందినవను విషయమున సందేహము లేదు

జయాఖ్య సంహిత క్రీ శ 450 ప్రాంతములో ఏర్పడి యుండుటచే అది ప్రతిపాదించిన తత్త్వమును బోధించు పాద్మసంహిత క్రీ శ 600 సంవత్సరముల నాటికే రూపొంది యుండునవుటకు అవకాశ మేర్పడు చున్నది

2 1 4 పాద్మసంహితా ప్రతిపాద్యము

పాంచరాత్ర శాస్త్రము సందలి సంహిత లన్నింటి యందును పాద్మ సంహితకు ఒకప్రత్యేకస్థానము కలదని నిరూపించబడినది ఉదాహరణార్థమగు ఒక సమగ్ర సంహితా స్వరూపమును మనము ఈ సంహితలో చూడుచున్నాము ఇంతకు పూర్వము చెప్పినట్లు ఈ సంహిత నాలుగు భాగములుగా నున్నది. 1 జ్ఞానపాదము

---

11 Smith H D Three Gems of Pañcaratra canon-An Appraisal, p 2

2 యోగపాదము 3 క్రియాపాదము 4 చర్యాపాదము అని ఆభాగముల పేర్లు ఈ నాలుగు పాదములలోని ప్రతిపాద్యాంశములను క్రమముగా ఇక్కడ సమీక్షింతము

2 ! 4 1 జ్ఞానపాదము .

పాద్మసంహితలోని మొదటిపాదము జ్ఞాన పాదము ఇందు 1? అధ్యాయములు కలవు ఈ అధ్యాయములందు క్రమముగా శ్రీమన్నారాయణుడు బ్రహ్మకు పాంచరాత్రశాస్త్రమును ఉపదేశించుట, పాంచరాత్ర శబ్దనిర్వచనము, తంత్రచాతుర్విధ్యము సిద్ధాంత భేద నిరూపణము, జ్ఞాన, యోగ, క్రియా, చర్యా పాదక్రమనిరూపణము విజ్ఞాన శబ్దార్థము, సృష్టివిచారము, సృష్టిస్థితి, సంహారస్వరూపము సంసారి స్వరూపము, ముక్త స్వరూపము, ముక్తునకుపరమపురుషునకు గల భేదము, బంధహేతువులు ప్రకృతి పురుషుల సంయోగమునకు హేతువు, భగవదనుగ్రహమున ప్రకృతిలో నిరోధము, బ్రహ్మ లక్షణము, భగవంతుని విశ్వవ్యాప్తి, ప్రకృతి వికృతి నిరూపణము, బ్రహ్మప్రాప్తి సాధన జ్ఞానోత్పత్తి, సంసార హేతు నిరూపణము, చేతనా చేతనములకు అభిన్నకారణత్వము, గుణత్రయము వలననే ఉత్తమ, మధ్యమ అధమభావోత్పత్తి ఆహారత్రైవిధ్యము, సాత్త్వికాది గుణములు సత్త్వజ్ఞానాదులు, రాజసకుని గుణములగు అహంకారాదులు, తామసకుని గుణములగు లోభాదులు, త్రివిధములైన వాచికాది తపస్సులు, చతుర్ముఖుని ఆయుః పరిమాణము, అణిమాద్యైశ్వర్య నిరూపణము, సాయుజ్యాది ముక్తి త్రైవిధ్యము జంబూద్వీపాది ప్రమాణ వర్ణనము, భారత వర్ష వర్ణనము, పుష్కరద్వీప వర్ణనము అతలాదిలోక వర్ణనము, భువరాది లోక స్వరూప నిరూపణము, నాలుగు వ్యూహ లోకములు, వైకుంఠ

లోకవర్ణనము మొదలైన ముఖ్యాంశములు జ్ఞానపాదమునగల 12 అధ్యాయములలో ప్రతిపాదించ బడినవి

2.1 4 2 యోగపాదము

పాద్మ సంహితలోని రెండవ పాదము యోగపాదము ఇందు అయిదు అధ్యాయములు కలవు మోక్షసాధనమగు యోగము, యోగ ద్వైవిధ్యము, యోగముద్వారా మోక్షప్రాప్తి, యోగాంగములు, నాడీ శుద్ధి, ప్రాణాయామ లక్షణము, ప్రాణాయామ ఫలము, వాయుజయము అరిష్ట నిరూపణము, ప్రత్యాహార స్వరూపము, పద్దెనిమిది మర్మస్థానములు, ధారణా లక్షణము, శరీరములోని పంచభూత స్థాన విభాగము, ధ్యాన లక్షణము, ధ్యాన ప్రయోజనము, సమాధి, పునరావృత్తి రహితమైన బ్రహ్మప్రాప్తి మొదలగు ప్రధానాంశములు ఈ పాదము నందలి ఐదు అధ్యాయములలో నిరూపించ బడినవి

2 1 4 3 క్రియాపాదము ,

ఈ సంహితలోని మూడవ పాదము క్రియాపాదము ఇందు 32 అధ్యాయములు కలవు ఆగమ సంప్రదాయములో చెప్పబడు కర్షణాది ప్రతిష్ఠాంత క్రియాకలాపము ఈ క్రియాపాదమున సమగ్రముగ వివరించబడుచున్నది జ్ఞానము ద్వారా యోగము ద్వారా, భగవంతుని పొందలేని వారికి ఆరాధనమను సులభోపాయము ఈ పాదమున బోధింప బడినది ఆరాధనమునకు ఆలయము కావలయును, కనుక ఆలయము దాని అంగములు ఈ పాదమున విపులముగా నిరూపించబడినవి

ఈ నాటి వైజ్ఞానికులకు కూడ ఆశ్చర్యమును కలిగించు తీరున ఈ పాదమున భూపరీక్షావిధి నిరూపించ బడినది సుపద్మ, భద్రిక, పూర్ణ

దూ్రమ అనిభూమి నాలుగు విధములుగా విభజింపబడినది గ్రామ లక్షణము[1] దండక 2 స్వస్తిక3 ప్రస్తర 4 ప్రకీర్ణక 5 నంద్యావర్త 6 పతాక 7 పద్మ 8 శ్రీవత్సితమను పేర్లతో గ్రామములు ఎనిమిది విధములుగ విభజింపబడినవి

అటు తరువాత మందిర నిర్మాణారంభమున కర్షణవిధి,కర్షణాంగ ములు, బాలాలయ నిర్మాణము, బాల బింబ నిర్మాణము ప్రతిపాదించ బడినవి శంకుస్థాపనము, ఇష్టకా లక్షణము, ప్రథమేష్టకావిధి, గర్భన్యా సవిధి, అధిష్ఠానవిధి వివరించ బడినవి దేవాలయముపై ఉన్నతముగా కనబడు కట్టడమును విమాన మందురు ఈ పాదమున 50 విమాన ప్రభేదములు వర్ణించబడినవి తర్వాత మూర్ధేష్టకావిధి, పరివార దేవతా కల్పనము, శిలాదారు సంగ్రహవిధి ధ్రువబేర ప్రమాణవిధి శూలస్థా పన విధి, దేవతా వర్ణవిధి స్థిత్యాది ఆసనవిధి, విశ్వరూపాదిలక్షణము మత్స్యాదిమూర్తిలక్షణము, లోహప్రతిమా నిర్మాణవిధి, ప్రతిమా మానవిధి, బింబ లక్షణము, పరివారవిధి, ఆచార్య లక్షణము ప్రతిష్ఠోప కరణములు, జలాధివాసవిధి, శయనాధివాసవిధి, ప్రతిష్ఠావిధి, దశావతార ప్రతిష్ఠావిధి,శ్రీయాది పాణిగ్రహణ విధి,ప్రభాది ప్రతిష్ఠావిధి గృహార్చావిధి మొదలగునవి ఈ పాదములో ముఖ్యాంశములు

2 1 4 4 చర్యాపాదము

పాద్మసంహితలోని నాల్గవ పాదము చర్యాపాదము ఇందు 33 అధ్యాయములు కలవు భగవదారాధనమునకు ఎవరు అధికారులో విచారించి ముఖ్యకల్పాధికారులుఅనుకల్పాదికారులుఅను రెండు విధములు చెప్పబడినవి బ్రాహ్మణ, క్షత్రియ,వైశ్య శూద్రుల గుణప్రాధాన్యమును బ్రహ్మచర్య, గృహస్థ వానప్రస్థ సన్న్యాసాశ్రమములనుఅనులోమ జా తులనుగూర్చి వివరించబడినది తర్వాత చక్రాబ్జ మండలదీక్షావిధి, వివిధ

్ఞన విశేషములు, షడాసనములతో భగవదారాధనము, నిత్యోత్సవ
ధి, బలిదానప్రకారము ఉత్తమ, మధ్యమ, అధమ, స్నపనభేదము
వర్ణించబడినది

అటుపైన ఉత్సవశబ్దార్థమును వివరించి సాంగముగమహోత్సవ
ధి నిరూపించబడినది మహోత్సవమునకు సంబంధించిన ధ్వజారోహ
ము వివంకురార్పణము, స్నపనము కళ్యాణారాధనము, ప్రతిపాదించ
డినది భగవదర్శనమునందు యోగ్యాయోగ్యములైన ఫలపుష్పాదు
ము గూర్చి చెప్పబడినవి అభిగమనము, ఉపాదానము, ఇజ్య,
స్వాధ్యాయము, యోగము, యను పంచకాల విధులు తెలియజేయ
డినవి

శ్రీరామజయంతి, శ్రీకృష్ణజయంతి, పవిత్రోత్సవము మొదలగు
ఉత్సవములు, వరాహవ్రతము మొదలగు వ్రతములు ఉపదేశించ
డినవి జీర్ణోద్ధారవిధి, అనేక ప్రాయశ్చిత్తములు, ముద్రావిధి,
మంత్రోద్ధారవిధి, సవిస్తరముగా ప్రతిపాదించబడినవి

ఇట్లు 82 అధ్యాయములు కల పాద్మసంహితలోని జ్ఞాన, యోగ,
క్రియా, చర్యాపాదములలో గ్రామనిర్మాణము నుండి దేవాలయనిర్మా
ణము, విగ్రహ నిర్మాణము, ప్రతిష్ఠ నిత్య, నైమిత్తిక, కామ్యోత్స
వములు, ప్రాయశ్చిత్తములవరకు ప్రతిచిన్న విషయము విశదపరచ
బడినది

2 2 యోగపాదము

ఇంతకుపూర్వము చెప్పినట్లు ఆగమశాస్త్రములోనిసంహితలన్నింటి
లోను జ్ఞానము, యోగము, దేవాలయ నిర్మాణము, విగ్రహనిర్మాణము,
ప్రతిష్ఠ, నిత్యనైమిత్తిక, కామ్యోత్సవములు ప్రాయశ్చిత్తములు
మొదలగు విషయములు చర్చించబడును. ఈ ప్రమేయమునంతను

ఆగమశాస్త్రజ్ఞులు నాలుగు పాదములుగా విభజించిరి. అవి 1 జ్ఞాన పాదము, 2 యోగపాదము, 3 క్రియాపాదము, 4 చర్యాపాదము. ప్రస్తుతము మనకు దొరకుచున్న సంహితలలో ఈ నాలుగు పాదములు పూర్తిగా లేవు. కొన్నింట పాదవిభాగము లేకనే ఈ అంశములన్నియు ప్రస్తావింపబడియున్నవి. చాలా సంహితలలో క్రియా - చర్యాపాదములు ఈనాటికి మిగిలినవి.

యోగయుక్తుడగు వానికి నిఃశ్రేయసము కలుగును. కనుక యోగమునకు సంబంధించిన అంగములన్నియును సాధకునకు చక్కగా తెలియవలెనను ఆకాంక్షతో ఈ యోగపాదము సంహితలలో చెప్పబడుచున్నది. క్రియా, చర్యాపాదముల అవసరమును నిరూపించుటకు ముందు జ్ఞాన యోగపాదములను వివరించుట ఎంతేని ఉచితముగాన జ్ఞానపాద నిరూపణానంతరము యోగపాదము చెప్పబడినది.

2 2 । యోగపాదావశ్యకత

పాంచరాత్ర సంహితలయందు యోగాభ్యాసము యోగాంగ నిరూపణము మొదలగు అంశములను యోగపాదమను పేర ప్రవేశ పెట్టుటలో ఆంతర్యమేమైయుండును? అను ప్రశ్న ఇక్కడ ఉదయించుచున్నది. దానికి రెండు మూడు విధములుగా మనము సమాధానమును ఊహింపవచ్చును.

1 యోగయుక్తుడైన సాధకుడు మోక్షమునకు అర్హుడగునని శాస్త్రములందు మోక్షసంపాదనమే పరమప్రయోజనము. కనుక యోగమును స్వతంత్ర మోక్షసాధనముగా తెలియజేయుటకు యోగపాదము సంహితలలో చేర్చబడియుండవచ్చును.

2 పాంచరాత్రశాస్త్రము 'మానసయాగము' ను పేర మానసిక ఆరా

ధనమును సమర్థించుచున్నది సాధకుడు మానసిక ఆరాధనను చేయవలెనన్న అతని మనస్సు నిశ్చలముగా నుండవలెను చంచలమైన మనస్సుతో అస్థిరమైన ఇంద్రియములతో ఎవరైనను మనస్సును ఒకే లక్ష్యమున నిలబెట్టలేరు కనుక క్రియాచర్యాపాదముల ద్వారా దేవాలయ నిర్మాణము, ప్రతిష్ఠ, విగ్రహప్రతిష్ఠ జరిగిన తరువాత సాధకుడు ప్రతిష్ఠించినటువంటి స్వామికి అర్చనాదికైంకర్యములను చేయుటకు నిశ్చలమైన మనస్సు అవసరము దానిని సంపాదించుటకే చర్యాపాదాంగముగా యోగపాదము ప్రతిపాదింపబడుచున్నదని భావించుటకు వీలున్నది

కొందరు జ్ఞానము మోక్షసాధనమని, ఇంకొందరు యోగము మోక్షసాధనమని అభిప్రాయపడుచున్నారు కానీ జ్ఞానముకంటే యోగముకంటే సులభమైన ఆరాధన ద్వారా మోక్షమును సంపాదించుటకు వీలున్నదని నిరూపించుటకే ఈ సంహితలో జ్ఞాన, యోగ స్వరూపములు ముందుగా ప్రతిపాదించబడినవి అటుపైన క్రియా చర్యాపాదములు, విచారించబడినవనికూడ భావించుటకు వీలగుచున్నది

2.2 యోగపాదప్రతిపాద్యము.

ఈ యోగపాదమునందు ఐదు అధ్యాయములు కలవు అందు మొదటి అధ్యాయమునకు "ఆసనభేదలక్షణము"ని పేరు రెండవ అధ్యాయమునకు "నాడీస్వరూపకథనము"ని పేరు "ప్రాణాయామవిధి" యను పేరిది మూడవ అధ్యాయము ఇక "పంచభూతస్థాన నిర్ణయము" యను పేరుగలది నాల్గవ అధ్యాయము పంచమాధ్యాయమునకు "ధ్యానలక్షణము"ని పేరు ఇట్లు ఆరాధనకు కావలసిన యోగాంగములను ఈ యోగపాదము సంగ్రహముగా నిరూపించుచున్నది

2.2.1 ప్రథమాధ్యాయము

ఈ అధ్యాయమునకు ఆసనభేద లక్షణమను పేరుకలదు ఇందు

లోని 22 శ్లోకములలో సామాన్యముగ యోగస్వరూపము కర్మ యోగ జ్ఞానయోగములను భేదములతో యోగద్వైవిధ్యము, ఈరెండింటికి మోక్షసాధకత్వము చెప్పబడినది తర్వాత యోగాంగములైన యమనియమాదులు ఎనిమిది పేర్కొనబడినవి మూడవ అంగమగు ఆసనములు ఎనిమిదివిధములనిపేర్కొనబడినవి ఎనిమిది ఆసనములలో స్వస్తికాసనము రెండు విధములనియు ముక్తాసనముకూడ రెండు విధములనియు చెప్పబడినవి అంతటితో ప్రథమాధ్యాయము ముగిసినది

2 2 2 2 ద్వితీయాధ్యాయము

ఈ అధ్యాయమునకు "నాడీస్వరూపకథన"మని పేరు ఈ అధ్యాయమున దేహమానము, ప్రాణస్వరూపము, దేహగత వహ్నిస్థాన స్వరూపములు వైశ్వానరాగ్ని, నాభికుండలినీ స్వరూపము, సుషుమ్నాది దశనాడులు, వాటి నాశ్రయించి శరీరమంతట వ్యాపించి యుండు డెబ్బైరెండువేల ఇతర నాడులు, సుషుమ్నాది దశనాడుల యందు తిరుగు పదిప్రాణములు నిరూపించబడినవి

తరువాత మానవ శరీరమునందలి ప్రాణస్థానములు పేర్కొనబడినవి ప్రాణాది పంచవాయువులు శరీరమున ఏయే స్థానములందున్నది అవి మానవశరీరమునకు ఏయే ప్రయోజనములను సాధించుచున్నది ఈ అధ్యాయమున సాకల్యముగా వివరించబడినది

2 2 2 3 తృతీయాధ్యాయము

యోగపాదమునందలి తృతీయాధ్యాయమునకు "ప్రాణాయామ విధి" అని పేరు ఈ అధ్యాయమునందు వాసుదేవార్పితతత్పరుడైన సాధకుడు స్వస్తికాద్యాసనమున కూర్చుండి ఎట్లు ప్రాణాయామము చేయవలయునో తెలియజేయబడినది ప్రాణాయామము చేయునపుడు

సాధకుడు అనుసరించవలసిన జాగ్రత్తలనుగూర్చి ఇచ్చట ప్రస్తావించబడినది అటు తరువాత ప్రాణాయామ ఫలము ఉత్తమ - మధ్యమ, అధమ ప్రాణాయామములు సవిస్తరముగా ప్రతిపాదించబడినవి తదుపరి ప్రాణాయామమువలన ఎట్లు మనఃస్థైర్యము, వాయుజయము కలుగునో, కైవల్యము నందుటకు అది ఎట్లు ఉపయోగపడునో, విశదీకరించబడినది

2 2 ? 4 చతుర్థాధ్యాయము

యోగపాదమునందలి చతుర్థాధ్యాయమునకు "పంచభూతస్థాన నిర్ణయము"ని పేరు ఇతర శాస్త్రములందు ఎచటను నిరూపించబడని విధమున పాంచరాత్ర శాస్త్రము ఈ అంశమును నిరూపించినది ప్రాణాయామము వలన వాయుజయమును సంపాదించు సాధకుడు కొన్ని అరిష్టములద్వారా తన ఆయుష్యమును తెలుసుకొనవచ్చును అరిష్టములు సూచనారూపములని యోగపాదమున చతుర్థాధ్యాయము ప్రస్తావించుచున్నది [1] ఏ అరిష్టము ఎర్పడినవాడు ఎన్ని రోజులు బ్రతుకగలడో ఈ అధ్యాయము స్పష్టముగా తెలియజేయుచున్నది

ఆపైన యోగాంగమగు ప్రత్యాహారము రెండువిధములని చెప్పి, అష్టాదశ మర్మస్థానములు పేర్కొనబడినవి

ధారణయను యోగాంగము విపులముగ వివరించబడినది అధ్యాయాంతమున మానవశరీరమందలి పృథివీస్థానము, జలస్థానము అగ్నిస్థానము, వాయుస్థానము వ్యోమస్థానమను ఐదు స్థానములు సవిస్తరముగానిరూపించబడినవి ఈ స్థానములయందు ఏయే మూర్తులనుఅర్చించవలెనో వీశదీకరించబడినది

---

12 భగవన్। కాన్యరిష్టాని కథం త్రైక్షివితక్షయః ।
సూచ్యతే సంశయస్యాస్య ఛేదనే కారణం భవాన్ ॥

పా సం 2 4 1

### 2 2 2 5 పంచమాధ్యాయము

పంచమాధ్యాయమునకు "ధ్యానలక్షణ"మని పేరు సాధకుడు తన హృదయమున వాసుదేవుని చింతించుటయే ధ్యానమని ఈ అధ్యాయము చెప్పుచున్నది అయిదు అవస్థలు-జాగ్రత్, స్వప్న సుషుప్తి తురీయ, తురీయాతీతములు నిరూపించబడినవి భక్తధ్యేయుడు ఆనందమయుడునగు భగవంతుని స్వరూపము వర్ణించబడినది తుదిలో జీవాత్మ-పరమాత్మల ఐక్యమే సమాధియని ప్రతిపాదించబడినది పరబ్రహ్మను ధ్యానము చేయుపద్ధతి తద్ద్వారా బ్రహ్మప్రాప్తి, దీనికి యోగ్యులైన అధికారులను గూర్చి వివరించుటతో యోగపాదమందలి పంచమాధ్యాయము, దానితో యోగపాదము పూర్తియైనది

### 2 2 3 యోగాంగములు

పాద్మసంహితయందలి యోగపాదమున 1 యమము 2 నియమము 3 ఆసనము 4 ప్రాణాయామము 5 ప్రత్యాహారము 6 ధారణ 7 ధ్యానము 8 సమాధి అని ప్రసిద్ధములైన అష్టాంగములు ప్రతిపాదించబడినవి

| | |
|---|---|
| 1 యమము | 1 అహింస 2 సత్యము 3 అస్తేయము 4 బ్రహ్మచర్యము 5 దయ 6 ఋజుత్వము 7 క్షమ 8 ధృతి 9 మితాహారము 10 శౌచము అని యమమునకు పది అంగములు |
| 2 నియమము | 1 తపస్సు 2 సంతోషము 3. ఆస్తిక్యము 4 దానము 5 విష్ణువును ఆరాధించుట 6. పాంచరాత్ర సిద్ధాంత శ్రవణము 7. సిగ్గు 8 జపము ఇవి నియమమునకు అంగములు |

| | | |
|---|---|---|
| 3 | ఆసనము | 1 స్వస్తికాసనము (ద్వివిధము) 2 బద్ధపద్మాసనము 3 వీరాసనము 4 సింహాసనము 5 భద్రాసనము 6 గోముఖాసనము 7 ముక్తాసనము (ద్వివిధము) 8 మయూరాసనము అని ఆసనములు ఎనిమిది విధములుగా చెప్పబడినవి |
| 4 | ప్రాణాయామము | రేచనము, పూరణము, రోధనము మరల రేచనము- ఈ నాలుగు ప్రక్రియల ద్వారా వాయువును పీడించుట ప్రాణాయామమనబడును ఇది ఉత్తమ-మధ్యమ అధమ భేదములతో త్రివిధము |
| 5 | ప్రత్యాహారము | నిత్యకర్మలను మనసుతో ఆత్మలో అనుష్ఠించుట ప్రత్యాహారమనబడును ఒక స్థానమునుండి ఇంకొక స్థానమునకు ఆకర్షించి మనస్సును అష్టాదశ మర్మ స్థానములయందు నిలుపుటకే ప్రత్యాహారమని పేరు |
| 6 | ధారణ | పాంచభౌతికమైన శరీరమున ఐదు భూతముల యందు మనస్సును ధరించుట ధారణయనబడును. |
| 7 | ధ్యానము | యోగాసనములో నుండి హృదయస్థానమున అంజలిఘటించి దృష్టిని నాసాగ్రమున నిలిపి, నాలుకను తాలువునందుంచి, దంతములతో దంతములను తాకకనిటారుగా కూర్చొని, ఇంద్రియములను సంహరించి విశుద్ధమైన బుద్ధితో పరమాత్మయగు వాసుదేవుని చింతించుట ధ్యానమనబడును |
| 8 | సమాధి | జీవాత్మ పరమాత్మల ఐక్యమే సమాధి సమాధి సిద్ధిని పొందినవాడు మంచికార్యములను సాధించగలడు |

2 2 4 యోగాఖ్యానము - యోగాపాదము ।

పాద్మసంహితలో జయార్థప్రతిపాదనము చేయబడినది జయాఖ్య సంహితలో పద్మసంహితలోవలె జ్ఞాన యోగ, క్రియా చర్యాపాదములు లేవు కాని తరువాతి సంహితలలో ఆయా విభాగములు రూపొందుటకు ఉపయోగించు సామగ్రి కలదు. ఉదాహరణకు ప్రకృతము యోగముకాన యోగమునకు సంబంధించిన విశేషములేవైనా దొరుకునా? యని పరిశీలించినచో ఒక పటలము యోగమునకు సంబంధించినదిగా కనబడుచున్నది ఆ పటలమునకు యోగాఖ్యానమను పేరుకూడ ఈసత్యమునావిష్కరించుటకు ఉపయోగపడుచున్నది

జయాఖ్యసంహితలో ముప్పదిమూడు పటలములు కలవు అందు చిట్టచివరి పటలమునకే యోగాఖ్యానమని పేరు ఇందు 186 శ్లోకములు కలవు 13 స్థూలముగా ఈ పటలము ప్రస్తావించిన అంశములను ఇచట సమీక్షించుకొందము

జితేంద్రియుడగు సాధకుడు సుఖాసనమున కూర్చుండి యోగాంగములను అభ్యసించవలెనని పేర్కొని, ఈసంహిత ప్రాణాయామముతో యోగాంగముల నుపదేశించుటకు ప్రారంభించినది రేచకాదుల మాత్రాభేదముతో జ్యేష్ఠమని, మధ్యమమని కనీయానని ప్రాణాయామము త్రివిధమని చెప్పబడినది 14

ప్రత్యాహారము తదుపరి అంగము చిత్తసంయమనమే ప్రత్యాహారము, బుద్ధి, మనస్సు, అహంకారము ఈమూడింటితో

---

13 జ సం పు 359

14 రేచకాది చతుర్భిస్తు మాత్రాభేదకృతైస్తుసః ।
కనీయాన్మధ్యమో జ్యేష్ఠః ప్రాణాయామః ప్రకీర్తితః ॥
అందులోనే 33 6

చిత్తమేర్పడును[15] అయినప్పటికి మనస్సుకు కూడ ప్రత్యాహారము చేయవలెనని ఊసంహిత తెలియజేయుచున్నది ప్రత్యాహార ప్రక్రియతో నిర్జించబడిన మనస్సు నాలుగురకములని,[16] ఊసంహిత పేర్కొనుచున్నది అవాలుగింటి పేర్లు ఇక్కడ పేర్కొనబడలేదు

లక్ష్య నిష్పత్తియే ధ్యానము అది చింతన రూపము శీతోష్ణ బాధలు మొదలగు ద్వంద్వములను కోగొట్టునటువంటిది ధారణ మస్త వ్యవస్థనమునరించి పూర్వమువలె అది ఆయిదు విధములు కండ్లు మూసుకొని శబ్దము ఇతరులకు వినబడకుండా తనలో తాను ఏదైనా మంత్రమును ఉచ్ఛరించినచో అదిజపమగును స్పష్టమైన వాచకముతో ఎదుటకు వినబడునట్లు ఉచ్ఛరించినచో అది మంత్రమగును ఆమంత్రము అర్థమగుటకే ఎండ బీజ పదాత్మకముగా దాని స్వరూపము తీర్చిదిద్దబడినది[17]

---

15 ప్రత్యాహారం తతః కుర్యాచ్చిత్త సంయమనం తు వ ।
బుద్ధిర్మనస్స్వహం కారస్త్రిభిశ్చిత్తం ప్రకీర్తితమ్॥
జ వం 33 7

16 తథాప మనసః కుర్యాత్ప్రత్యాహారం ప్రియత్నతః
మనశ్చతుర్విధం ప్రోక్తం ప్రత్యాహారేణ నిర్జితమ్॥
అందులోనే 33 8

17 ధ్యానం లక్ష్యస్య నిష్పత్తి శ్చింతనం పరికీర్తితమ్॥
ధారణా తు తతో ధార్యా శీతదాహాపసుత్తయే।
పంచథా పూర్వవత్సాతు ప్రాణమస్త్రి వ్యవస్థయా॥
జపం నిమీలితాక్షేణ కుర్యాన్మంత్రంతు వాచకమ్।
వాచ్యస్య ప్రతిపత్త్యర్థం ఎండ బీజ పదాత్మకమ్॥
అందులోనే 33 9 11

యోగము-ప్రాకృతము, పౌరుషము, ఐశ్వర్యమని మూడు విధములు జయాఖ్య సంహితలో యోగాంగములలో యోగమనునది కూడ ఒక అంగము అట్లే "ఊహ" అను అంగమును కూడా ఈసంహిత నిరూపించుచున్నది సిద్ధి విచారకమగు తర్కమే "ఊహ" అని ఎఱుగ బడుచున్నది [18]

తనలో కలిగిన ఆత్మప్రాప్తికే సమాధియని పేరు సమాధిస్థితి కలుగగా పరమ పురుషుని పొందవచ్చును యోగాసనస్థుడై ప్రాణాయామము నుండి సమాధి వరకు గల యోగాంగములను అభ్యాసము చేయవలెను

యోగాసనములు 1 పర్యంకము 2 కమలము 3 భద్రము 4 స్వస్తికము అను పేర్లతో నాలుగు విధములు [19] దుర్జయమైన చిత్తమును అభ్యాస వైరాగ్యములతో జయించవలెను

సమస్త వస్తువుల యందు విక్షిప్తమైన (తగుల్కొనిన) చిత్తమును ప్రత్యాహారము చేయవలెను అన్ని విషయముల యందు తగుల్కొనిన చిత్తము తామసమని, రాగాదుల వలన విషయ సంబంధము నొందిన చిత్తము రాజసమని, ఒక లక్ష్యమునందు నిలబడు చిత్తము సాత్త్వికమని, విషయ సంబంధము లేకనే సంలీనమైన చిత్తము

---

18 యోగోఽపి త్రివిధః ప్రోక్తః తం చ కార్త్స్న్యేన మే శృణు।
పాకృతం పౌరుషం చైవ ఐశ్వర్యం చ తృతీయకమ్।
ఊహస్తు కీర్త్యతే తర్కస్తచ్చ సిద్ధి విచారకమ్॥

జ సం 33 12-13

19 యోగాసనాని చత్వారి యోగ పట్టేన బంధయేత్।
పర్యంకం కమలం వాఽపి భద్రం వా స్వస్తికం దృఢమ్॥

అందులోనే 33,17-18

గుణాతీతమని ఈసంహిత తెలియజేయుచున్నది [20]

సకల-నిష్కల-పరస్వరూపియైన విష్ణువును ధ్యానము చేయవలెను నిష్కల ధ్యానము ముక్తిప్రదము సకలధ్యానము భుక్తిప్రదము సమాధిస్థుడై యోగి ఈదేహమును ఎట్లు పరిత్యజించునో ఈ పటలమున వివరించ బడినది [21]

జయాఖ్య సంహిత యందలి యోగాఖ్యానము వలె విష్ణుతిలక సంహిత యందున యోగపాదమను విభాగము లేకనే యోగాధ్యాయమను పేర చతుర్థాధ్యాయము చెప్పబడినది ఇందు యోగమునకు సంబంధించిన ఎన్నో విశేషములు విశదముగ ప్రతిపాదించ బడినవి ఈసంహిత పాద్మసంహిత కంటెను అర్వాచీనము గనుక తంత్రములలో అభివృద్ధి చెందిన కొన్ని యోగ సిద్ధాంతములు ఇందు కనబడుచున్నవి[22]

ఈ యోగాధ్యాయము నందే మంత్రయోగమను భాగమున మంత్రోద్ధారము, యక్షసాధనము, పాతాళసాధనము, వివిధ ముద్రలు కుండలినీ యోగము వివరించ బడుట పరిశోధకులు గమనించదగిన విషయము [23]

---

20 ప్రత్యాహరేత్ సదా చిత్తం విక్షిప్తం సర్వవస్తుషు।
తామసం తత్తు బోద్ధవ్యం చిత్తం సర్వత్రగం సదా॥
గతం గుణాదితో జ్ఞేయమఖ్యాసాదాత్రిజసం తు తత్।
సాత్త్వికం కథ్యతే చిత్తం సంశ్లిష్టం లక్ష్యగోచరే॥
జ సం 33 29 30

21 ఉచ్యతే చ తతో భూయస్త్రివిధం యోగినాం హితమ్।
సకలం నిష్కలం విష్ణుం తృతీయం పరరూపిణమ్॥
అందులోనే జ సం 33 32

22 వి సం॰ పు 60

23 అందులోనే 4 62, 4 86

| జయాఖ్య సంహిత<br>యోగాఖ్యానము | పాద్మ సంహిత<br>యోగపాదము |
|---|---|
| 1 యోగము<br>1 ప్రాకృత 2 పౌరుష 3 ఐశ్వర్యము అని మూడు విధములు | 1 యోగము రెండు విధములు<br>1 కర్మయోగము 2 జ్ఞానయోగము. సముచ్చితమైన ఈ రెండు మోక్షసాధనములు |
| 2 ఈ వివరణ లేదు | 2 కర్మయోగమునకు యమాదులు అంగములు జ్ఞానయోగమునకు వైరాగ్యాదులు అంగములు |
| 3 ప్రాణాయామము, ప్రత్యాహార ధ్యాన, యోగ, ఊహ, ధారణ, సమాధ్యాసనములు ఎనిమిది యోగాంగములు (యమ,నియమములు లేవు) | 3 యమ–నియమ–ఆసన–ప్రాణాయామ, ప్రత్యాహార ధారణ, ధ్యాన, సమాధులు ఎనిమిది యోగాంగములు (యోగ—ఊహలు లేవు) |
| 4 యమము లేదు. | 4 యమమనగా అహింస, సత్యము, అస్తేయము బ్రహ్మచర్యము, దయ,ఆర్జవము, క్షమ ధృతి, మితాహారము శౌచము |
| 5 నియమము లేదు | 5 నియమమనగా తపస్సు, తృప్తి ఆస్తిక్యము, దానము, హరిని ఆరాధించుట, మతపరమైన సిద్ధాంతములను వినుట, సిగ్గు, జపము |
| 6 ఇందు పర్యంకము, కమలము భద్రము స్వస్తికము అను నాలుగు ఆసనములు మాత్రమే చెప్పబడినవి | 6 ఇందుస్వస్తికాసనము వీరాసనము పద్మాసనము, సింహాసనము భద్రాసనము, గోముఖాసనము ముక్తాసనము,మయూరాసనము అని ఎనిమిది ఆసనములు చెప్పబడినవి. |

| | |
|---|---|
| 7 కనీయ-మధ్యమ-జ్యేష్ఠము అని ప్రాణాయామము మూడు విధములు. | 7 రేచనము-పూరణము రోధనము రేచనము, అని ప్రాణాయామము నాలుగు విధములు |
| 8 ప్రత్యాహారము చిత్తమునకే కాక మనసునకు కూడ చేయవలయునని చెప్పబడినది. ప్రత్యాహార స్వరూపము వివరించ బడినది. | 8 ప్రత్యాహార లక్షణము చెప్పబడినది. |
| 9 ధారణా లక్షణము చెప్పబడినది | 9 ధారణా లక్షణము చెప్పబడినది |
| 10 ధ్యానమనగా లక్ష్యనిష్పత్తి. | 10 తదేకముగా వాసుదేవుని చింతించుట ధ్యానము. |
| 11 సమాధి యనగా పరమపురుషుని పొందుట. | 11 జీవాత్మ-పరమాత్మను పొందుటయే సమాధి. |
| 12 ఊహయనగా సిద్ధి విచారణమగు తర్కము. | 12 ఊహ లేదు. |
| 13 జప-మంత్ర-భేద స్వరూపము వివరించబడినది. | 13 లేదు. |
| 14 దేహపాత పద్ధతి చెప్పబడినది | 14 లేదు |
| 15 చిత్తము గుణాతీత, సాత్త్విక, రాజస-తామస భేదముచే చతుర్విధము. | 15 లేదు. |

# 3 తృతీయాధ్యాయము

## 3.1 దర్శన వాఙ్మయము :

దర్శన మను పదము దృశిర్ - ప్రేక్షణే అను ధాతువు నుండి పుట్టినది. ఈ పదమునకు "దృశ్యతే అనేనేతి దర్శనమ్" అని కర్మార్థక వ్యుత్పత్తిని "దృశ్యతే ఇతి దర్శనమ్" అని భావార్థక వ్యుత్పత్తిని చెప్పెదురు. దర్శనమను పదమునకు కర్మార్థమున చూపునదనియు, భావార్థమున చూచుట అనియు అర్థము. దేనిని చూపునది లేక దేనిని చూచుట అను ఆకాంక్ష కల్గినపుడు పదార్థమును అథవా తత్త్వమును చూపునది అను సమాధానము చెప్పుకొనవలయును. న్యాయకోశకారుడు దర్శన శబ్ద నిర్వచనమిట్లు చేసినాడు-

"దర్శనమ్ తత్త్వజ్ఞాన సాధనం శాస్త్రమ్"1

ఈ దర్శనములు 1 ఆస్తిక దర్శనములు 2 నాస్తిక దర్శనములు అని రెండు విధములు. వేదప్రామాణ్యము నంగీకరించిన దర్శనములకు

---

1 న్యాయకోశః, భీమాచార్యఝలకీకర్, పూనా. పు 340.

ఆస్తిక దర్శనములని దానినంగీకరించని దర్శనములకు నాస్తికదర్శ
నములని ప్రసిద్ధి ఏర్పడినది చార్వాక బౌద్ధ-జైనాది దర్శనములు
రెండవ తెగకు సంబంధించినవి ఆస్తిక దర్శనములు- 1 సాంఖ్యదర్శ
నము 2 యోగదర్శనము 3 పూర్వమీమాంసా దర్శనము 4 ఉత్తర
మీమాంసా (వేదాంత) దర్శనము 5 న్యాయదర్శనము 6 వైశేషిక
దర్శనము అను పేర్లతో ఆరువిధములుగనున్నవి ఈఅంశమును న్యాయ
కోశకారుడిట్లు సంగ్రహముగా చెప్పియున్నాడు [2]

"ద్వౌ యోగౌ ద్వేచ మీమాంసే ద్వౌ తర్కౌ విశిషడ్విధాః
శాస్త్రాణ్యాహు"

దర్శనశబ్దమునకు నేత్రమని, జ్ఞానమని, అద్దమనియుఅర్థమును
చెప్పుదురు పరబ్రహ్మను సందర్శించుటకు దర్శనము మనకు కన్ను
వలె ఉపయోగించును దర్శనములే లేనిచో పరమాత్మ సందర్శనము
మానవులకు దుర్లభమగును ఆత్మతత్త్వ సందర్శనము జేయవలెనన్న
మనకు దర్శన సహయోగము తప్పక ఉండి తీరవలయును మన ప్రతి
బింబము అద్దములో ఎంత స్పష్టముగా కనబడుచున్నదో ఉపద్దర్శనము
లలో పరమాత్మ స్వరూప మంత చక్కగా మనకు గోచరించు చున్నది
ఆయా దర్శనములకు ఆయా విశేషముల నిరూపించుటలో ప్రత్యేకత
యున్నట్లు దర్శనము లన్నింటిలో యోగదర్శనము నకు కొన్ని
ప్రత్యేకతలు గలవు

3 1 1 యోగప్రభేదములు

సామాన్యముగ యోగము రెండువిధములు 1 శివప్రోక్తము
2 హిరణ్యగర్భ ప్రోక్తము అందు మొదటిదైన శివప్రోక్తయోగము-
1 మంత్రయోగము 2 హఠయోగము 3 లయయోగము 4 శివశక్తి
యొగమని నాలుగు విధముల నారయణో పనిషత్తు మొదలగు

---

2 న్యాయకోశము 349

గ్రంథములలో మంత్రయోగస్వరూపము నిరూపించబడినది హఠయోగ స్వరూపము ఘేరండ సంహిత 4 హఠయోగ ప్రదీపికాది 5 గ్రంథము లలో వివరించబడినది నిద్రావస్థలో లయము నొనర్చినట్లు మనస్సును ఇష్టదేవత యందు లయ మొనర్చుటకే లయ యోగమని పేరు ఆధారాది షట్చక్రములను భేదించి కుండలినీ శక్తిని సహస్రారమునకు తీసికొని పోవుటకే శివశక్తి యోగమని పేరు

లయయోగ–శివశక్తి యోగములు యోగతత్త్వోపనిషత్తు నందు 6 మహానిర్వాణాది తంత్రముల యందు విశదముగ నిరూపించ బడినవి ఈ తంత్రములు మొత్తము అరువది నాలుగు ఔర్వుడు, జమదగ్ని భృగువు, కాశ్యపుడు, ప్రచేతసుడు, దధీచి మార్కండే యుడు ఈ యోగమును ప్రచారము చేసిరి

ఇక రెండవది హిరణ్యగర్భప్రోక్తమైన రాజయోగము దీనికిదత్తా త్రేయుడు ప్రచారకుడని తెలియుచున్నది రాజశబ్దము శ్రేష్ఠవాచకము కనుక రాజయోగమే శ్రేష్ఠమైనయోగమని తెలినది కాలక్రమేణ పరంపర నశించగా ఈ యోగమునకు ప్రచారములేకుండా పోయినది అటువంటి దశలో పతంజలి ఉద్భవించి

---

3 శా ఉ పు 137

4 ఘే సం పు 18

5 హకారః కీర్తితః సూర్యః ఠకారశ్చంద్ర ఉచ్యతే।
సూర్య చంద్రమసోర్యోగాద్ధఠయోగో నిగద్యతే॥
హ యో ప్ర జ్యోత్స్నా పు 2

6 యోగో హి బహుధా బ్రహ్మన్ భిద్యతే వ్యవహారతః।
మంత్రయోగో లయశ్చైవ హఠోఽసౌ రాజయోగతః॥
యో త ఉ పు 19.

రాజయోగమును ఉద్ధరించెను పతంజలి యోగానుశాసనము చేసినాడు కావున దీనికి పాతంజల యోగ దర్శనమని పేరేర్పడినది

ఈ రాజయోగము అంతః ప్రపంచమున తత్త్వవిచారణతో ప్రారంభమై, బాహ్యాభ్యంతరములను నిరోధించుచున్నదని వివేకానందస్వామి విశదపరచినారు 7

యోగతత్త్వోపనిషత్తు 1 మంత్రయోగము 2 లయయోగము 3 హఠయోగము 4 రాజయోగములని నాలుగు విధములని చెప్పుచున్నది 8

కొందరు యోగము రాజయోగ - హఠయోగభేదముతో రెండు విధములనుచున్నారు అందు రాజయోగమనగా యమ - నియమ - ప్రాణాయామాదులచే చిత్తమును సమాధి దశను పొందించునది తంత్రశాస్త్ర ప్రతిపాదితము హఠయోగము ఇందు మహాబాధము, ఖేచరీముద్ర, జాలంధరము, ఉడ్డియానము మొదలగు శారీరక క్లేశకరములైన ప్రక్రియలు బోధింపబడుచున్నవి ఇవిగాక మంత్ర యోగము, లయయోగము, క్రియాయోగము అను మూడు విధములగు యోగములుకూడ కలవు మాతృకల (అక్షరముల) నుండి ఉద్ధరింపబడిన మంత్రమును ఏకతానముగ జపించుట మంత్రయోగము చిత్తమును ధ్యేయమునందు లయింపజేసి సర్వావస్థలయందును

---

7 Rajayoga proposes to start from the internal world, to study the internal nature and through that control the whole both internal and external Vivekananda Swamy, The complete works : Vol I Advaita Ashrama, Culcutta, 1970 p 133

8. యో త ఉ పు 19

ధ్యేయుడైన ఈశ్వరుని అనన్య చిత్తముతో ధ్యానించుటకే లయ యోగ మనిపేరు తపస్సు, స్వాధ్యాయము, ఈశ్వర ప్రణిధానవ మనవి మూడును క్రియాయోగము ఈ క్రియాయోగము సమాధినుండి లేచిన వానికుపదేశింపబడినది శ్రీమన్నారాయణారాధనకు క్రియాయోగమని భాగవతము (4 13 ౮) చెప్పుచున్నది

3 1 2 యోగదర్శనము :

యోగదర్శనమునకు సాంఖ్యప్రవచనమను పేరుకలదు 10 కేవల సాంఖ్యము ఈశ్వరునంగీకరించదు ఈశ్వరుని అంగీకరించుసాంఖ్యము నకేసేశ్వరసాంఖ్యమని11, సాంఖ్యప్రవచనమని, యోగమనిపేర్లేర్పడి నవి యోగశాస్త్రమునకు మూలపురుషుడు హిరణ్యగర్భుడు 12 అయితే తరువాత యోగశాస్త్రప్రణేతగా యాజ్ఞవల్క్యుని పేర్కొనుచున్నారు పతంజలిసూత్రరూపమున సమాధి(యోగ)–సాధన–విభూతి–కైవల్యము అను పేర్లతో నాలుగుపాదములుగా యోగదర్శనమును రచించి ప్రచారములోనికి తెచ్చెను కనుక ఈ దర్శనమునకు పాతంజలి దర్శన మని యోగదర్శనమనియు ప్రసిద్ధి ఏర్పడెను

చిత్తనాశము కొరకు యోగము, జ్ఞానము రెండును సాధనము లేనని, వృత్తి నిరోధము యోగమని, సమ్యగ్దృష్టి జ్ఞానమని

---

9 ఆచార్య సచ్చిదానందమూర్తి, క్రొత్త, విజ్ఞానసర్వస్వము దర్శనములు – మతములు Vol 7 పు 638 తెలుగుభాషా సమితి హైదరాబాదు 1983

10. స ద సం పు 331

11 అందులోనే పు 331

12 హిరణ్యగర్భో యోగస్య వక్తా నాన్యః పురాతనః ।

అందులోనే పు. 343.

యోగవాసిష్ఠమునందు వసిష్ఠుడుపదేశించెను 13

3 1 3 యోగశబ్ద నిర్వచనము

యోగశబ్దమునకు అనేక విధముల అర్థములను చెప్పుటకు వీలున్నది పతంజలి యోగదర్శనమున—

"యోగశ్చిత్తవృత్తి నిరోధః" (1 1) అని యోగమును నిర్వచించినాడు చిత్తవృత్తుల నిరోధమే యోగము. చిత్తము 1 క్షిప్తము 2 మూఢము 3 విక్షిప్తము 4 ఏకాగ్రము 5 నిరుద్ధము అని అయిదు విధములు 14

1 క్షిప్తము — రజోగుణ ధిక్యమువలన చంచలమైన చిత్తము

2 మూఢము — తమోగుణాధిక్యమువలన మోహాచ్ఛన్నమైన చిత్తము

3 విక్షిప్తము - సత్వగుణ ప్రభావమున ఒకొప్పుడు స్థిరము, ఇంకొక ప్పుడు చంచలమైన చిత్తము

4 ఏకాగ్రము - ధ్యేయవస్తువునందు ఏకతానతా ప్రవాహరూపమైన చిత్తము

5 నిరుద్ధము - వృత్తులు నిరోధించబడి వృత్తిజనిత సంస్కారము మాత్రమే మిగిలిన చిత్తము

ప్రమాణ, విపర్యయ వికల్ప నిద్రా, స్మృతులను పేర్లతో వృత్తులుకూడ అయిదు విధములు 15 పైన పేర్కొనబడిన పంచవిధమైన

---

13 ద్వౌ క్రమౌ చిత్తనాశాయ యోగో జ్ఞానం చ రాఘవ ।
యోగోవృత్తి నిరోధో వా జ్ఞానం సమ్యగవేక్షణమ్ ॥
యో వా పు 730

14 క్షిప్తం, మూఢం, విక్షిప్తమేకాగ్రం నిరుద్ధమితి
చిత్త భూమయః సాం ప్ర 1 1

15 ప్రమాణ, విపర్యయ వికల్ప నిద్రాస్మృతయః
యో ద 1 6

చిత్తములకుగలుగు ఈఅయిదు వృత్తులను నిరోధించుటయే యోగమని యోగశబ్దార్థము తెలియుచున్నది అయినచో వీటిని నిరోధించుట ఎట్లని సంశయమేర్పడుచున్నది అభ్యాస వైరాగ్యముల ద్వారానిరోధింపవలెనని పతంజలి ప్రతిపాదించుచున్నాడు [16]

అందువలననే యోగశబ్దము, "యుజ–సమాధౌ" అను ధాతువు నుండి ఏర్పడినదని, యోగమనగా సమాధియని చెప్పుచున్నారు [17] ఈసమాధి సంప్రజ్ఞాత అసంప్రజ్ఞాతభేదముతో రెండువిధములు సంప్రజ్ఞాతసమాధియనగా చిత్తము నిశ్చలముగా, నిర్మలముగా ఉండుదశ అసంప్రజ్ఞాత సమాధియనగా సకలవృత్తులు నశించి చిత్తము విలయమొందుట సంప్రజ్ఞాత సమాధిరూపమగు యోగము సాధనము అసంప్రజ్ఞాతరూపమగు యోగము సాధ్యము

యోగశబ్దమునకు ఇంకొకవిధముగకూడ వ్యుత్పత్తిని చెప్పుదురు "యుజిర్–యోగే" అను ధాతువు నుండియు యోగశబ్దము నిష్పన్నమగును అనగా "చేరిక"అని యోగశబ్దమునకు అర్థమేర్పడుచున్నది దీని ప్రకారము జీవుడు పరబ్రహ్మలో చేరిపోవుటయే యోగమని తెలియుచున్నది

యోగశబ్దమునకు "యుక్తి" అనికూడ కొందరు అర్థనిర్ధారణ చేయుదురు ఈపద్ధతిలో యోగశబ్దము ఉపాయము, సాధనము అను అర్థమును కూడ నిచ్చుచున్నది [18]

---

16 అభ్యాస వైరాగ్యాభ్యాం తన్నిరోధః యో ద 1 2

17 యోగః సమాధిః స చ సార్వభౌమశ్చిత్తస్య ధర్మః
సాం ప్ర 1 1

18 శ్రీపాతంజల యోగసుధాకరము, భూమిక, పండితశివచరణము వ్యాసాశ్రమము, ఏర్పేడు 1977 పు 6–7

యోగశబ్దమునకు స్థూలార్థము "విధాన"మని కొందరు చెప్పుదురు. ప్లై యోగమున "బంధించుట" అనియు ఇంకొందరి అభిప్రాయము. సంసారమగ్నమై కలుషితమైన ఆత్మ పరమాత్మకు దూరముగానున్నది. యోగసిద్ధివలన జీవాత్మ పరమాత్మను సంధానమును సాధించవలెను. కనుకనే బంధించుట అను అర్థము యోగపదమునకు సార్థకమైనది.

పతంజలి అభిప్రాయము ననుసరించి యోగమునగా "ప్రయత్నము" అని అర్థము చెప్పవలెను. పరమేశ్వరుని దివ్యశక్తికి కూడ యోగమను వ్యవహారము కలదు [19]

14 యోగదర్శనకర్తృత్వము-పతంజలి

హిరణ్యగర్భునిచే (బ్రహ్మదేవునిచే) ప్రవర్తింపజేయబడిన యోగశాస్త్రమును యాజ్ఞవల్క్యమహర్షి ప్రచారములోనికి దెచ్చెను. కాలక్రమేణ యోగశాస్త్రము నశించిపోగా తిరిగి పతంజలి తన వరకు వచ్చిన యోగసంప్రదాయమును సంకలనము చేసి సూత్రరూపమగు యోగదర్శనమును రచించెను. అందువల్లనే అతడు యోగదర్శనము నిట్లు ప్రారంభించినాడు. "అథ యోగానుశాసనమ్" పతంజలి యోగమును శాసించలేదు, అనుశాసించినాడు.

యోగదర్శనమునకు అట్లు పతంజలి కర్తయైనాడు. ఈ అంశమునే సాంఖ్యప్రవచనము పేరుగల యోగభాష్యగ్రంథమున వ్యాస భగవానుడిట్లు ప్రస్తుతించెను—

> యస్త్యక్త్వా రూపమాద్యం ప్రభవతి జగతోఽనేకధాఽనుగ్రహాయ
> ప్రక్షీణక్లేశరాశిర్విషమవిషధరోఽనేకవక్త్రః సుభోగీ ।
> సర్వజ్ఞానప్రసూతిర్భుజగపరికరః ప్రీయతాం వస్స నిత్యం

---

19 న చ మత్స్థాని భూతాని పశ్య మే యోగమైశ్వరమ్ ।
భూతభృన్న చ భూతస్థో మమాత్మా భూతభావనః ॥ భ గీ 9 5

దివోఽహీశః సహోఽవ్యాత్సిత విమల తనుర్యోగదో
యోగయుక్తః ॥[20]

ఇట్లు ఆదిశేషుడే పతంజలి రూపమున లోకానుగ్రహబుద్ధితో యోగ యుక్తుడై యోగదర్శనమును రచించెనని వ్యాసుని భావన

యోగదర్శనకర్త పతంజలి యన్న అంశమున సందేహములేదు. కాని వ్యాకరణ మహాభాష్యకర్త యగు పతంజలియు యోగసూత్రకర్త యగు పతంజలియు ఒకే వ్యక్తియా ? లేక వేర్వేరు వ్యక్తులా ? అను విషయమున చాలా వాదప్రతివాదములున్నవి అందు సంప్రదాయ వాదుల పక్షము ననుసరించి ఒకే పతంజలి- యోగదర్శనమును, మహా భాష్యమును చరకసంహితను రచించి మానవులు మనోవాక్కాయ దోషములను తొలగొట్టుకొనుటకు మార్గమును చూపెనని భావింపబడు చున్నది వీరు లోకప్రసిద్ధమైన ఈ క్రింది శ్లోకమును ఉదహరింతురు

యోగేన చిత్తస్య పదేన వాచాం
మలం శరీరస్య తు వైద్యకేన ।
యోఽపాకరోత్తం ప్రవరం మునీనాం
పతంజలిం ప్రాంజలిరానతోఽస్మి ॥[21]

ఈ సిద్ధాంతమును పతంజలిచరిత కర్త యగు రామభద్రదీక్షితుడును ఇట్లు సమర్థించుచున్నట్లున్నది

సూత్రాణి యోగశాస్త్రే వైద్యకశాస్త్రే చ వార్తికాని తతః ।
కృత్వా పతంజలిమునిః ప్రచారయామాస జగదిదం త్రాతుమ్॥[22]

---

20 సాం ప్ర 1 1

21 చ సం ఉపోద్ఘాతము ఆచార్య త్రివిక్రమ యాదవ శర్మ చౌఖాంబా సంస్కృత సంస్థానమ్ వారణాసి, 1984 పు 8

22 అనుభవానందస్వామి, సర్వసిద్ధాన్తసారము ప్రథమభాగము బాపట్ల 1954 పు 178

యోగశాస్త్రమున సూత్రములను, వ్యాకరణశాస్త్రమున భాష్యమును వ్రాసి ఈ జగత్తును రక్షించుటకు ప్రచారము చేసెనని దీక్షితుల అభిప్రాయము పై శ్లోకమునందలి వార్త్తికపదము భాష్యార్థకముగా గ్రహించవలెను

పతంజలి, మహాభాష్యము యోగదర్శనములతోపాటు ఆయుర్వేద శాస్త్రమున సుప్రసిద్ధమగు చరకసంహితను గూడ రచించెనని చరక సంహితకు టీకను వ్రాసిన చక్రపాణి పండితుడు తన టీకలో ఇట్లు పేర్కొనెను

పాతంజల మహాభాష్య చరకప్రతి సంస్కృతైః ।
మనోవాక్కాయ దోషాణాం హంత్రేఽహిపతయే నమః ॥23

వాక్యపదీయ కర్త్రయగు భర్తృహరియు కాయవాగ్బుద్ధిగత దోషములను యోగదర్శన మహాభాష్య-చరక సంహితలననుగ్రహించి పోగొట్టిన పతంజలిని ఇట్లు పేర్కొనెను

కాయవాగ్బుద్ధి విషయా యే మలాః సమవస్థితాః ।
చికిత్సా లక్షణాధ్యాత్మ శాస్త్రైస్తేషాం విశుద్ధయః ॥24

మొత్తముమీద యోగదర్శనము మహాభాష్యము, చరకసంహిత అను విభిన్నశాస్త్రములకు సంబంధించిన మూడుగ్రంథములను లోకానుగ్రహబుద్ధితో ఆదిశేషుడు పతంజలి రూపమునుధరించి రచించెనని సాంప్రదాయికుల అభిప్రాయము

పాశ్చాత్య పండితులు వారితోపాటు కొందరు భారతీయపండితులును ఈసిద్ధాంతమును అంగీకరించుటలేదు కాని యోగదర్శనమును రచించి

---

23 చ సం ఉపోద్ఘాతము పు 9
24 వా వ 1 147

నది పతంజలిదే అను అంశమున ఎవరికిని విప్రతిపత్తి లేదు పతంజలి ఒకడేనా? లేక ఇద్దరు, ముగ్గురు పతంజలులు గలరా? వారు ఒకే కాల మందున్నారా లేక భిన్న భిన్న కాలములయందుండిరా? అను విషయ మును ముందు ప్రకరణమున విచారింతము

3 1 5 పతంజలులెందఱు ?

ఇంతకు ముందు ప్రకరణమున యోగదర్శనకర్త పతంజలి యని నిర్ణయించితిమి పాణినీయ సూత్రములకు మహాభాష్యమును రచించి మహాభాష్యకారుడను అద్వితీయమగు ప్రసిద్ధినందిన పతంజలియు, ఈయోగదర్శనకర్తయు ఒక్కడేనా?కాదా? సంప్రదాయవాదులన్నట్లు ఒక్కడే పతంజలియా? లేక ఇద్దరు గాని ముగ్గురు కాని పతంజలు లున్నారా ? అను అంశములను ఈ ప్రకరణమున నిశితముగా పరిశీలింతము

కొందరు సంప్రదాయవాదుల మతము ప్రకారము పతంజలి ఒక్కడే [25] అతడే లోకానుగ్రహార్థము మూడు శాస్త్రములందును గ్రంథములను రచించెను [26]

వీరి మతము ప్రకారము మహావిష్ణువు తల్పము, మహాదేవుని నూపురము, భూభారమును వహించిన వాడునగు ఆదిశేషుని అవతా రములే లక్ష్మణుడు బలరాముడు, పతంజలి, చంద్రశర్మ మొదలగు వారు కనుక పతంజలి ఒక్కడే కాని ఇద్దరు ముగ్గురు పతంజలులులేరు

ఇట్లే కె ఎ బహదూర్ అను విమర్శకుడు కూడ పతంజలి ఒక్కడే అని నిరూపించెను ఇతనికి ఫణి యను పేరు కలదని కూడ

---

25 ప్రసాదభూపాలుడు, ఆంధ్ర విజ్ఞానము Vol 4 రాజమండ్రి 1961 పు 1755–57

26 సర్వసిద్ధాంతసౌరభము పు 178

ఈయన పేర్కొనెను [27]

ఎస్ ఎన్ దాస్‌గుప్తయను విమర్శకుడు కూడ పతంజలులు ఒక్కరా? లేక ఇద్దరా? యను విషయమును ప్రస్తావించుచు వాస్తవమైన యోగ సూత్రములు, అనగా యోగదర్శనములోని మొదటి మూడు ప్రకరణములు, బౌద్ధమతము పూరిగా అభివృద్ధి చెందకమునుపే వ్రాయబడినవని అభిప్రాయపడెను హిందువులకు బౌద్ధులకు జైనులకు మధ్య వచ్చిన తగాదాలలో ఒకరి నుంచి మరొకరు సిద్ధాంతములను పరిగ్రహించ గూడదను భావములు ఏర్పడకమునుపే యోగ సూత్రములు రచించబడినవని, కాబట్టి యోగ సూత్రములలోని మొదటి మూడు ప్రకరణములు క్రీ పూ 2వ శతాబ్దములో రచింపబడి యుండ వచ్చునని నిర్ధారణము జేసెను వ్యాకరణమహా భాష్యమును వ్రాసిన పతంజలి యోగదర్శనమును వ్రాసిన పతంజలి ఇద్దరు ఒకటేనని చెప్పటలో ఎటువంటివ్యతిరేకాధారములు లేనందువలన వారిద్దరు ఒకరే అయి ఉండవచ్చునని దాస్‌గుప్త అభిప్రాయ పడినారు [28]

చరక సంహితలోని ఉపోద్ఘాతమున ఆచార్య త్రివిక్రమ యాదవ శర్మ ఈ విధముగా వివరించెను- [29] పతంజలి చరకుల ఐక్యము మిక్కిలి సందేహాస్పదమైనది చరక సంహిత యందు ప్రతి అధ్యాయమును సమాప్తిచేయు సందర్భమున 'ఇత్యగ్నివేశ కృతే తంత్రే చరక

---

27 Bahadur, K P The wisdom of yoga, New Delhi 1977 P 10

28 Dasgupta, S N A History of Indian philosophy VOL I New Delhi 1975 pp 237—238

21 చ సం ఉపోద్ఘాతము పు 9

ప్రతి సంస్కృతే' యని మాత్రమే చెప్పబడు చున్నది [30] పతంజలి ప్రతి సంస్కృతేయను పాఠము ఎక్కడను కానరాదు దృఢబలుడుకూడ చికిత్సా స్థానముచివరిభాగమున "అగ్నివేశస్య తంత్రేచరకసంస్కృతే" అనియు సిద్ధిస్థానాంతమున "చరకేన అతి బుద్ధినా సంస్కృతమ్" అనియు చరకుని మాత్రమే పరిష్కర్తగా నిర్దేశించెను పతంజలి పేరు ఎచ్చటను కానరాదు చరకసంహితకు అతి ప్రాచీన వ్యాఖ్యానమును రచించిన భట్టార హరిచంద్రుడు తనవ్యాఖ్యాన ప్రారంభమున "భక్త్యా ప్రణమ్య మహతే చరకాయ తస్మై" అని చరకుని పేరును మాత్రమే స్వీకరించెను పతంజలిని స్మరించనైనా లేదు వాగ్భటుడు తన వాగ్భటమను ఆయుర్వేద గ్రంథమున చరకుని పేరనే నిర్దేశించెను, గాని పతంజలిని స్మరించలేదు [31] దృఢబల భట్టారక హరిచంద్ర-వాగ్భటాదుల కాలమున చరకునకు పతంజలియను పేరుతో ప్రసిద్ధియున్నచో చరక తంత్రమును పతంజలి పరిష్కరించి యున్నచో పై ముగ్గురు ఎచ్చటైనను ఆ విషయమును చెప్పియుండెడి వారు అందు వలన అగ్నివేశ తంత్రమును సంస్కరించిన చరకుడు పతంజలి కంటె భిన్నుడే యని ఊహించుటకు అవకాశము కలుగు చున్నది

వ్యాకరణ మహాభాష్య కర్తయైన పతంజలి యోగ సూత్ర ప్రణేతయైన పతంజలి కంటెను, చరకుని కంటెను వేరని మరికొందరు విద్వాంసులు తలంచు చున్నారు శ్రీ సత్యవ్రత సామాశ్రమి భట్టాచార్యులు తమ "నిరుక్తాలోకనమున" "ఈ పతంజలియే వైద్యశాస్త్ర

---

30 ఇత్యగ్నివేశకృతే తంత్రే చరక ప్రతి సంస్కృతేఽప్రాప్తే
దృఢబల సంపూరితే చికిత్సాస్థానే యోనివ్యాపచ్చికిత్సితం
నామ త్రింశోఽధ్యాయః చ సం పు 650

31 చ సం ఉపోద్ఘాతము పు.9

ప్రణేత యనియు, యోగశాస్త్ర ప్రణేత యనియు బహుళ ప్రవాదము వినబడు చున్నది కాని ఈ ప్రవాహమునకు కేవలము నామ సామ్యమే కారణమనిపించుచున్నది ఇతరకారణము లేవియు స్పష్టముగా దొరుకుట లేదు. అందు వలన పతంజలి ఒకడే అను సిద్ధాంతమును అంగీకరించుటకు వీలులేదని" చెప్పిరి అట్లే "యోగేన చిత్తస్య "పాతంజల మహాభాష్య" మొదలగు శ్లోకములను ఇట్లు సమన్వయించు కొనవలయునని సత్యవ్రత సామాశ్రమి అభిప్రాయ పడెను భగవంతుడైన ఆదిశేషుడే అయా అవతారములందు వ్యాకరణ మహాభాష్యమును యోగసూత్రములను మరియు చరక సంహిత పరిష్కారమును రచించెను. అంతే కాని ఒకే వ్యక్తిగా ఒకే కాలమున ఈ గ్రంథములను రచించ లేదు.

భావమిశ్రుని చేత వర్ణించబడిన "చరకావిర్భావము" నందు చరకుడు ఆదిశేషుని యొక్క అవతారముగ మాత్రమే 'వర్ణించబడెను చరకుడే పతంజలియను అభిప్రాయము కనబడుట లేదు. కాశ్మీర దేశ వాసియైన "జయద్రథ పండితుడు తన హర చరిత చింతామణి ఇరువది ఎడవ సర్గయందు శబ్దశాస్త్రావతార సందర్భమున మహాభాష్యరచయిత అయిన పతంజలి ఆది శేషుని అవతారమని పేర్కొనెను

మహాభాష్యము-యోగసూత్రములు-చరక సంహిత ఈ మూడింటిని రచించిన ముగ్గురు పతంజలులు ఆదిశేషుని అంశోద్భవులైనప్పటికిని చరిత్రక మైన ఐక్యమును సాధించుటకు వీలుకాదు ఆముగ్గురికిని ఏకత్వము నంగీకరించినచో భాగవతాది పురాణములయందు ఆదిశేషుని అవతారముగ వర్ణించబడిన బలరాముడు పతంజలి ఒక్కరే యని చెప్పవలసి వచ్చును అందు వలన ఆదిశేషుని అంశతో పుట్టినప్పటికిని యోగసూత్రముల రచయిత యైన పతంజలి

మహాభాష్యరచయిత యైనపతంజలి, చరకుడు-ఈముగ్గురుభిన్న వ్యక్తులే

మహాభాష్య రచయిత, యోగ సూత్ర రచయితలకే పతంజలియని చెప్పబడెన్నను ఆయనకు చరకునితో ఐక్యముచెప్పుల అసాధ్యము [32] కావున చరక సంహితను సూత్రము పతంజలి రచించలేదని ఖచ్చితముగా చెప్పవచ్చును

వారియుడ్డ యోగసూత్ర కర్తయైన పతంజలి క్రీ శ 500 సం॥ నకు చెందినవాడని నిర్ణయించెను. ఇది నిజమైనచో సాంప్రదాయికుల అభిప్రాయము ప్రకారము పతంజలి క్రీపూ 2 వ శతాబ్దమునకు చెందిన వాడనుట అసమంజసము పతంజలు లిందరను అంశమును వారియుడ స్పష్టీకరించ లేదు అతని అభిప్రాయము ప్రకారము పతంజలులు ఇద్దరని చెప్పవచ్చును [33]

హెర్మెన్ జాకోబి (Hermon Jacobi) యను పాశ్చాత్యపండితుడు చరిత్రాత్మకాధారములను తీసుకొని యోగసూత్రములను రచించిన పతంజలి క్రీ శ 450 సం॥లకు చెందినవాడని పతంజలి పేరు ఒక్కటేగాని వ్యక్తులువేర్వేరని చెప్పెను కాని బ్రునోహిబిచ్(Bruno hiebich) యను పతదుపతంజలి ఒక్కడేయనెను [34]

కేదార్ పాండే సంకలనముచేసిన సాంఖ్యకోశమునకు "ప్రస్తావన వ్రాయుచు, దామోదరశర్మ "పతంజలి" యను పేరుగల వారు ఐదుగురున్నారనెను వారు 1 మహర్షి పతంజలి 2 ముని పతంజలి 3 ఆచార్య పతంజలి 4 కోశకార పతంజలి 5 మహాముని పతంజలి. ఇతని అభిప్రాయము ప్రకారము పతంజలులు ఐదుమంది ఉన్నారని

32 చ సం ఉపోద్ఘాతము 8 16

33 Hiriyanna, M outlines of Indian Philosophy London 1932 pp 267 270

34 James Hastings, Encyclopaedia of Religion and Ethics New york 1958 Vol 12 p 831

తెలియుచున్నది 35

3 1 6 యోగదర్శన కాలము :

యోగదర్శన కాల నిర్ణయమున విమర్శకులమధ్య ఎన్నో అభి ప్రాయభేదములున్నవి ఇంతకు పూర్వపు ప్రకరణమునందు పతంజలి ఒక్కడేనా లేక ఇద్దరా? లేక అనేకమంది పతంజలులున్నారా? అను అంశముపై కూలంకషముగా చర్చించితిమి, ఈ ప్రకరణమున యోగ దర్శనము ఏ కాలమున ఏర్పడినదను అంశమును సమీక్షింతము

యోగదర్శన కాలమును గురించి జరిగిన వాద ప్రతివాదములను మనము రెండువిధములుగా విభజించుకొనవచ్చును అందు మొదటిది యోగదర్శనము క్రీస్తుపూర్వమే రచించబడినది అను పక్షము రెండవది క్రీస్తుపుట్టిన తరువాత ఏర్పడినదను పక్షము ఈ రెండుపక్షముల యందును ఎందరో విమర్శకులు వారివారి విమర్శలను చేయుయున్నారు ఇచ్చట వాటిని సంగ్రహముగా సమీక్షించుకొందము

సంస్కృతభాషా సాహిత్యముల ఉత్పత్తి వికాసములను పరి శీలించినచో సూత్రవాఙ్మయము ఒక నిర్దిష్టకాలమునందు అభివృద్ధి చెందినట్లు తెలియుచున్నది సామాన్యముగదర్శనములన్నియు మొదట సూత్రరూపముగనే రచించబడినవి సూత్రవాఙ్మయమునకే శిరోమణి యనదగు పాణిని రచన "అష్టాధ్యాయి" వలె యోగదర్శనముకూడ పతంజలిచే సూత్రరూపమున రచించబడినది కాని "అష్టాధ్యాయి" లోని సూత్రములకు యోగదర్శన సూత్రములకు భేదము స్పష్టముగా కనపడుచున్నది పాణిని సూత్రములు అతి సంక్షిప్తములు యోగ దర్శనమునందలి సూత్రములు అర్థగాంభీర్యమునందు తక్కువ

---

35 సాంఖ్యయోగకోశః, ప్రస్తావన దామోదరశర్మ పు 2-8

కాకపోయినను అష్టాధ్యాయి సూత్రములవలె సంక్షిప్తములు కాక దీర్ఘతరములై యున్నవి దీనినిబట్టి యోగదర్శనము అష్టాధ్యాయి కాలమునకు సమీపాంతరమున రచించబడినదని భావించుటకు వీలగుచున్నది అష్టాధ్యాయి క్రీ పూ 7వ శతాబ్ధమునకంటె ముందే వ్రాయబడినట్లు అంగీకరించబడినది కనుకయోగసూత్రములు క్రీ పూ 7వశతాబ్దమునకు తరువాత రచించబడి యుండునని ఊహింపబడుచున్నది

సంస్కృత సాహిత్యమున ఇతిహాస పురాణములన్నియు శ్లోక రూపముననే ఏర్పడినవి వైదికరంగమున ఉపనిషత్ కాలానంతరము (800 B C - 600 B C) ఈ శ్లోకరూప వాఙ్మయము ఏర్పడినట్లు భావించబడుచున్నది వేదాంగసాహిత్యము దరిదాపుగా గద్యరూపము ననే యున్నది కనుక ఇతిహాస పురాణకాలమునకు ముందు ఉపనిషత్కాలమునకు తరువాత ఈ మధ్యకాలమునందు సూత్రవాఙ్మయము ఏర్పడి యుండుననుటకు ఆధారములు కనబడుచున్నవి మహాభారతము "జయ" మనుపేర క్రీ పూ 5వ శతాబ్దమున ఏర్పడినదని విమర్శకుల అభిప్రాయము కాబట్టి క్రీ పూ 5వ శతాబ్దమునకు ముందే యోగదర్శనము ఏర్పడియుండునని కొందరు ఊహించుచున్నారు [36]

కె ఎ బహదూర్ షడ్దర్శనముల కాలమునుగూర్చి విచారించుచు సాంఖ్య-న్యాయ దర్శనములు క్రీ పూ 6వ శతాబ్దమందును, పూర్వ మీమాంస–వేదాంత దర్శనములు క్రీ పూ 5వ శతాబ్దమునందును, యోగ వైశేషిక దర్శనములు క్రీ పూ 3వ శతాబ్దమునందును, రచించ

---

36 వేంకటావధాని, దివాకర్ల, విజ్ఞానసర్వస్వము Vol VI తెలుగుభాషా సమితి, హైదరాబాదు 1961 పు 214

బడినవని యుక్తియుక్తముగా నిరూపించెను. 37

ఎస్ కె దాస్ పతంజలిమహర్షి క్రీస్తుపూర్వము రెండవశతాబ్దము నకు చెందినవాడని భావించెను 38

ఆచార్య త్రివిక్రమ యాదవశర్మ తన చరక సంహిత ఉపోద్ఘాతమున యోగదర్శనకర్తయైన పతంజలి కాలము క్రీ పూ 2వ శతాబ్దమని భావించెను. పతంజలి పాటలీపుత్రమును రాజధానిగా మగధదేశము నేలిన పుష్యమిత్రుని తన మహాభాష్యమున పేర్కొనినాడు కనుక ఆతడు పుష్యమిత్రునికి సమకాలికుడై యుండవచ్చును. పుష్యమిత్రుని పరిపాలనకాలము క్రీ పూ 2వ శతాబ్దమని చరిత్రకారుల నిర్ణయము. కనుక యోగదర్శనము క్రీ పూ 2వ శతాబ్దమునాటిది 3

ఎస్ ఎన్ దాస్‌గుప్త యోగదర్శనమునుగూర్చి ఇట్లు అభిప్రాయపడెను—

యోగసూత్రములలోని మొదటి మూడు ప్రకరణములు బౌద్ధమతము పూర్తిగ అభివృద్ధి చెందకముందే రచింపబడినవి. హిందూ బౌద్ధ, జైనసంప్రదాయుల మధ్య ఏర్పడిన వాగ్వాదములలో ఒకరిసిద్ధాంతములను వేరొకరు పరిగ్రహించకూడదను భావము ఏర్పడకముందే యోగ

---

37 'All the six systems are an ancient origin. The Sankhya and the Nyaya are the oldest dating back to the 6th C B C, following by the Purva Meemamsa and Uttara Meemamsa (Vedanta) 5 C B C, and the Yoga and Vaiseshika the 3rd C B C" The wisdom of yoga p 10

38 Das S K Glimpses of Divine light, Intellectual Publishing House, Delhi 1981 p 82

39 చ సం ఉపోద్ఘాతము పు 8

దర్శనమునందలి మొదటి మూడుపరిచ్ఛేదములు రచించబడినవి కావున యోగదర్శనమునందలి మూలగ్రంథమైన మొదటిమూడుపరిచ్ఛేదములు క్రీ పూ 2వ శతాబ్దమునందు రచించబడియుండిననుటకు అవకాశము కలుగుచున్నది నాల్గవప్రకరణమున బౌద్ధాది దర్శనప్రసక్తియున్నట్లు స్పష్టముగా తెలియుచున్నది కనుక యోగదర్శన ప్రారంభము క్రీ పూ 2వ శతాబ్దమునందే అని అనుకొనవచ్చును 40

ప్రొఫెసర్ ఎ మెక్డోనల్ మహాభాష్యకర్తయగు పతంజలియే యోగదర్శనకర్తయనియు, అతడు క్రీ పూ 2వ శతాబ్దము నాటి వాడనియు తలంచెను 41

ప్రొఫెసర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ మహాభాష్య కర్తయగు పతంజలియే యోగసూత్రకర్తయని నిరూపించబడలేదనియు కొందరు యోగసూత్రములు క్రీ పూ 4వ శతాబ్దమునకు చెందినవని భావించి నప్పటికిని చాలామంది అవి క్రీ పూ 2వ శతాబ్దముననే వ్రాయబడినట్లు నిర్ణయించిరనియు తెలియజేసెను 42

ఇంకను యోగదర్శన కర్తయైన పతంజలిని గూర్చి బోట్ లింక్ (Both lingk) క్రీ పూ 250 సంవత్సర మనియు మాక్స్ముల్లర్ (Maxmuller) క్రీ పూ 200 సం॥ మనియు, వేబర్ (Weber) క్రీ పు 140 సం॥ లనుండి క్రీ శ 60 సం॥ మధ్య కాలమనియు, గోల్డుస్టకర్ (Gold Stucker) క్రీ పూ 140 సం॥ల నుండి 120 సం॥ ములోపుల అనియు అభిప్రాయపడిరి

---

40 A History of Indian Philosophy Vol I P 212

41 Macdonel, A A history of sanskrit literature Varanasi 1971 p 385

42 Radhakrishnan, S Indian philosophy Vol 2 London 1948 p 338

ఈ అభిప్రాయములన్నింటిని క్రోడీకరించుచు రామ ప్రసాద్ క్రీ పూ 3వ శతాబ్దము పతంజలి కాలమని నిరూపించెను 43

పండిట్ ఎన్ భాష్యాచార్య బుద్ధుని నిర్వాణము క్రీ పూ 543 వ సంవత్సరము కనుక యోగదర్శనకాలము క్రీ పూ 949 కాని 973 కాని అయి యుండవచ్చునని చైనా దేశస్థులు విశ్వసించుచున్నారనియు కాన పతంజలి కాలము కూడ దీనినిబట్టి వెనుకకు జరుగవలసి యుండు ననియు భావించెను. ఆయన దృష్టిలో పతంజలి క్రీ. పూ 10 వ శతాబ్దమున యోగదర్శనమును రచించెను 44

స్వామి వివేకానంద ఇంకను కొంచెము ముందు కాలమునకు పోయి క్రీ పూ 1400 సం॥ల ప్రాంతమున హిందూ దేశమున పతంజలి యను తత్త్వవేత్త యుండెననియు మనస్తత్వ శాస్త్రమునకు సంబంధించిన సిద్ధాంతములను అతడు సేకరించెననియు చెప్పెను 45

---

43 The Age of patanjali is now generally fixed at three centmuries before christ

Rama prasad, patanjali yogasutras, Introduction P 1

44 Chinese believe that Nirvana of Sakyamuni took place in 949 or 973 BC instead of in 543 BC

భాష్యాచార్య ఎన్ సర్వసిద్ధాంతసారకము పు 186

45 There flourished in India a great philosopher patanjali by name He collected all the facts evidences and researehes in psychology and took advantage of all the experiences accumalated in the past

The complete works Vol 2 p 27

ఇంతవరకు యోగదర్శనము క్రీస్తుకు పూర్వమే పతంజలిచే రచింపబడినదని వాదించు వారి అభిప్రాయములను సంగ్రహముగా తెలిసికొంటిమి ఇక ముందు యోగదర్శనము క్రీస్తు పుట్టిన తర్వాత రచించబడినదను వారి అభిప్రాయములను సంగ్రహముగా తెలిసి కొందము

పతంజలి క్రీస్తు పుట్టుకకు తరువాతకాలమునకు సంబంధించిన వాడని అభిప్రాయపడిన వారిలో పాశ్చాత్యులు ఎక్కువ మంది కలరు హెర్మన్ జాకొబి క్రీ శ 450వ సం॥న యోగదర్శనము రచించబడినదని అభిప్రాయపడెను [46] హెరాల్డ్ స్మిత్ యను నతడుకూడ జాకోబి అభిప్రాయముతో ఏకీభవించుచు క్రీ శ అయిదవ శతాబ్దమున పతంజలి యోగదర్శనమును రచించెనని చెప్పెను [47]

ఎ బి కీత్ (A B keith) తన కర్మ మీమాంస యను గ్రంథమున క్రీస్తు తరువాత 4వ శతాబ్దమునకు సంబంధించిన బౌద్ధవిజ్ఞాన వాదము యోగ సూత్రమునందు కనబడు చుండుటచే ఇది క్రీ శ 4 వ శతాబ్దమునకు సంబంధించినదని అభిప్రాయపడెను మరియు మహాభాష్యకర్తయగు పతంజలికి యోగ సూత్రకర్తయగు పతంజలికి అభేదమును నిరూపించు సంప్రదాయ వాదమును అతడు అంగీకరించుట లేదు [48]

---

46 Encyclopaedia of Religion and Ethics
Vol 12 p, 851

47, సర్వసిద్ధాంతసౌరభము పు 183

48 The yoga Sutra is not an early work it seems to recognise the Vijnanavāda school of Buddhism, which in all probability, belongs to the 4th C A D and the popular identification of patanjali with the author of the Mahābhāshya is clearly untenable
Keith A B karmamimamsa p 5

జె హెచ్ ఉడ్స్ యను విమర్శకుడు యోగదర్శన కాలమును క్రీ॥ శ 300–500 ల మధ్య కాలమని ప్రతిపాదించెను 49

వారియుణ్ణ, హెర్మన్ జాకోబి అభిప్రాయముతో ఏకీభవించుచు పతంజలి క్రీ॥ శ 450 వ సం॥ న యోగదర్శనమును రచించెననియు, క్రీ॥ శ 500 సం॥ న వ్యాసుడు దానికి భాష్యము వెలయించెననియు క్రీ॥ శ 1000 వ సం॥న భోజుడు దానికి వృత్తిని రచించెననియు తన గ్రంథమున వ్రాసెను 50

జాన్ హోండా (John Honda) తన భారతీయ సాహిత్య చరిత్రలో పతంజలిని గూర్చి వ్రాయుచు మహాభాష్య కర్తయగు పతంజలి క్రీ॥ పూ 150 సం॥ లకు సంబంధించిన వాడనియు, కొందరు ఇతడే యోగదర్శనమును, ఒక ఆయుర్వేద గ్రంథమును వ్రాసినట్లు ఊహించుచున్నారని, నామ సామ్యముచే ఇద్దరిని ఒకే వ్యక్తిగా పేర్కొనుట ఉచితము కాదని ప్రతిపాదించెను 51

ఇంత వరకు పతంజలి అతని రచనయగు యోగదర్శనము క్రీస్తు పూర్వపు కాలమునకు సంబంధించినదని నిరూపించిన వారి అభిప్రాయములను క్రీస్తుతర్వాత కాలమునకు సంబంధించినదియను వారి అభిప్రాయములను సంగ్రహముగా పరిశీలించితిమి పూర్వపుప్రకరణములో నిర్ణయించినట్లు వ్యాకరణ మహాభాష్య కర్తయగు పతంజలియె

---

49 A History of Indian philosophy Vol I P 233

50 Out lines of Indian philosophy p 270

51 A History of Indian literature Vol II pp 153—164

యోగదర్శనమును కూడ రచించెనని ఆయన క్రీ పూ 2వ శతాబ్దమున జీవించియుండెనని అభిప్రాయపడు ఎస్ ఎన్ దాస్ గుప్త సిద్ధాంతము అన్నింటిలోను సమంజసముగా కనబడుచున్నది ఈ సిద్ధాంతమునకు పూర్వాపర సందర్భ విరోధము కనబడుటలేదు. కాబట్టి మహాభాష్య కర్త యగు పతంజలియే క్రీ పూ 2 వ శతాబ్దమున యోగదర్శనమును రచించి యుండవచ్చునని భావించవలసినది

3 1 7 యోగదర్శన ప్రతిపాద్యము

భారతీయ దర్శన వాఙ్మయములో యోగదర్శనమునకు విశిష్ట స్థానము కలదు తన వరకు గల యోగశాస్త్ర సిద్ధాంతములను సంగ్రహించి సూత్రరూపమున పతంజలి చేసిన రచనకే యోగ దర్శనమని పేరు పతంజలికి ముందుగనే కొన్ని యోగసిద్ధాంతములు హిరణ్యగర్భాదులచే ప్రవర్తింపచేయబడి ప్రచారములో నున్నవి. వాటిని అనుశాసించినవారు పతంజలి[52] ఇందు నాలుగుపాదములు కలవు 1 సమాధిపాదము లేక యోగపాదము 2 సాధనపాదము 3 విభూతిపాదము 4 కైవల్యపాదము ఈ నాలుగుపాదములలో అష్టాంగ సహితమైన యోగముద్వారా నిరుద్ధమైన చిత్తవృత్తులుగల సాధకులు కైవల్యమును పొందు యోగమార్గము వివరింపబడినది

3 1 7 1 సమాధిపాదము

దీనిని యోగపాదమని కూడ పిలుతురని ముందే చెప్పబడినది "యుజ—సమాధౌ" యను ధాతువునుండి యోగశబ్ద మేర్పడినది అందు వలననే "సమాధి" "యోగ" శబ్దము లకు అర్థము సమానమగుటవలన దీనిని సమాధి పాదమనియు, యోగపాదమనియు పిలుచుచున్నారు.

---

52 అథ యోగానుశాసనమ్ । యో ద 1 1

ఇందు ఏబదిఒక్క సూత్రములు కలవు ఈపాదమునందు సంప్రజ్ఞాత – అసంప్రజ్ఞాత సమాధులు సంపూర్ణముగ వివరించబడినవి సమాధి యనగా చిత్తధర్మము సత్త్వరజస్తమో గుణములతోకూడి యున్న చిత్తము 1 క్షిప్తము 2 మూఢము 3 విక్షిప్తము 4 ఏకాగ్రము 5 నిరుద్ధము అను పంచభూమికలు కలదగును ఇందు మొదటి మూడు ధర్మములను వదలి ఏకాగ్రస్థితిని పొందినపుడు సంప్రజ్ఞాత సమాధి యనబడను నిరుద్ధమైనపుడు అసంప్రజ్ఞాత సమాధి స్థితిని పొందును

వృత్తులు 1 ప్రమాణము 2 విపర్యయము 3 వికల్పము 4 నిద్ర 5 స్మృతియని ఐదు విధములు ఇవియే మనోవ్యాపారములు అవి క్లిష్టాఽక్లిష్టభేదముచే రెండు విధములు అభ్యాసవైరాగ్యములచే వృత్తులను నిరోధించవచ్చును ఈవృత్తులను నిరోధించుటద్వారా ఏకాగ్రస్థితి కలిగి సంప్రజ్ఞాతస్థితి ఏర్పడును బాహ్యవస్తువులను స్పష్టముగా గోచరింపజేయు భావనావిశేషము సంప్రజ్ఞాత సమాధి వితర్క–విచార–ఆనంద–అస్మిత భేదముచే ఈ సమాధి నాలుగురకములు నిరుద్ధస్థితి కలిగినచో అసంప్రజ్ఞాత సమాధి యుండును దీనికే నిర్బీజసమాధి యనికూడ పేరు ఈశ్వరధ్యానము వలన కూడ సమాధిలాభముకలుగును ఋతంభరా ప్రజ్ఞద్వారా ఈ నిర్బీజసమాధిని సాధింపవచ్చును

3 1 7 2 సాధనపాదము :

సాధనపాదమున ఏబదిఐదు సూత్రములు కలవు 1 తపస్సు 2 స్వాధ్యాయము 3 ఈశ్వర ప్రణిధానము ఈ మూడింటిని క్రియాయోగమందురు దీనివలన అవిద్యాదిక్లేశములు నశించి సమాధి లాభము కలుగును 1 అవిద్య 2 అస్మిత 3 రాగము 4, ద్వేషము 5 అభినివేశము అని క్లేశములు అయిదువిధములు వీటిని విపర్యయము అనియు చెప్పుదురు

చిత్తనిరోధమునకు ఉపయోగించునవి అష్టాంగములు 1 యమము 2 నియమము 3 ఆసనము 4 ప్రాణాయామము 5 ప్రత్యాహారము 6 ధారణము 7 ధ్యానము 8 సమాధి అని వాటి పేర్లు ఈ అష్టాంగములలో మొదటి నుండి అయిదింటి వరకు సాధనపాదము ప్రతిపాదించినది

3 1 7 3 విభూతిపాదము I

ఆత్మజ్ఞానమునకు అంతరంగ సాధనములు – ధారణ, ధ్యానము సమాధి వీనికి సంయమమనిపేరు బాహ్యాంగములైన యమాదుల కంటె అంతరంగములైన ధారణాదులు చాలా ముఖ్యమైనవి సంయమము స్థిరమైనచో "ఋతంభర" అను ప్రజ్ఞ కలుగును[53] దీనివలన ఏకాగ్రతసిద్ధించి సంప్రజ్ఞాత సమాధి కలుగును

యోగికి ధర్మ-లక్షణ-అవస్థా పరిణామములను మూడింటియందు సంయమము కలిగి భూతభవిష్యద్వర్తమానముల సాక్షాత్కారము కలుగును విభూతిపాదము సంయమముద్వారా యోగి సాధించు అనేక సిద్ధులను ప్రతిపాదించుచున్నది ఇందులో కొన్ని ముఖ్యమైన సిద్ధులు–

1 పశుపక్ష్యాదుల సంభాషణలను తెలుసుకొనుట
2 పూర్వజన్మ జ్ఞానము
3 తన శరీరమును ఇతరులకు కనబడకుండా చేయుట
4 మైత్ర్యాది బలములనందుట
5 దూరస్థవస్తు సాక్షాత్కారము
6 సర్వజ్ఞత్వము
7 పరకాయ ప్రవేశము

---

53 తజ్జయాత్ప్రజ్ఞాలోకః । యో ద 3 5

8 అణిమాది శక్తులు
9 పంచభూత వశీకరణము
10 ఇంద్రియ జయము

3 1 7 4 కైవల్యపాదము :

యోగదర్శనము నందలి నాల్గవపాదము కైవల్యపాదము. ఇందు ముప్పదిమూడు సూత్రములు కలవు. ఈ పాదప్రారంభమున అయిదువిధములైన సిద్ధులు నిరూపించబడినవి. అవి 1 జన్మసిద్ధి 2 ఓషధిసిద్ధి 3 మంత్రసిద్ధి 4 తపస్సిద్ధి 5 సమాధిసిద్ధి. సిద్ధు లన్నింటికి సమాధి హేతువగుచున్నది.

ఈపాదమున యోగిచిత్తము, చిత్తలక్షణములు వివరింపబడినవి. పుణ్యపాపరూప కర్మఫలము, స్మృతి సంస్కారవృత్తి, ధర్మధర్మి స్వరూపము, ఆత్మవివేకజ్ఞానము, వ్యుత్థాన సంస్కారనాశము, విశోక సిద్ధి, ధర్మమేఘసమాధిసిద్ధి, పరిణామక్రమము, స్వస్వరూపస్థితి, త్రిగుణరాహిత్యస్థితియగు కైవల్యము ప్రతిపాదించబడినవి.

చిత్తవృత్తినిరోధముద్వారా సంప్రజ్ఞాత అసంప్రజ్ఞాత సమాధు లను సాధించి యోగియై కైవల్యమును పొందుటకు కావలసిన మార్గమును యోగదర్శనము ఈ నాలుగుపాదములలో నిరూపించు చున్నది.

3 1 8 యోగాంగములు

యోగమునకు ఎనిమిది అంగములు ఉండుటచే దీనిని అష్టాంగ యోగమని ఎందురు 54 అష్టాంగములు ఇవి—

---

54 యమనియమాసన ప్రాణాయామ ప్రత్యాహారధారణాధ్యాన సమాధయోఽష్టావంగాని యోద 2 29

1 యమము
2 నియమము
3 ఆసనము
4 ప్రత్యాహారము
6 ధారణము
7 ధ్యానము
8 సమాధి

3 1 6 1 యమము

"అహింసా సత్యాస్తేయ బ్రహ్మచర్యా పరిగ్రహాయమాః" (2 30) యమము. అయిదువిధములు 1 అహింస 2 సత్యము 3 అస్తేయము 4 బ్రహ్మచర్యము 5 అపరిగ్రహము

1 అహింస — ప్రాణులను హింసించకుండుట
2 సత్యము — మనఃపూర్వకముగా సత్యము పలుకుట
3 అస్తేయము — ఇతరుల సొమ్మును అపహరించకుండుట
4 బ్రహ్మచర్యము — ఇంద్రియ నిగ్రహము కలిగియుండుట
5 అపరిగ్రహము — ఇతరుల నుండి దేనిని తీసుకొనకుండుట

యోగసాధనలో ప్రథమాంగమగు యమమును ఆత్మ్యసపూర్వకము గా ఆచరించి కృతకృత్యుడై రెండవఅంగమైన నియమమును ఆచరించుటకు ప్రయత్నించవలయును ఈ యమమును ఆచరించుటకు జాతి దేశ కాలసమయములను గూర్చి ఆలోచించవలసిన పనిలేదు దీనిని అన్ని జాతులవారును, అన్ని ప్రదేశములలోను, అన్ని కాలములలోను అన్ని సందర్భములలోను ఆచరించవీలగును కాన దీనిని మహా వ్రతము అందురు 55

---

55 ఏతే జాతి దేశ కాల సమయానవచ్ఛిన్నాః సార్వభౌమాః మహావ్రతమ్। యోగ ద 2 31,

3 1 8 2 నియమము

"శౌచ సంతోష తపః స్వాధ్యాయేశ్వర ప్రణిధానాని నియమాః"
(2 32)— నియమములు అయిదు విధములు అవి— 1 శౌచము 2 సంతోషము 3 తపస్సు 4 స్వాధ్యాయము 5 ఈశ్వరప్రణిధానము

1 శౌచము — శౌచమనగా శుచిగా నుండుట ఇది 1 బాహ్య శౌచము 2 అంతరశౌచము అనిరెండువిధములు బాహ్య శౌచమనగా శరీరమును స్నానము మొదలైన వాటిచే శుద్ధిచేయుట అంతరశౌచ మనగా మైత్ర్యాదిపరికర్మలచే చిత్తమలమును పోగొట్టుకొనుట 56

2 సంతోషము — ఎల్లప్పుడును సంతోషముగా నుండి తనకు అందుబాటులో లేని దానిని కోరకుండుట

3 తపస్సు — తపస్సు అనగా ఆకలిదప్పులు, శీతోష్ణములు మొదలగు ద్వంద్వమును సహించుట కృచ్ఛ్ర చాంద్రాయణ సాంతపనాది వ్రతముల నాచ రించుట

4 స్వాధ్యాయము— స్వాధ్యాయమనగా మోక్షోపకారకములగు శాస్త్రములకు అధ్యయనము చేయుట, ప్రణ వమును జపించుట

5 ఈశ్వర ప్రణిధానము — ఈశ్వర ప్రణిధానమనగా పరమగురువు పరా త్పరుడైన పరమేశ్వరునకు సర్వ కర్మలను సమర్పించుట 57

---

56 వితర్క బాధనే ప్రతిపక్షభావనమ్ । యో ద 2 33

57 శయ్యాసనస్థోఽథ పథి వ్రజన్వా
స్వస్థః పరిక్షీణ వితర్క జాలః ।
సంసార బీజక్షయ మీక్షమాణః
స్యాన్నిత్యయుక్తోఽమృతభోగభాగీ ॥ సాం ప్ర,యో ద 28,2

హింసాదులు యోగవిరోధులు వాటియందు ప్రవర్తించకుండ అహింసాది యమ-నియమములను ఎప్పుడు భావన చేయుటవలన యోగము సిద్ధించును 58

3 1 8 3 ఆసనము

"స్థిర సుఖమాసనమ్" (2 46) నిశ్చలముగా సుఖముగా కూర్చొనుట ఆసనమగును పతంజలి యోగసూత్రములయందు ఆసనముల పేర్లను పేర్కొనలేదు కాని వ్యాసుడు సాంఖ్యప్రవచన భాష్యమున పదమూడు ఆసనములను పేర్కొనెను అవి— 1 పద్మాసనము 2 వీరాసనము 3 భద్రాసనము 4 స్వస్తికాసనము 5 దండాసనము 6 సోపాశ్రయము 7 పర్యంకము 8 క్రౌంచనిషదనము 9 హస్తినిషదనము 10 ఉష్ట్రనిషదనము 11 సమసంస్థానము 12 స్థిరసుఖము 13 యథాసుఖము ఆసనసిద్ధి కలిగిన యోగికి శీతోష్ణాది ద్వంద్వములవలన బాధ ఉండదు

3 1 8 4 ప్రాణాయామము ।

"తస్మిన్ సతి శ్వాస ప్రశ్వాసయోర్గతి విచ్ఛేదః ప్రాణాయామః" (2 49) ఆసనసిద్ధి కలిగిన తరువాత శ్వాస-ప్రశ్వాసల సంచారమును నిరోధించుటకు ప్రాణాయామమని పేరు ఇది మూడు రకములు— 1 రేచకము 2 పూరకము 3 కుంభకము ప్రాణాయామము దేశ కాల-సంఖ్యా నియతితో మరల మూడువిధములుగానుండును అదియే మరల దీర్ఘము, సూక్ష్మము అని ఆరువిధములగును 59

---

58 వితర్కబాధనే ప్రతిపక్షభావనమ్ । యో ద 2 33

59 స తు బాహ్యాభ్యన్తర స్తంభవృత్తిర్దేశకాల సంఖ్యాభిః పరిదృష్టో దీర్ఘసూక్ష్మః॥ యో ద 2 50

1 దేశక్లప్తము — ముక్కునుండి పన్నెండు అంగుళముల వరకు శ్వాసను విడచుట

2 కాలక్లప్తము — 16 మాత్రల కాలము రేచకమును, 32మాత్రల కాలము పూరకమును 64 మాత్రల కాలము కుంభకము ను చేయుట

3 సంఖ్యాక్లప్తము— రేచక - పూరక - కుంభకములను దినమునకు ఇన్నిమార్లు అని లెక్కించిచేయుట

దేశదీర్ఘము — ముక్కునుండి 16 అంగుళాలు శ్వాసను విడచుట

కాలదీర్ఘము — శ్వాసను 24 మాత్రల కాలము విడచుట కాల దీర్ఘము

సంఖ్యాదీర్ఘము — రేచకాదులను పూర్వము నిర్ణయించుకొన్న సంఖ్యకంటె ఎక్కువచేయుట

అనకొన్నదానికంటె హెచ్చుగ చేయుట దీర్ఘము అనుకొన్న దానికంటె తక్కువగాచేయుటసూక్ష్మము దీనినే వైకృతప్రాణాయామ మందురు కేవల కుంభకము - రేచకపూరకములను వదలి కేవల కుంభకమునందే యుండుట నాల్గవ ప్రాణాయామము (యో ద 2 51) ఇదియే యోగాంగము ప్రాణాయామమువలన చిత్తమునందు సాత్త్విక భాగమును ఆవరించిన మలినము నశించి బుద్ధికి ప్రకాశ మేర్పడును 60 ప్రాణాయామమువలన నిర్మలమైన చిత్తము ఎచ్చట నిల్పిన నచ్చట స్థిరముగా నిల్చును

**3 1 8 5 ప్రత్యాహారము**

"స్వవిషయా సంప్రయోగే చిత్తస్వరూపానుకార ఇన్ద్రియాణాం ప్రత్యాహారః (2 54) ఇంద్రియములను తమతమ విషయముల వెంట పోనీయక నిర్మలమైన చిత్తమునకు మరల్చి తమ తమ స్థానములందు నిల్చునట్లు చేయుటయే ప్రత్యాహారము

---

60 తతః క్షీయతే ప్రకాశావరణమ్। యో ద 2 52

దీనివలన ఇంద్రియములు స్వాధీనమై చిత్తము ధ్యానమునందు స్థిరముగా నిల్పుటకు అవకాశము కలుగుచున్నది

3 1 8 6 ధారణ :

“దేశబన్ధశ్చిత్తస్య ధారణా” (3 1) నాభి చక్రాది ప్రదేశముల యందు చిత్తము చలించకుండా నిల్పుటకు ధారణయని పేరు

యోగాభ్యాసము చేయువాడు మూలాధారము, స్వాధిష్ఠానము నాభిచక్రము, హృత్పుండరీకము, భ్రూమధ్యము, నాసికాగ్రము, జిహ్వాగ్రము మొదలగు అంతరస్థానములందుగాని బాహ్యప్రకృతిలోని ఏదో ఒక వస్తువునందు గాని చిత్తమును నిలువవలెను అట్లు నిలుపుటనే ధారణ అందురు

3 1 8 7 ధ్యానము

“తత్ర ప్రత్యయైక తానతా ధ్యానమ్”(3-2) ధారణా స్థలమున తాను ధ్యానించు వస్తువుకంటె భిన్నమైన వస్తువును మనస్సులోనికి రానీయక ఒకే వస్తువును భావించుట ధ్యానమగును ధ్యానించుచున్న వస్తువును మరువకుండుట దీని స్వరూపము ఈ స్థితి రావలెనన్నచో యమాద్యంగములయందు సిద్ధిని ప్రథమమున సంపాదించవలెను

3 1 8 8 సమాధి

“తదేవార్థమాత్ర నిర్భాసం స్వరూపశూన్యమివ సమాధిః” (3 3) ధ్యానము ధ్యానించు వస్తువుల స్వరూపముగా పరిణమించి ధ్యానము లేకుండాపోవుటయే అనగా “నేను ధ్యానించుచున్నానని” కూడ మరచి పోవుటయే సమాధియగును

ధారణ-ధ్యానము-సమాధియును ఈ మూడును ఒకే విషయమున కూడియున్నచో సంయమమగును 61

---

61 త్రయమేకత్ర సంయమః। యో ద 3 4

ఇట్లు యోగదర్శనము నందలి నాలుగు పాదముల యందును యోగమును సాధించుటకు కావలసిన ఎనిమిది అంగములు అవాంతర విభాగములతో నిరూపించబడినవి

3 1 9 యోగ ప్రశంస

యోగశాస్త్రమునకు ప్రథమ ప్రవర్తకుడు హిరణ్యగర్భుడని మొదట పేర్కొంటిని తరువాత ఎందరో మహర్షులు దీనిని ప్రచారము చేసిరి ఈ యోగము యోగశిఖోపనిషత్తు, యోగచూడామణ్యుపనిషత్తు జాబాల దర్శనోప నిషత్తు, ఆత్మ పూజోప నిషత్తు, నారాయణ పరివ్రాజకోపనిషత్తు, యోగతత్త్వోపనిషత్తు, వరాహోపనిషత్తు, కఠోపనిషత్తు భగవద్గీత, మనుస్మృతి యాజ్ఞవల్క్యస్మృతి, దక్షస్మృతి, మహాభారతము, ఆదిత్య పురాణము స్కందపురాణము, కూర్మపురాణము మొదలగు గ్రంథముల యందు చక్కగా ప్రశంసింపబడినది

మోక్షము యోగసిద్ధి వలన కలుగు చున్నట్లు యోగశిఖోపనిషత్తు ప్రతిపాదించు చున్నది [62]

యోగులు చిత్తశాంతికొఱకు ప్రాణాయామము చేయుదురని ఆత్మపూజోపనిషత్తు చెప్పుచున్నది [63]

యోగమునకు ఎనిమిది అంగములని యోగియొక్క సహజావస్థ స్వయముగనే ప్రకాశించునని వరాహోపనిషత్తు తెలియజేయు చున్నది [64]

---

62 యోగాదేవ విముచ్యతే యో శి 1 55
63 యోగినశ్చిత్త శాన్త్యర్థం కుర్వన్తి ప్రాణరోధనమ్ ఆ పూ 4 44
64 యోగోహ్యష్టాంగ సంయుతః వ ఉ 5 10
యోగినః సహజావస్థా స్వయమేవ ప్రకాశతే. అందులోనే 2 77

నారాయణ పూర్వతాపన్యుపనిషత్తు యోగులకు యోగాభ్యాస సిద్ధివలన యోగలక్ష్మి కలుగునని చెప్పు చున్నది 65

ధారణా సిద్ధి వలన యోగి శరీరమున సుగంధ మేర్పడు చున్నదని యోగతత్వోప నిషత్తు వివరించుచున్నది 66

యోగ శిఖోపనిషత్తు యోగ సిద్ధిలేని జ్ఞానము మోక్షోపాయముగ పనికి రాదను చున్నది 67

యోగాభ్యాసము చేయుచు స్వధర్మరతుడైన వాడు ప్రాణాయామము ద్వారానే జ్ఞానము వలన మోక్షము నందగలడని జాబాల దర్శనోపనిషత్తు నిరూపించుచున్నది 68

ఇంద్రియజ్ఞానములు మనస్సుతో కూడ స్థిరముగా నుండి బుద్ధి చలించ కుండా యుండినచో ఇంద్రియ ధారణ రూపమగు యోగమున వచ్చునని కఠోపనిషత్తు చెప్పు చున్నది 69

భగవద్గీతలో యోగమును గూర్చిన ప్రశంస బహు

---

65 యోగినాం యోగలక్ష్మీర్భవతి। నా పూ తా 2 1

66 యోగినోఽఙ్గే సుగంధశ్చ జాయతే బిందు ధారణాత్
యో త 6 2

67 యోగేన రహితం జ్ఞానం నమోక్షాయ భవేద్విధే యో 3 1 1

68 యోగాభ్యాసరతో నిత్యం స్వధర్మ నిరతశ్చయః
ప్రాణ సంయమనే నైవజ్ఞానాన్ముక్తి ర్భవిష్యతి॥ జా. ద 6 ।4

69 యదా పంచావతిష్ఠన్తే జ్ఞానాని మనసా సహ।
బుద్ధిశ్చన విచేష్టిత తామాహుః పరమాం గతిమ్॥
తాం యోగమితి మన్యన్తే స్థిరామింద్రియ ధారణమ్।
క ఉ 6 10-11

విధముల70 సమత్వమే యోగమని కర్మకౌశలమే యోగమని యోగ స్వరూపముగూడ అందువివరించ బడినది 71

పరమాత్మ యోగముచే భూత భవిష్యత్తులను తెలిసికొని భౌతిక శరీరమును, కారణ శరీరమును పరిత్యజించి యోగి బంధవిముక్తుడగు చున్నాడు 72

యాగము, ఆచారము దమము, అహింస, దానము, స్వాధ్యా యము మొదలగు కర్మల కంటె యోగముతో ఆత్మదర్శనము చేయుట గొప్ప ధర్మమని యాజ్ఞవల్క్యస్మృతి చెప్పుచున్నది 73

బ్రాహ్మణుడు అగ్నిష్టోమాది సమస్తకర్మలనుపరిత్య జించి యోగాభ్యాసము చేయుచు శాంతముగ నున్నచో పరబ్రహ్మప్రాప్తకలు గును. బ్రహ్మ,క్షత్రియ వైశ్య శూద్రులకు, స్త్రీ లకు గూడశాంతికి మోక్ష మునకు యోగము తప్ప వేరొక ఉపాయము లేదని మాతంగ మహర్షి

---

70 యుంజన్నేవం సదాత్మానం యోగీ నియత మానసః।
శాంతిం నిర్వాణపరమాం మత్సంస్థామధిగచ్ఛతి ॥
భ గీ 6 15

71 సమత్వం యోగ ఉచ్యతే
యోగః కర్మసు కౌశలమ్ భ గీ 2 48 2 50

72 భూత భావ్యానవేక్షేత యోగేన పరమాత్మనః।
దేహ ద్వయం విహాయాశు ముక్తోభవతి బంధనాత్॥
పాతంజల యోగశాస్త్రము, పీఠిక పు 13

73 ఇజ్యాచార దమాహింసా దాన స్వాధ్యాయ కర్మణామ్।
అయంతు పరమోధర్మః యద్యోగేనాత్మ దర్శనమ్॥
యా స్మృ 1 8

చెప్పినట్లు చెప్పుదురు [74]

నవయువతి తోడి సంభోగ సౌఖ్యమువలె బ్రహ్మను అనుభవించ వలెనేకాని మాటలలో చెప్పుటకు వీలుకాదు పుట్టు గుడ్డివాడు ఘటమును తెలిసికొనలేనట్లు యోగికాని వాడు బ్రహ్మను తెలిసికొనలేడని దక్షస్మృతి తెలియజేయుచున్నది [75]

ఆదిత్య పురాణమున "యోగము వలననే జ్ఞానము కలుగుచున్న దనియు, నాయందు ఏకాగ్ర చిత్తమును కలిగి యుండుటయే యోగ మనియు" భగవంతుడు చెప్పినాడు [76]

ఆత్మజ్ఞానము వలననే ముక్తి కలుగు చున్నదనియు, ఆ యాత్మ జ్ఞానము యోగము ద్వారానే సిద్ధించు చున్నదనియు స్కంద పురాణము నందున్నది [77]

---

74 అగ్నిష్టోమాదికాన్ సర్వాన్ విహాయ ద్విజసత్తమః।
యోగాభ్యాసరతః శాన్తః పరం బ్రహ్మాధిగచ్ఛతి॥
బ్రాహ్మణ క్షత్రియ విశాం స్త్రీ శూద్రాణాం చ పావనమ్।
శాన్తయే కర్మణామన్యద్యోగాన్నాస్తి విముక్తయే॥
పాతంజల యోగశాస్త్రము పీఠిక పు 14

75 స్వసంవేద్యం హి తద్బ్రహ్మ కుమారీ స్త్రీ సుఖం యథా।
అయోగీ నైవ జానాతి జాత్యన్ధో హి యథా ఘటమ్॥
ద స్మృ 7 24 25 పు 374

76 యోగాత్సంజాయతే జ్ఞానం యోగో మయ్యేక చిత్తతా।
పాతంజల యోగశాస్త్రము, పీఠిక పు 15

77 ఆత్మజ్ఞానేన ముక్తిః స్యాత్తచ్చ యోగాదృతే నహి।
నచ యోగశ్చిరం కాల మభ్యాసాదేవ సిద్ధ్యతి॥
అందులోనే పు 15

ఆశేషపాప సంతతిని యోగాగ్ని దహించగా నిర్మలమైనజ్ఞానము కలుగును అట్లు కలిగిన జ్ఞానము వలననే నిర్వాణము సిద్ధించును 78

బుద్ధిమంతుడగు మానవుడు నివృత్తిమార్గము నందుండుటకు ఎప్పుడును యత్నించ వలయును అది యోగము వలననే సాధ్య మగును అంత కంటెను వేరొక సాధనములేదు భవతాప పరితప్తులకు యోగమే గొప్ప ఔషధము ఐహిక విషయముల యందు విరక్తి, భగ వంతుని యందుఅనురక్తి ఎవరికి ఉండునో వాడు సమస్తక్లేశములను యోగాగ్నిచే భస్మీపటలము గావించు కొనగలడు నిర్వాణమును పొంద గలడు ఈ విషయమున సంశయ పడవలసిన పనిలేదని కూర్మ పురా ణము విశదీకరించు చున్నది 79

ఇట్లు యోగమును గూర్చి యోగాభ్యాసమును గూర్చి ఉపని షత్తులలోను, స్మృతులలోను, పురాణములలోను, ఇంకనుఇతరసాహిత్యము నందును అనేక విధములుగా ప్రశంసింపబడినది ఈప్రశంసలలో కేవల రాజయోగమే గాక ఇతర యోగముల ప్రసక్తికూడ కలదు

---

78, యోగాగ్నిర్దహతి క్షిప్రమశేషం పాపపంజరమ్
ప్రసన్నం జాయతే జ్ఞానం జ్ఞానాన్నిర్వాణ మృచ్ఛతి॥
కూ పు 2 11 2 ప 417

79 తదా యతేత మతి మాన్యథా స్యాన్నిర్వృతిః పరా।
యోగేన లభ్యతేసాతు నచాన్యేన తు కేనచిత్॥
భవ తాపేన తప్తానాం యోగోహి పరమౌషధమ్।
పరాఙ్గర ప్రసక్తాధీర్యస్య నిర్వేద సంభవా॥
స చ యోగాగ్నినా దగ్ధ సమస్తక్లేశ సంచయః॥
నిర్వాణ పరమః నిత్యం ప్రాప్నోత్యేవ న సంశయః॥
పాతంజలయోగశాస్త్రము, పీఠిక పు, 15

# 4. చతుర్థాధ్యాయము :

## 4.1 యోగదర్శనము – యోగపాఠము.

### 4.1.1 యోగదర్శనము :

దర్శనమనగా తత్త్వజ్ఞాన సాధనముగుశాస్త్రమని ఇదివరకు(3.1 ) పేర్కొంటిని. భారతీయ శాస్త్ర వాఙ్మయము ఆస్తిక- నాస్తిక -దర్శన భేదములతో రెండువిధములుగ నున్నది. అందు చార్వాక - బౌద్ధాదులు నాస్తిక దర్శనములు న్యాయ – వైశేషికాదులు ఆస్తిక దర్శనములు సుప్రసిద్ధమైన ఆస్తికదర్శనములలో యోగదర్శనమునకు విలక్షణమైన స్థానముకలదు. పతంజలిమహర్షి యోగదర్శన ప్రణేత. క్రీ.శ. 2వశతాబ్దమునపతంజలి యోగదర్శనమునురచించినట్లు పెక్కుమందివిమర్శకులు అంగీకరించియున్నారు. బ్రహ్మదేవుడుప్రవర్తింపజేసిన యోగమును[1]

---

1 యోగశాస్త్రస్య కర్తృత్వే విరించోఽధి కరిష్యతి। పా.సం.1.1.50

యాజ్ఞవల్క్యమహర్షి ప్రచారము చేయగా, పతంజలిమహర్షి సూత్ర రూపమున నాలుగుపాదములలో దర్శనముగా మనకందించెను

యోగదర్శనమును పతంజలి సమాధి సాధన విభూతి - కైవల్య పాదములను పేర్లతో నాలుగుభాగములుగా విభజించెను భారతీయ దర్శనములన్నియు మోక్షమను తురీయ పురుషార్థమును సాధించుటకు కావలసిన మార్గముల నుపదేశించినవి ఉపదేశించబడిన మార్గముల లోను, అనుసరించబడుసాధనలలోను బేధముండవచ్చును కానీసాధించ వలసిన లక్ష్యమునందు మాత్రము భారతీయాస్తిక దర్శనములకు బేధములేదు

యోగదర్శనము ననుసరించి కైవల్యరూప మోక్షప్రాప్తి కొరకు చిత్తవృత్తి నిరోధరూప యోగమావశ్యకము సాంగమగు యోగము నభ్యసించినచో కైవల్యము ప్రాప్తించును యమ – నియమాదులను అభ్యసించుటవలన, వైరాగ్యమును పెంచుకొనుటవలన, క్రమక్రమముగా ఇంద్రియజయము మనోజయము సిద్ధించును యోగసిద్ధిని పొందిన సంయమికి అనేకసిద్ధులు లేక విభూతులు అబ్బును వాటిని స్వార్థము నకు కాక లోకకల్యాణమునకు ఉపయోగించుట యోగి కర్తవ్యము

ఈప్రకారము యోగాభ్యాసముచేయువాడు భౌతికముగ ఆశ్చర్య కరములగు మహిమలను చేయగలడు అణిమాది సిద్ధులను సాధించ గలడు శాంతి సమాధానములతో నిండిన పరిపూర్ణ మానవజీవితము ననుభవించగలడు చివరకు కైవల్యమునందగలడు కనుకనే "యోగ శ్చిత్తవృత్తి నిరోధ " (1 2)" అను సూత్రమునుండి " పురుషార్థ శూన్యానాం గుణానాం ప్రతి ప్రసవః కైవల్యం స్వరూప ప్రతిష్ఠా వా చితిశక్తిరితి (4–34)" అను చివరి సూత్రమువరకు యోగదర్శనము పై లక్ష్యసాధనకొరకే నడచినది అందువలననే లౌకి జీవ ము గడుపు

వారికిని ఆధ్యాత్మిక జీవనము నవలంబించగోరు వారికిని యోగా భ్యాసము తప్పనిసరియైనది. ఇది దానికి సమగ్రము స్వతంత్రము నగు దర్శనముగా రూపొందినది. కనుకనే యోగబీజము గ్రంథము యోగము తెలియనివాడు ఎంతటి జ్ఞానియైనను విరక్తుడైనను ధర్మజ్ఞుడైనను, జితేంద్రియుడైనను మోక్షము నందజాలడని ప్రతిపాదించుచున్నది 2

4 1 2 యోగపాదము

పాంచరాత్రశాస్త్రమున బాహ్యయోగము మానసయోగమును వాటిద్వారా భగవదనుగ్రహము కలిగి మోక్షప్రాప్తి కలుగునని ప్రతిపాదించబడినది. యోగియొక ప్రత్యేకమార్గముగా గాని ఆరాధనకు అంగముగ గానీ మొదట ఈశాస్త్రమున గుర్తింపు పొందలేదు. కనుకనే మూలసంహితలగు సాత్త్వత-పౌష్కర-జయాఖ్య సంహితలయందు జ్ఞాన యోగ క్రియా చర్యాపాద విభాగము కానరాదు. తరువాతి సంహితలలో ఈ పాదవిభాగము కనబడుచున్నది.

జయాఖ్యసంహితలో పాద విభాగములేదు గాని చిట్టచివరి అధ్యాయము కేవల యోగవిషయములను విచారించుటకే ఏర్పడినది. అందు యోగాంగముల ప్రస్తావన కలదు. ఆ అధ్యాయమునకు యోగాఖ్యానమను పేరుకూడా సంగతార్థముగనే యున్నది.

జయాఖ్యసంహిత ఆధారముగా ఏర్పడిన పాద్మసంహితలో మాత్రము నాలుగుపాదములు కలవు. అందు యోగపాదము రెండవ పాదముగా నున్నది. యోగదర్శనమునందువలె యోగపాదమునందు

---

2 జ్ఞాననిష్ఠో విరక్తోఽపి ధర్మజ్ఞోఽపి జితేంద్రియః।
వినా యోగేన దేవోఽపి న మోక్షం లభతే ప్రియే ॥
పాతంజల యోగశాస్త్రము, పీఠిక పు. 18

కూడా యోగము స్వతంత్రముగనే మోక్ష సాధనముగునట్లు3 ప్రారంభ మున వర్ణింపబడినప్పటికిని జ్ఞాన యోగ–కర్మయోగ సముచ్చయము మోక్ష సాధనమని తదుపరి ప్రస్తావించబడినది 4 ఇందు ఈ క్రింది అధ్యాయములు అయిదు కలవు

1 ఆసన భేద లక్షణమ్

2 నాడీ (శుద్ధి) స్వరూప కథనమ్

3 ప్రాణాయామ విధిః

4 పంచ భూతస్థాన నిర్ణయః

5 ధ్యాన లక్షణమ్

ఈ అధ్యాయము నందు ప్రతిపాదించబడిన ప్రధాన విషయ ములను పరిశీలించినచో యోగము స్వతంత్రముగా మోక్షసాధనమను

---

3 భగవన్ యోగయుక్తస్య నిశ్శ్రేయస ముదీరితమ్।
పురుషస్య దయాసింధో! జ్ఞానినః పురుషోత్తమ॥
స యోగః కథ్యతాం భూయః శ్రోతవ్యం యది మద్విధైః।
యో పా 1 1–2

ఇత్యేవం యోగసారోఽయం కథితః కమలాసన।
నిత్యం క్రియాతత్పరాణాం సంసార చకితాత్మనామ్॥
మద్భక్తానాం దీక్షితానాం వాచ్యోయముపసీదతామ్।
ఇదం భవహరం పుణ్యం యోగం సర్వార్థ సిద్ధిదమ్॥
యోఽధీతే గుర్వను జ్ఞాతః సయాతి పరమాంగతిమ్
అందులోనే 5 29 30

4 యన్యోక్త లక్షణే యోగే ద్వివిధేఽ వస్థితం మనః।
స యాతి పరమం శ్రేయో మోక్ష లక్షణ మంజసా॥
అందులోనే 1 6

దశను దాటి, ఆరాధనాదుల యందు యోగ మెంత వరకు ఉపయోగ పడునో, ఏయే అంశములు ఆరాధనకు తప్పని సరిగా తెలియవలెనో ఆయంశముల పైన దృష్టిని కేంద్రీకరించినట్లు తెలియుచున్నది దీనిని గూర్చి విపులముగ రానున్న అధ్యాయమున (5 1 7) చర్చింతము

4 2 పౌర్వా పర్యము

ఇంతకు ముందు ద్వితీయాధ్యాయమున (2-1) పాంచరాత్ర వాఙ్మయమును, పాద్మ సంహితలోని యోగపాద స్వరూపమును, సంగ్రహముగ సమీక్షించితిమి అట్లే తృతీయాధ్యాయమున (3-1) దర్శన వాఙ్మయమును, యోగదర్శన స్వరూపమును ఎతంజలి కర్తృత్వమును, యోగదర్శన కాలమును, సోపపత్తికముగ విచారించితిమి ఆ రెండు అధ్యాయముల విచారణాంశములను పరామర్శించుచూ ప్రకృతమున ఈ ప్రకరణమునందు యోగ దర్శన యోగపాదములలో ఏది ముందు? ఏది వెనుక? అను అంశమును నిర్ధారణచేయవలసియున్నది పౌర్వాపర్యమనగా పూర్వాపరీ భావము కాలక్రమమున ముందు వెను కలను దృష్టిలో నుంచుకొని ఈ ప్రయోగమును చేయుదురు

పాంచరాత్ర వాఙ్మయముచరిత్ర కందని కాలమునుండి 'ఏకాయన వేద' రూపమున ప్రచారములో నున్నట్లు తెలిసికొను చున్నాము అఏకాయన వేదమే మూలవేదమని, ఋగాది వేదములన్నింటికి మూల భూతమైనదని, కాల క్రమేణ అది అంతర్ధానమైనదని దాని న్నాశ్రయించి ఏర్పడినవే ఈ సంహితలని ఇంతకు పూర్వము తెలిసికొని యున్నాము దానిని బట్టి ఈ వాఙ్మయముకడు ప్రాచీనమైనదని లౌకిక సంస్కృత వాఙ్మయముకుముందే ఎప్పుడో ఇది అవిర్భవించినదని, సంప్రదాయ విదులు నమ్ముచున్నారు వీరివాదమును నునుసరించి పాద్మసంహిత దర్శన వాఙ్మయమున కంటె ముందే ఏర్పడియుండుననుఊహకు అవకాశము

కలుగు చున్నది

అట్టి సూత్రరూపమున దర్శన వాఙ్మయము ఏర్పడినది కాబట్టి యోగ దర్శనము తప్పనిసరిగా పాంచరాత్రమున కంటె తరువాతనె ఏర్పడి యుండ వచ్చునను టనుటకు వీలు కలుగుచున్నది కాని అంతర బాహ్య సాక్ష్యముల నన్నింటిని నిశితముగ పరిశీలింపగా సంప్రదాయ విదుల భావనలకు లోక ప్రసిద్ధి తప్ప తగినంత సాక్ష్యాధారములు గ్రంథస్థముగ దొరక నందున శాసనాద్యాధారముల ననుసరించు చరిత్రకారుల నిర్ణయము సహేతుకముగ కన్పించుట వలనను యోగదర్శన మేర్పడిం కొంత కాలమునకు పాంచరాత్ర సంహితలలో రెండవ దశకు చెందిన పాద్మ సంహిత ఏర్పడి యుండునని నమ్మవలసి వచ్చుచున్నది ఈ నమ్మిక అపనమ్మకముగానంత వరకైనను చరిత్రకారుల ఊహలను ప్రమాణములుగ తీసుకొనుటలో తప్పలేదు కనుక పతంజలి మహర్షి రచించిన యోగ దర్శనము క్రీ పూ 2వ శతాబ్దమున ఏర్పడగా క్రీ శ ఆరవ శతాబ్దమున పాద్మసంహిత ఏర్పడియుండ వచ్చునను చారిత్రికుల నిర్ణయము న్యాయ్యముగ కనబడుచున్నది అంతర సాక్ష్యముల పరిశీలించినను యోగ దర్శనము నందు ప్రతిపాదించ బడిన అంశములను, యోగపాదములోని అంశములను పోల్చి చూచినచో ముందు యోగదర్శనము తరువాత యోగపాదము ఏర్పడినదను నమ్మకము కలుగుచున్నది

4 3 పాతంజల యోగము

పతంజలి మహర్షి యోగదర్శనమును రచించెనని ఇంతకు పూర్వమే నిర్ణయించు కొంటిమి పతంజలి రచించిన యోగసూత్రములు నాలుగు పాదములలో ప్రతిపాదించిన యోగమును పాతంజల యోగ మనవచ్చును దీనికే రాజయోగమని తరువాత కాలమున ప్రసిద్ధి ల్గినది

రాజ గ్రంథము శ్రీకృష్ణవాచకమని ముందే చెప్పితిని పాతంజల యోగ శాస్త్రము నందలి ప్రత్యేకతలను స్థాలీపులాకముగా ఈ ప్రకరణమున చర్చించు కొందము

సాంఖ్య దర్శనము నందు వివేకజ్ఞానము మోక్షసాధనమని చెప్ప బడినది ఆ వివేకజ్ఞానమును సంపాదించుటకు యోగము సాధనమని యోగదర్శనము, అష్టాంగయోగమును నిరూపించు చున్నది పూర్వము చెప్పినట్లు చిత్తభావములు క్షిప్త మూఢ విక్షిప్త-ఏకాగ్ర-నిరుద్ధములని ఐదువిధములు చెల్లా చెదరై వివిధ విషయాసక్తమైన మనస్సు క్రమ క్రమముగా సుషుప్తిలో వలె స్తబ్ధత పొంది, కొంత వరకు శాంతినను భవించి, ధ్యేయ వస్తువు నందు ఏకాగ్రమై ధ్యానప్రక్రియను గూడ వదలి నిరుద్ధమగుటయను ఐదు దశలను పాతంజల యోగము వివర్ణించు చున్నది క్షిప్త-మూఢ-విక్షిప్తావస్థలలో యోగ సాధన సంభవించదు చివరి రెండు అవస్థలలో అనగా ఏకాగ్ర నిరుద్ధములయందే యోగ సాధన సమకూడును

పాతంజల యోగము సంప్రజ్ఞాతమని అసంప్రజ్ఞాతమని రెండు సమాధులను వర్ణించు చున్నది సంప్రజ్ఞాత సమాధిలో చిత్తము ధ్యేయ వస్తువుపై ఏకాగ్రమై యుండును అది ధ్యేయ వస్తువును సమగ్రముగ తెలిసికొనగలుగును ధ్యేయ వస్తుభేదమును బట్టి సంప్రజ్ఞాత సమాధి ఏర్పడును 1 సవితర్కము 2 సవిచారము 3 సానందము సాస్మిత అని సంప్రజ్ఞాత సమాధి నాలుగు విధములు

ఇక అసంప్రజ్ఞాత సమాధిలో చిత్తవ్యాపారములన్నియు నిరోధించబడును అందువలన ధ్యేయవస్తు జ్ఞానముతో కూడా అన్ని విధముల జ్ఞానములు నశించును ఆత్మ ద్రష్టగా శుద్ధచైతన్యముగా మిగిలిపోయి స్వస్వరూపముతో ప్రకాశమును పొందును కనుకనే అసంప్రజ్ఞాత

స్వరూపస్థితి నందగలవాడు ముక్తుండగునట్లేయని పాతంజల యోగము చెప్పుచున్నది

మొత్తముమీద యోగదర్శన స్వరూపమును సమీక్షించగా ఈ క్రింది సారాంశము తెలుచున్నది

అహింస సత్యము, అస్తేయము, బ్రహ్మచర్యము,అపరిగ్రహము అను అయిదు అంగములు గల యమము,

శౌచము సంతోషము తపస్సు, స్వాధ్యాయము, ఈశ్వరప్రణిధానము అను అయిదు అంగములు గల నియమము

శరీరమును, స్థిరముగను, సుఖకరములైన అంగవిన్యాసము లతో నుండు ఆసనములు,

రేచక, పూరక, కుంభకాది భేదములతో ఉచ్ఛ్వాస నిశ్వాసము లను నియమించు ప్రాణాయామము,

ఇంద్రియములను ఇంద్రియార్థములగు రూపాదులనుండి మరల్చి చిత్తమునకు అధీనములోనుంచు ప్రత్యాహారము,

నాసాగ్రము మొదలగు లక్ష్యమునందు చిత్తమును ఏకాగ్ర మొనర్చుకొని ధరించు ధారణ,

విచ్ఛేదము లేక చిత్తము ఒకే విషయమును భావన చేయగల ధ్యానము

ధ్యానము ధ్యానించు వస్తువు స్వరూపముగా భాసించి నేను ధ్యానించుచున్నాననను విషయమును కూడ మఱచిపోవుటయగు సమాధి,[1] అను ఎనిమిది అంగములతో సిద్ధించిన యోగము క్రమ క్రమముగా కైవల్యమును కల్గించునని పాతంజల యోగము ప్రతిపాదించుచున్నది ఈ అంగములలో మొదటి అయిదు బహిరంగములు చివరి మూడు అంతరంగములు

---

1 యో ద 33

సమాధిలో ధ్యేయవస్తువుగా సర్వవ్యాపి సర్వశక్తి, సర్వజ్ఞుడు క్లేశకర్మ విపాకాశయములంటని వాడైన ఈశ్వరుడు (భగవంతుడు) ధ్యానించబడవలెనని యోగదర్శనము నిర్దేశించుచున్నది 6

4.4 పాంచరాత్ర యోగము

పాంచరాత్రశాస్త్రములోని యోగము వివిధదశలలో ఎన్నియో పరిణామములకు లోనైనది

4.4.1 మొదటి దశ

మొట్టమొదట రత్నత్రయమునందలి జయాఖ్యసంహితలో ప్రత్యేకపాదముగా లేకపోయినను యోగాఖ్యానము పేరుగల చిన్న పటలములో యోగమునకు సంబంధించిన కొన్ని అంశములు చెప్పబడినవి

ఒక విధముగా పాంచరాత్రయోగము యొక్క ప్రాథమికదశను అర్థము చేసుకొనుటకు జయాఖ్యసంహితలోని ఈయోగాఖ్యానము ఎంతగనో ఉపయోగపడుచున్నది తర్వాత కాలమున పాంచరాత్రసంహితలయందును తంత్రములయందును అభివృద్ధి చెందిన యోగమునకు మూలస్వరూపమును మనమిందు చూడగల్గుచున్నాము

యోగాఖ్యానము ననుసరించి యోగమునకు ప్రాణాయామాది అంగములు ఎనిమిది కలవు కాని యమ-నియమములను ప్రసిద్ధమైన రెండు యోగాంగములకు బదులు "యోగము" "ఊహ" అను అంగములు ఇందు కనబడుచున్నవి ప్రాణాయామము కనీయ-మధ్యమ-జ్యేష్ఠము అని మూడు విధములుగా చెప్పబడినవి 7

---

6 యో ద 1 24

7 రేచకాది చతుర్భిస్తు మాత్రాభేదక్రమైస్తు షః।
కనీయాన్మధ్యమో జ్యేష్ఠః ప్రాణాయామః ప్రకీర్తితః॥
జ సం 33 6

మొత్తముమీద సకల - నిష్కల - పరస్వరూపమైన విష్ణువును ఆరాధించుటకే అందలి యోగము ఉద్దేశింపబడినది

4.4.2 రెండవదశ :

పాంచరాత్రయోగములోని రెండవదశ మనకు పాద్మసంహితలోని యోగపాదము నందు కనబడుచున్నది ఈ యోగపాదము ననుసరించి కర్మయోగ జ్ఞానయోగ భేదముతో యోగము రెండువిధములు ఈరెండును కలిసియే మోక్షసాధనము లగుచున్నది యోగపాదము యమాదులను అష్టాంగములుగా అంగీకరించుచున్నది అష్టాంగముల అవాంతర విభాగములలో వచ్చిన మార్పులను జాగ్రత్తగా పరిశీలించినచో పాంచరాత్ర యోగమున ఇది రెండవదశయని స్పష్టముగా తెలియుచున్నది

యోగాంగములకు సంబంధించిన అవాంతర విభాగములలోని సాదృశ్య వైసాదృశ్యములను మున్ముందు విచారింతము యోగపాదము ననుసరించి అష్టాంగముల సహకారముతో యోగముసాధించి జీవాత్మ పరమాత్మను పొందుటయే యోగఫలము అనగా మోక్షము నొందుటయే రెండవదశలోని పాంచరాత్ర యోగమునకు ప్రధాన ఫలముగా పేర్కొనవచ్చును 8

---

8. పంచవింశతి తత్త్వాని సాంఖ్యోక్తానీతి విశ్రుతమ్ ।
యోగోక్తాన్యపి సాష్టాంగ యోగసంయమలక్షణః ॥
వేదోదితం చ కర్మాపి యాగహోమాది లక్షణమ్ ।
అరణ్యకం పరం బ్రహ్మ ప్రతిపాదయతి స్ఫుటమ్ ॥
పరస్పరాంగతా తావత్ తత్త్వం బ్రహ్మాత్మకం స్వతః ।
బ్రహ్మోపాసన రూపశ్చ యోగః కర్మాపి తత్పరః ॥
తదారాధన రూపం చేత్యేత దత్రాభి ధీయతే ।
తత్పాంచరాత్రే ప్రఖ్యాతే శాస్త్రేఽస్మిన్నేకదీకృతమ్ ॥
శ్రీనివాసాచార్య లక్ష్మీపురం మానమేయరహస్య
శ్లోకవార్తికమ్, మైసూరు, 1925 పు 388-89

4 4 3 మూడవదశ

పాంచరాత్రయోగమునందలి మూడవదశ అర్వాచీన సంహితలలో మనకు కనబడుచున్నది. ఉదాహరణకు విష్ణుతిలక సంహితయందు యోగపాదమను విభాగములేకపోయినను, యోగాధ్యాయమను చతుర్థాధ్యాయమున యోగ ప్రశంస చేయబడినది. ఈ ముఖ్యసంహితలో ఒకే పటలమున 181 శ్లోకములలో ప్రథమదశలో యోగము ప్రతిపాదించబడగా పాద్మసంహితలో యోగపాదమను విభాగమున ఐదు అధ్యాయములలో 158 శ్లోకములలో స్వతంత్రముగా యోగమునిరూపించబడినది. మూడవ దశకు చెందిన విష్ణుతిలక సంహితలో 888 శ్లోకములు గల చతుర్థాధ్యాయమున యోగమునకు సంబంధించిన ఎన్నో ఇతరాంశములుకూడ నిరూపించబడినవి. మంత్రయోగము దానిని వివరించు వివిధ మంత్రములు - వాటి నుద్ధరించు పద్ధతులు - జపించు మార్గములు - అదిమాద్యష్టంధులు, యంత్ర ఖడ్గాది సాధనములు వరకాయ ప్రవేశాది సిద్ధులు, కలశాది ముద్రలు మొదలగునవి నిరూపించబడినవి 9

ఇట్లు పాంచరాత్ర సంహితలలోని సాక్ష్యాధారములనుబట్టి మూడు దశలలో అభివృద్ధి చెందిన, పాంచరాత్రయోగము, రాజయోగమను ప్రసిద్ధిగల పాతంజలయోగమును, కొంతకుకొంత మంత్ర-లయ-క్రియా యోగములను సమ్మిశ్రమొనర్చుకొని ఒకనూతన యోగమార్గమునకు రూపకల్పన చేసినట్లు గోచరించుచున్నది

4 5 విషయభేదము :

యోగదర్శన ప్రతిపాద్య విషయమునకును, యోగపాద ప్రతిపాద్య విషయమునకును ఎంతయో భేదము కలదు

---

9 వి సం పు 7[illegible]-106

ఇంతకు పూర్వము తృతీయాధ్యాయమున (3 17) యోగదర్శన ప్రతిపాద్యమును, ద్వితీయాధ్యాయమున (2 2 2) యోగపాద ప్రతిపాద్యమును చెప్పియుంటిని. ఈ ప్రకరణమున ఈ రెంటింటికిని ముఖ్యాంశములలోగల భేదమును మాత్రము సంగ్రహముగా వివరింతును-

1 యోగ దర్శనములోని ప్రతిపాద్య విషయము 1 యోగ పాదము లేక సమాధి పాదము 2 సాధన పాదము 3 విభూతిపాదము 4 కైవల్యపాదము అని నాలుగు పాదములుగా విభజింపబడి నిరూపింపబడినది కాని యోగపాదము నందలి ప్రతిపాద్యము 1 ఆసన భేద లక్షణము 2 నాడీ (శుద్ధి) స్వరూప కథనము 3 ప్రాణాయామ విధి 4 పంచ భూతస్థాన నిర్ణయము 5 ధ్యాన లక్షణము అని అయిదు అధ్యాయములుగా విభజించి నిరూపింపబడినది

2 యోగదర్శనము నందు చిత్తవృత్తి నిరోధరూపమగు ఒకే యోగము-కైవల్య సాధనముగా ప్రతిపాదింపబడినది యోగపాదము నందు కర్మయోగ-జ్ఞానయోగ భేదములో యోగము రెండు విధములని ఈ రెండును కలిసి కైవల్య సాధన మగుచున్నవని చెప్పబడినది

3 యోగదర్శనము, చిత్తవృత్తి నిరోధము యోగమని చెప్పుట చేత 1 ప్రమాణము 2 విపర్యయము 3 వికల్పము 4 నిద్ర 5 స్మృతి అని వృత్తులను అయిదు విధములుగా ప్రతిపాదించుచున్నది యోగ పాదమున ఈ పంచ విధ వృత్తుల ప్రతిపాదనము లేదు,

4 యోగ దర్శనము నందు ముందు చెప్పిన వృత్తులను నిరోధించుటకు అభ్యాస వైరాగ్యములను సాధనములుగా పేర్కొనుచున్నది యోగ పాదము నందు అభ్యాస వైరాగ్యముల ప్రశంస లేదు

5. సంప్రజ్ఞాత-అసంప్రజ్ఞాత భేదములో సమాధులను రెండు

విధములుగా యోగ దర్శనము పేర్కొనుచున్నది యోగ పాదము నందు సమాధి భేదము చెప్పబడలేదు

6 యోగాంగములు ఎనిమిది అనుటతో యోగ దర్శనమునకు యోగపాదమునకు భేదములేదు కాని యోగ దర్శనము యమములను ఐదింటిని ప్రతిపాదించగా యోగపాదము పది యమములను నిరూపించినది

7 యోగదర్శనము నియమములను ఐదింటిని చెప్పినది కాని యోగపాదము నందు ఎనిమిది నియమములు తెలియజేయబడినవి

8 యోగదర్శనము ఆసన స్వరూపమును మాత్రము వివరించి సంఖ్యను పేర్కొనలేదు యోగపాదము ఎనిమిది ఆసనములను లక్షణములతో పాటు వివరించినది.

9 ప్రాణాయామ స్వరూప నిరూపణమున యోగదర్శన-యోగ పాదములకు భేదము లేదు యోగదర్శనమున ప్రాణాయామము మూడు విధములుగను, యోగ పాదమున ప్రాణాయామము నాలుగు విధములుగను చెప్పబడినది

10 ప్రత్యాహార స్వరూప నిరూపణమున ఈ రెండింటికిని భేదము లేదు

11 యోగదర్శనము మర్మ స్థానములను గూర్చియు అరిష్టములను గూర్చియు ముచ్చటించ లేదు కాని యోగపాదము నందు ఈ రెండును విపులముగా వర్ణించ బడినవి

12 యోగదర్శనము నందు శరీరమున పంచభూత స్థానములను గూర్చిన ప్రశక్తి లేదు యోగపాదము వీటిని సమగ్రముగా వివరించినది

13. యోగదర్శనము ధారణా-ధ్యాన సమాధులు మూడింటి

వలన గలుగు సంయమమును ప్రస్తావించినది కాని యోగ పాదము నందు సంయమ ప్రసక్తి లేదు

ఇట్లు యోగదర్శనమునకు పాద్మసంహిత యందలి యోగపాదమునకును విషయ ప్రతిపాదనమున చాలా వరకు భేదములు కనబడుచున్నవి దీనికి సంబంధించిన ఇతర వివరములను పంచమాధ్యాయమున (6 1) పరిశీలింతము

6 లక్ష్యభేదము

స్థూలముగా ఆలోచించిన యోగదర్శనమునకును, యోగపాదమునకును ఒకే ఒక లక్ష్యము కైవల్య ప్రాప్తి కైవల్యమును పొందగోరినవాడు యోగదర్శన ప్రతిపాదితమైన అష్టాంగ యోగము ద్వారా దానిని సంపాదించవచ్చును లేక యోగ పాద ప్రతిపాదితమైన జ్ఞానయోగ కర్మయోగముల ద్వారా కూడా కైవల్యమును పొందవచ్చును

కాని యోగదర్శనములోని నాలుగు పాదములను, పాద్మసంహితాంతర్గతమగు యోగ పాదములోని అయిదు అధ్యాయములను సమగ్రముగా పరిశీలించినచో ఈ యోగ స్వరూప నిరూపణమున కొంత లక్ష్యభేదము క్రింది విధముగా మనకు గోచరించుచున్నది

యోగదర్శనము ఆస్తికదర్శనములలో ఒకటి యని ఎంతయు పూర్వమే చెప్పియున్నాము సాంఖ్య దర్శనానుబంధము కలిగి సేశ్వర సాంఖ్యముగా ప్రసిద్ధమై కైవల్య ప్రాప్తికి స్వతంత్రమైన సాధనముగా యోగమును తీర్చిదిద్దుటకు ఏర్పడిన దర్శనము యోగదర్శనము కనుక దానికి కర్మజ్ఞానభక్తి మార్గములతో ఎట్టి సాక్షాత్సంబంధము లేదు కాని యోగపాదము యోగదర్శనము వలె గాక పాంచరాత్ర వాఙ్మయములోని పాద్మసంహితలో గల నాలుగు పాదములలో ఒకటిగా మనకు దొరకుచున్నది పాంచరాత్ర వాఙ్మయము యొక్క ప్రధాన లక్ష్య

బాహ్య మానస యాగ రూపమగు ఆరాధన ద్వారా మోక్షము నొందుట దాని కొఱకే ముందు ఉపోద్ఘాతముగా జ్ఞాన పాదము యోగపాదము ఈ సంహితలో ప్రవేశ పెట్టబడినవి

ఆరాధనకొక ఆశ్రయము కావలెను అదియే దేవాలయము ఆ దేవాలయ నిర్మాణ ప్రతిష్ఠాదులను ప్రతిపాదించునది క్రియాపాదము ప్రతిష్ఠింప బడిన దేవాలయములోని అర్చా మూర్తులకు చేయు నిత్య-నైమిత్తిక కామ్యోత్సవములను నిరూపించునది చర్యాపాదము అంతిమ లక్ష్యమైన మోక్షప్రాప్తికి సాధకమగు ఆరాధనమునకు, యోగపాద ప్రతిపాదితమైన యోగము ఎంతగనో ఉపయోగ పడుచున్న దిఅదిఎట్లు యేయే సందర్భముల యందు ఉపయోగింపనను అంశమును పంచమాధ్యాయమున చర్చింతును

ఇట్లు యోగదర్శనమునందు సాక్షాత్తుగా కైవల్యమునకు సాధనమైన యోగము పాద్మ సంహిత యందు ఆరాధనాంగముగ కూడ ఉపయోగింపబడి దాని కవసరమగునట్లు యోగపాదము నందు తీర్చి దిద్దబడినది

పాతంజల యోగమును పాద్మసంహిత యందలి యోగపాదము లోని యోగమును నిశిత దృష్టితో పరిశీలించినచో యోగ దర్శనము లోని యోగము అంగి అనియు, పాద్మ సంహితలోని యోగపాద ప్రతిపాదిత యోగము ఆరాధనమునకు అంగమగు యోగమనియు స్పష్టముగా తెలియుచున్నది

## 5. పంచమాధ్యాయము :

### 5.1 యోగాంగములు – సాదృశ్య – వైసాదృశ్య పరిశీలన :

ఇంతవరకు నాలుగు అధ్యాయములలో పాంచరాత్రవాఙ్మయము, పాద్మ సంహిత, అందలి జ్ఞాన, యోగ, క్రియా, చర్యాపాదములు, యోగపాదస్వరూప ప్రతిపాద్యములు, యోగదర్శనము, పతంజలికర్తృత్వము, యోగాంగములు, యోగదర్శన యోగపాద పౌర్వాపర్యము, పాతంజల యోగము, పాంచరాత్ర యోగము, వాటి మధ్యగల విషయభేదము, లక్ష్యభేదము మొదలగు అంశములు యుక్తియుక్తముగ నిరూపించ బడినవి ఇపుడు యోగాంగములను నిరూపించుటలో, యోగదర్శన-యోగపాదముల మధ్యగల పోలికలను, భేదములను సమగ్రముగ ఈ ప్రకరణమునందు సమీక్షింతును.

ఇందు మొదట ఒక్కొక్క యోగాంగమును గూర్చి దానిలక్షణ-విభాగములను యోగదర్శనము ఎట్లునిరూపించుచున్నదో ఉదాహరించి, తదుపరి యోగపాదమున ఆ యోగాంగము ఎట్లు పేర్కొనబడినదో

తెలియజేయుచు ఆరెండింటికి గల సాదృశ్య - వైసాదృశ్యములను అక్కడికక్కడే సమీక్షింప ప్రయత్నింతును

5 1 1 యమము ।

5 1 1 1 యోగదర్శనము ।

యోగదర్శనము యోగసిద్ధికొరకు అష్టాంగములను ఉపదేశించుచున్నది అష్టాంగములలో "యమము" అను అంగము మొదటిది అహింస, సత్యము, అస్తేయము, బ్రహ్మచర్యము, అపరిగ్రహము అను ఈ అయిదింటిని పాటించుటకే "యమ" మని పేరు వాటి స్వరూపమును మూడవ అధ్యాయమునందు (3 1 81) వివరించితిని ఈ అహింసాదులు జాతి, దేశ కాల, సమయ అనవచ్ఛిన్నములై సార్వభౌమములై "మహావ్రతము" అని పేర్కొనబడుచున్నవి

5 1 1.2 యోగపాదము

పాద్మసంహితలోని యోగపాదమునందు కూడ యోగమునకు యమాదులు "ఎనిమిది" అంగములని చెప్పబడినది అందు అహింస, సత్యము, అస్తేయము, బ్రహ్మచర్యము దయ, ఋజుత్వము, క్షమ, ధృతి, మితాహారము, శౌచము అను పదింటికి "యమ" మని పేరు ।

5 1 1 3 సమీక్ష

యోగదర్శనమునందుకాని యోగపాదమునందు కాని యమము నకు నిర్దిష్టమైన లక్షణము చెప్పబడలేదు అహింసాదులు ఐదు కలసి "యమ" మని యోగదర్శనము పేర్కొనగా, అహింసాదులు పది కలసి "యమ" మగునని యోగపాదము ప్రతిపాదించినది

బ్రహ్మచర్యము వరకు గల అహింసాదులు నాలుగు యమములు

---

1 అహింసా సత్యమస్తేయం బ్రహ్మచర్యం దయార్జవమ్ ।
క్షమాధృతిర్మితాహారో శౌచం చేతి యమాదశ ॥ యో పా 1 8

యోగదర్శనమునందును యోగపాదమునందును సమానముగపేర్కొన బడినవి యోగదర్శనము "అపరిగ్రహము" అను యమమును అంగీకరించినది కాని యోగపాదము "అపరిగ్రహము"ను పేర్కొనక దయ, ఋజుత్వము, క్షమ, ధృతి, మితాహారము శౌచము అనునింటిని అధికముగా చెప్పినది

యోగపాదమునందు యమముగా పేర్కొనబడిన "శౌచము" అనునది యోగదర్శనమునందు నియమముగా నిరూపింపబడినది

యోగదర్శనమునందును యోగపాదమునందును ప్రతిపాదించ బడిన పై అంశములను నిశితముగా పరిశీలించినచో యోగదర్శనము ప్రతిపాదించిన అంగి యగు యోగమునకు అపరిగ్రహమను యమము అంగముగా చెప్పబడినప్పటికిని ఆరాధనాంగమగు యోగ మును ప్రతిపాదించు యోగపాదమునందు దానినొక యమముగా పేర్కొనబడకపోవుట ఉచితమేయని అనిపించుచున్నది ఎందు వలననగా ఆరాధనాది యాగములయందు పూర్తిగా అపరిగ్రహము పాటించుట సాధ్యమగనది కాదు ఉచితము యోగ్యము అగు వస్తువును భగవత్ప్రసాదముగ పరిగ్రహించుట ఇందు అనుమతించబడినది

అట్లే దయ, ఋజుత్వము, క్షమ, ధృతి, మితాహారము అను ఐదు యమములు ఆరాధకునకు తప్పనిసరిగా అవసరములగాన యోగ పాదమునందు యమములుగా చెప్పబడినవి ఇక యోగదర్శనము నియమముగా పేర్కొన్న శౌచము యోగపాదము ఎందుకు యమముగా పేర్కొనినది? అన్న ప్రశ్న ఏర్పడుచున్నది దానికి ఇట్లు సమా ధానము ఊహించుకొనవచ్చును

బాహ్యశౌచము లేనిదే ధర్మకర్మాచరణము సంపన్నము కాదు,

అందున ఆరాధనము కొనవచ్చు సాధకుడు మనశ్శుద్ధితోపాటు శారీరక శౌచమును పాటించుట తప్పనిసరి కనుక దీనిని యమముగా పేర్కొనుటుచితమని యోగపాదమునందు శౌచము ప్రథమాంగముగు యమమునందే చేర్పబడినది

5.1.2 నియమము :

5.1.2.1 యోగదర్శనము :

యోగదర్శనమునందు శౌచము, సంతోషము, తపస్సు, స్వాధ్యాయము, ఈశ్వరప్రణిధానము అను అయిదు నియమములుగా పేర్కొనబడినవి వీటిని గూర్చిన వివరములను మూడవ అధ్యాయమున (3.1.8.2) విపులముగా వర్ణించితిని

5.1.2.2 యోగపాదము :

యోగపాదము, తపస్సు, తుష్టి, ఆస్తిక్యము, దానము, విష్ణువును ఆరాధించుట పాంచరాత్రసిద్ధాంత శ్రవణము, హ్రీః, జపము అను ఎనిమిది నియమములను పేర్కొనుచున్నది[1]

5.1.2.3 సమీక్ష :

యోగదర్శనమునందు కానీ యోగపాదమునందు కానీ నియమమునకు సాధారణ లక్షణము చెప్పబడలేదు యోగదర్శనము నియమములను ఐదింటిని ప్రతిపాదించగా యోగపాదము ఎనిమిదినియమములను అంగీకరించుచున్నది

యోగపాదమున స్నానమును యమముగా పేర్కొనుటచే

---

1 తపస్తుష్టిరాస్తిక్యం దానమారాధనం హరేః ।
సిద్ధాన్తశ్రవణం హ్రీశ్చ జప ఇత్యష్ట లక్షణాః ॥ యో. పా. I 1

నియమములలోనికి అది వచ్చుటలేదు యోగదర్శనము ప్రతిపాదించిన సంతోషము, తపస్సు, స్వాధ్యాయము, ఈశ్వర ప్రణిధానము అను నాలుగు నియమములను యోగపాదము అంగీకరించుచున్నది ఈశ్వర ప్రణిధానమే హర్యారాధనముగాన స్వాధ్యాయమే సిద్ధాంత శ్రవణము గను యోగపాదమునందు చెప్పబడినది

యోగపాదము ప్రత్యేకముగా పేర్కొనిన నియమములు ఆస్తిక్యము, దానము, సిగ్గు, జపము అనునవి మానసిక - బాహ్యయాగ రూపమగు ఆరాధనమును నిర్వహించుటకు ఈ నాల్గును తప్పక కావలయును కనుకనే యోగపాదము వీటినికూడ చేర్చి అష్టవిధ నియమములను ప్రతిపాదించినది అంగియగు యోగమును అభ్యాసము చేయువానికి ఈనాల్గింటి అవసరము అంతగా లేకపోయినను ఆరాధనమునకు అంగమగు యోగమును సాధించువానికి ఈ నాలుగు తప్పని సరియగుచున్నవి

5 1 3 ఆసనము [3]

5 1 3 1 యోగదర్శనము

పతంజలి యోగదర్శనమునందు స్థిరసుఖమైన శరీరవ్యవస్థానమే ఆసనమని ఆసన లక్షణమును పేర్కొనినాడు కాని ఆ ఆసనము ఎన్ని విధములలో వివరించి చెప్పలేదు యోగసూత్రములకు భాష్యమును రచించిన వ్యాసుడు మాత్రము ఈ క్రింది పదమూడు ఆసనములను పేర్కొనినాడు 1 పద్మాసనము 2 వీరాసనము 3 భద్రాసనము 4 స్వస్తికాసనము 5 దండాసనము 6 సోపాశ్రయము 7 పర్యంకము 8 క్రౌంచనిషదనము 9 హస్తినిషదనము 10 ఉష్ట్రనిషదనము 11 సమసంస్థానము 12 స్థిరసుఖము 13 యథాసుఖము

---

3 తద్యథా పద్మాసనం వీరాసనం భద్రాసనం స్వస్తికం
దండాసనం సోపాశ్రయం పర్యంకం క్రౌంచ నిషదనం
హస్తి నిషదన ముష్ట్రనిషదనం సమసంస్థానం స్థిరం సుఖం
యథా సుఖం చేత్యేవమాదీని యో ద 2,46

ఈ పదమూడు ఆసనములకు వ్యాసుడుకూడ తన భాష్యమున లక్షణము లను పేర్కొనలేదు.

5.1.3.2 యోగపాదము :

యోగపాదమునందు 1. స్వస్తికాసనము (ద్వివిధము) 2. బద్ధ పద్మాసనము 3. వీరాసనము 4. సింహాసనము 5. భద్రాసనము 6. గోముఖాసనము 7. ముక్తాసనము (ద్వివిధము) 8 మయూరాస నము అను ఎనిమిది ఆసనములు చెప్పబడినవి. ద్వివిధముగా చెప్ప బడిన స్వస్తికాసన - ముక్తాసనములతో కలిసి మొత్తము పది ఆసనము లను యోగపాదము ప్రతిపాదించినట్లైనది. వీటన్నింటికిని యోగ పాదము లక్షణములను నిర్వచించినది[4].

---

4. ఆసనాదీని సర్వాణి స్వస్తికాదీని సంప్రతి ॥
వర్ణ్యన్తే స్వస్తికం పాదతలయోరుభయోరపి ।
పూర్వోత్తరే జానునీ ద్వే కృత్వాఽసనముదీరితమ్ ॥
సవ్యాదక్షిణే పార్శ్వే సవ్యం సవ్యేతు దక్షిణమ్ ।
గుల్ఫం కృత్వాఽసనం తచ్చ స్వస్తికం కథ్యతే బుధైః ॥
ఆరోప్య చోర్వోశ్చరణౌ తదఙ్గుష్ఠద్వయం పునః ।
వ్యత్క్రమేణైవ హస్తాభ్యాం గృహ్ణీయాత్తత్తదాసనమ్ ॥
బద్ధపద్మాసనం జ్ఞేయ మాసనేషు సుపూజితమ్
ఏకం చరణమన్యస్మిన్నూరావారోప్య నిశ్చలః ॥
ఆస్తే యదిద మేనోఘ్నం వీరాసనముదాహృతమ్ ।
సీవనీం గుల్ఫదేశాభ్యాం నిపీడ్య వ్యుత్క్రమేణ్య తు ॥
ప్రసార్య జానునోర్హస్తావాసనం సింహపూర్వకమ్ ।
గుల్ఫౌ చ వృషణస్యాధః సీవన్యుభయ పార్శ్వయోః ॥
నివేశ్య పాదౌ హస్తాభ్యాం ధృఢం బధ్వాయదాసనమ్ ।

5 1 3 3 సమీక్ష ।

యోగదర్శనమునందు ఆసనలక్షణము చెప్పబడెనే కాని ఆసన విభాగము కాని వివిధాసనక్రమముల లక్షణముగాని చెప్పబడలేదు. వ్యాఖ్యానమున పదమూడు ఆసనములు, పద్మాసనాదులు కీర్తించబడిన కాని వాటి లక్షణములు అందులో లేవు.

యోగపాదమునందు ఆసనములకు సామాన్యలక్షణము చెప్పబడలేదు కాని స్వస్తికాద్యాసనములు పేర్కొనబడి వాటి లక్షణము చక్కగా వివరించబడినవి. యోగయాజ్ఞవల్క్యము పేర్కొన్న పదమూడు ఆసనములలో పద్మాసనము, వీరాసనము, భద్రాసనము, స్వస్తికాసనము అను నాలుగు ఆసనములను యోగపాదముకూడ పేర్కొనుచున్నది. పద్మాసనము మాత్రము బద్ధపద్మాసనముగ యోగపాదమునందు చెప్పబడినది.

---

భద్రాసనం సముద్దిష్టం సర్వపాప ప్రణాశనమ్ ॥
గుల్ఫం సవ్యేతరం పశ్చే వృష్ఠపార్శ్వే విధాయ చ ।
గుల్ఫం తథేతరం పృష్ఠ పార్శ్వేఽన్యస్మిన్నిధాయ చ ॥
ఆసనం గోముఖం యద్వద్గోముఖాకార మిష్యతే ।
సీవనీపార్శ్వయోర్న్యస్య గుల్ఫాభ్యాం వ్యుత్క్రమేణ తు ।
నిపీడ్యాసన మేతచ్చ ముక్తాసన ముదాహృతమ్ ।
మేఢ్రస్యోపరి నిక్షిప్య సవ్యం గుల్ఫం తథేతరమ్ ॥
నివేశ్యోపరి గుల్ఫస్య యద్వా ముక్తాసనం భవేత్ ।
అవష్టభ్య ధరాం సమ్యక్తలాభ్యాం హస్తయోర్ద్వయోః ॥
కూర్పరౌ నాభిపార్శ్వే చ స్థాపయిత్వా మయూరవత్ ।
సమున్నమ్య శిరః పాదౌ మయూరాసన మిష్యతే ॥

యో. పా. । 10.

వ్యాసభాష్యము పేర్కొనిన దండాద్యాసనములు తొ౯ పాదమునందు కనబడుటలేదు వాటికిబదులు సింహాసనము, గోవ ముక్తాసనము, మయూరాసనము అను నాలుగు ఆసనము పాదము చెప్పుచున్నది ఆసనజయము నందినవాడు ద్వంద్వములకు లొంగిపోడని యోగదర్శనము ఆసన ప్రయో వివరించుచున్నది కాని యోగపాదము ఆసనములకు ప్రయోజనమును చెప్పుటలేదు

5 1 4 ప్రాణాయామము

5 1 4 1 యోగదర్శనము

ఆసనజయమును సంపాదించిన యోగసాధకుడు శ్వాస లను నిరోధించుటయే ప్రాణాయామమని యోగదర్శనము యామ లక్షణమును వివరించుచున్నది

ఈ దర్శనము ననుసరించి మొదట ప్రాణాయామము పూరక – కుంభక – భేదముతో మూడు రకములు తరువా దేశ–కాల–సంఖ్యా నియమముతో మరల త్రివిధమని యోగ చెప్పుచున్నది దీర్ఘ–సూక్ష్మభేదముచే అదియే మరల ఆ లగును రేచకపూరకములను వదలి కేవల కుంభకముతోనే ప్రాణాయామమును కూడ యోగదర్శనము కీర్తించినది.

5 1 4 2 యోగపాదము

రేచనము, పూరణము, రోధనము, మరల రేచనము అను నాలుగింటి ద్వారా వాయువును పీడించుట ప్రాణాయామమని యో ప్రాణాయామ లక్షణమును వర్ణించుచున్నది[5] ప్రాణాయామము

---

5 రేచనం పూరణం వాయోః రోధనం రేచనం తథా।
చతుర్భిః క్లేశనం వాయోః ప్రాణాయామ ఉదీరితః॥ యో

పద్ధతిని ప్రయోజనములను ఎంతో విపులముగ యోగపాదము వివరించు చున్నది [6]ప్రాణాయామముజేయగోరువాడుఎవ్వరులేనిఏకాంతప్రదేశము నకుచేరి దర్భాసనముపైననో, కృష్ణాజినముపైననోకూర్చొని, స్వస్తికాది యోగాసనబద్ధుడై తూర్పు దిక్కునకు అభిముఖముగా ఋజుకాయుడై నాసాగ్రమున దృష్టిని నిలిపి దంతములను తగులనీయక నాలుకను తాలువుల మధ్య నుంచి దానిని ఆచరించ వలెనని యోగపాదము ప్రతి పాదించుచున్నది

కుడి చేతిలో నాసికా పుటమును పీడించుచు 'ఇడ' అను నాడితో వాయువును లోనికి పీల్చి కుంభించి 'పింగళ' అను నాడితో నెమ్మది నెమ్మదిగా వాయువును బయటికి వదలవలెను పూరణమునకు మొదటి 32 మాత్రల కాలము మరల 16 మాత్రల కాలము, ఆపైన 64 మాత్రల కాలము ఉపయోగించు కొనవచ్చును

ఈ ప్రాణాయామము చేయునపుడు చమటలు పట్టినట్లైన అది అధమము. శరీరము కంపించినచొ మధ్యమము. శరీరము పైకి లేచు చున్నచో అది ఉత్తమము అనియు చెప్పబడినది 7

యోగపాదము నందు ద్వితీయాధ్యాయ మంతయు మన శరీర మందుగల 72 వేల నాడులను ప్రాణాది దశవాయువులను, ద్వాదశార మగు నాభి చక్రమును, అందు జీవుని గమనము, దానికి పైనగల అష్ట ప్రకృతి రూపమైన కుండలినిని విపులముగా విశద పరచబడినది

---

6 యో పా 3 8-28

7 ప్రస్వేద జననం యస్య ప్రాణాయామేషు సోఽధమః।
కంపనం వపుషోయస్య ప్రాణాయామేషు మధ్యమః॥
ఉత్థానం వపుషో యస్య స ఉత్తమ ఉదాహృతః।
యో పా 3,18-19

తరువాత మన శరీరములో గల 72 వేల నాడులలో నాభికంద మధ్యము నుండి బ్రహ్మరంధ్రము వరకు వ్యాపించి యున్న సుషుమ్నా నాడి, కందము నుండి సుషుమ్నా నాడికి ప్రక్కగా ఎడమ ముక్కు పుటము వరకువ్యాపించియున్న 'ఇడానాడి' కందము నుండి సుషుమ్నా నాడికి ప్రక్కన కుడి ముక్కు పుటము వరకు వ్యాపించియున్న పింగళ నాడి సుషుమ్నా నాడికి ముందు నుండి ఎడమ కంటివరకు వ్యాపించిన 'గాంధారీ నాడి' సుషుమ్నా నాడి వెనుకనుండి కుడి కంటి వరకు వ్యాపించిన 'హస్తి జిహ్వానాడి' కందము నుండియు కుడి చెవి వరకు వ్యాపించిన 'పూషానాడి' ఎడమ చెవి వరకు వ్యాపించిన యశస్విని నాడి, కందము నుండియు మేఢ్రాంతము వరకువ్యాపించిన 'కుహూనాడి' కందము నుండికాలిబొటన వ్రేళ్లవరకు వ్యాపించిన 'అలంబుస' 'కేశిని' యను నాడులు మొత్తము పది ప్రధానమైన నాడులని నిరూపించ బడినది 8

---

8 కన్దమధ్యే స్థితా నాడీ సుషుమ్నా సుప్రతిష్ఠితా॥
పద్మసూత్ర ప్రతీకాశా ఋజురూర్ధ్వ ప్రవర్తినీ।
బ్రహ్మణో వివరం యావద్విద్యుదాభాసనాలికా॥
వైష్ణవీ బ్రహ్మనాడీ చ నిర్వాణ ప్రాప్తి పద్ధతిః।
ఇడా చ పింగళా చైవ తస్యాస్సవ్యేతరే స్థితే॥
ఇడా సముత్థితా కందాద్వామనాసాపుటావధి।
పింగళా చోత్థితా తస్మాదన్యనాసాపుటావధి॥
గాంధారీ హస్త జిహ్వా చ ద్వే చాన్యే నాడికే స్థితే।
పురతః పృష్ఠతస్తస్యా వామేతరదృశౌ ప్రతి॥
పూషా యశస్వినీ నాడ్యౌ తస్మాదేవ సముత్థితే।
సవ్యేతర శ్రుత్యవధి పాయు మూలాత్త్వలంబుసా॥
అధో ముఖా కుహూనాడీ మేఢ్రాన్తావధి రాయతా।
పాదాఙ్గుష్ఠావధిః కన్దా ద్యధా యాతా చ కేశినీ॥
దశ ప్రధాన భూతాస్తాః కథితాః కన్ద సంభవాః।

యో॥పా ౭ 11-24

ప్రాణాది దశవాయు స్థానములు, అవి నిర్వహించు పనులు ఈ అధ్యాయమున చక్కగా వర్ణించ బడినవి

ప్రాణాయామము వలన యోగ సాధకుడు పొందు ప్రయోజనములను యోగపాదము చాల విస్తరముగ వివరించు చున్నది

5.1.4.3 సమీక్ష

యోగదర్శనము నందును యోగపాదము నందును ప్రాణాయామ స్వరూపలక్షణము లు చెప్పబడినవి యోగదర్శనమున ఒకేపద్ధతిలో ప్రాణాయామము విభజించ బడగా, యోగ పాదము నందు ప్రాణాయామ విభాగము కొరకై మార్గాంతరము అనుసరించ బడినది ప్రాణాయామమును విభజించుటలో యోగదర్శనమునకు యోగపాదమునకు వైసాదృశ్యము కంటె సాదృశ్యమే ఎక్కువగా కనబడు చున్నది యోగ దర్శనము పేర్కొనిన కేవల కుంభక ప్రాణాయామము యోగపాదము నందు స్పృశింప బడలేదు

యోగపాదము నందు విస్తరముగా ఉపలభ్యమాన వగుచున్న నాడీస్వరూప విభాగాది విశేషములు యోగదర్శనము నందు కానరావు యోగదర్శనమున ప్రాణాయామము వలన చిత్తము నందలి సాత్త్విక భావమునావరించిన మలినము నశించిబుద్ధికి ప్రకాశ మేర్పడుననియు, ప్రాణాయామము వలన నిర్మలమైన చిత్తము ధారణకు యోగ్యమగు ననియు ఫలము అభివర్ణించ బడినది

ప్రాణాయామము వలన సాధకుడు పొందు ఫలములను యోగపాదము అనేక దృక్కోణముల నుండి సమీక్షించి విస్తరముగ ప్రతిపాదించెను ప్రాణాయామ ఫలమును విశ్లేషించుటలో కూడ యోగ దర్శనమునకును యోగపాదమునకును ఎంతో వైసాదృశ్యము కలదు

5 1 5 ప్రత్యాహారము

5 5 1 యోగదర్శనము

యోగ దర్శనము చక్షురాది ఇంద్రియములను రూపాది విషయముల వెంట పోనీయక వెనుకకు మరల్చి వాటి వాటి స్థానము లందు నిల్పుటనే ప్రత్యాహారము అనెను ఇంద్రియము లు స్వాధీనము లై చిత్త స్థైర్యమునకు దోహదమును కలిగించుటయే ఈ ప్రత్యాహారమునకు ప్రయోజ ము

5 1 5 2 యోగపాదము

యోగ పాదము నందు రెండు విధములగు ప్రత్యాహారములు వర్ణించ బడినవి. నిత్యకర్మలను మనసుతో ఆత్మలో అనుష్ఠించుట ఒక ప్రత్యాహారము ఒక స్థానము నుండి ఇంకొక స్థానమునకు ఆకర్షించి మనస్సును అష్టాదశ మర్మ స్థానములందు నిలుపుట రెండవ ప్రత్యాహారము 9 ఈ సందర్భమున మానవ శరీర మందలి అష్టాదశ మర్మస్థానములను 10 యోగపాదము విపులీకరించినది

---

9 మనసా స్వాత్మనన్యమష్ఠానం యదిదం నిత్యకర్మణామ్॥
ప్రత్యాహార స్సవిజ్ఞేయో యోగాంగత్వేన సేవితః।
యద్వాఽష్టాదశ భేదేషు మర్మస్థానేషు ధారణమ్॥
స్థానాత్ స్థానం సమాకృష్య సా ప్రత్యాహృతిరిష్యతే। యో పా 4 8-10

10 పాదాంగుష్ఠం తథాగుల్ఫం జంఘామధ్యం తథైవ చ॥
మధ్యమూర్వోశ్చ మూలంచ పాయుః హృదయమేవచ।
మేహనం దేహ మధ్యం చ నాభించ గలకూబరమ్॥
తాలు మూలం చ మూలంచ ఘ్రాణస్యాక్ష్ణోశ్చ మండలమ్।
భ్రువోర్మధ్యం లలాటంచ మూర్ధాచాపి తతః పరమ్॥
మూలంచ కర్ణయోర్మూలం మర్మాణ్యేతాని పద్మజ।
అందులోనే 4 10-13

5 । 5 3 సమీక్ష

యోగదర్శనమునందును యోగపాదమునందును ప్రత్యాహార లక్షణము చెప్పబడినది కాని యోగ దర్శనము ప్రతిపాదించిన ప్రత్యాహార లక్షణమునకును యోగపాదము పేర్కొనిన ప్రత్యాహార లక్షణమునకును ఎటువంటి సాదృశ్యములేదు ప్రత్యుత, ఈరెండులక్షణములును పూర్తిగా విరుద్ధముగనే యున్నవి యోగదర్శనమునందు ఒకే ఒక ప్రత్యాహారము చెప్పబడగా యోగపాదమునందు రెండురకములగ ప్రత్యాహారములు వర్ణించబడినవి

యోగపాదమునందు ప్రస్తావించబడిన అరిష్టములు కాని, అష్టాదశ మర్మస్థానములు కాని యోగదర్శనమందు కానరావు ఈ సందర్భమున యోగదర్శన, యోగపాదములందలి ప్రత్యాహార స్వరూపమును జాగ్రత్తగా పరిశీలించినచో మనకు ఈ క్రింది విషయములు బోధపడుచున్నవి

యోగదర్శనమునందలి ప్రత్యాహారము స్వతంత్రమగు యోగమునకు అంగము కనుక దాని స్వరూపము అట్లు యోగదర్శనమున తీర్చిదిద్దబడినది కాని పాద్మసంహితలోని యోగపాదమునందు ఆరాధనాంగముగ ప్రతిపాదించబడిన యోగమునకు కావలసిన పద్ధతిలో యోగపాదము ప్రత్యాహారమును నిరూపించుచున్నది

యోగపాదమునందు అభివర్ణింపబడిన ప్రత్యాహారము పాంచరాత్రశాస్త్రములో ప్రతిపాదించబడు మానసారాధనమునకు ఉపయోగించుచున్నది ఈ శాస్త్రములో మానసయాగమునకు ఎంతో ప్రాముఖ్యమివ్వబడినది మానసయాగమునొనర్చుటకు ఇటువంటి ప్రత్యాహారము చేయగలవాడే అర్హుడగును గాన ఈ విధముగా ప్రత్యాహారము యోగపాదమున వర్ణింపబడినది

యోగదర్శనము వర్ణించిన ప్రత్యాహార ప్రయోజనము యోగ పాదమునకు విరుద్ధముకాదు అయినప్పటికి యోగపాదమునందు ప్రత్యాహారమునకు ఎటువంటి ప్రయోజనము చెప్పబడలేదు

5 1 6 ధారణము

5 1 6 1 యోగదర్శనము :

చిత్తమును ఒక ప్రదేశమున నిశ్చలముగ నిలుపుటకే "ధారణ" యని యోగదర్శనము ధారణాలక్షణమును తెలియజేయుచున్నది. చిత్తమును మూలాధారము, స్వాధిష్ఠానము, నాభిచక్రము, హృదయపుండరీకము భ్రూమధ్యము, నాసికాగ్రము, జిహ్వాగ్రము మొదలైన అంతరస్థానముల యందు గాని లేక ఏదైన ఒక బాహ్యవస్తువునందుగాని నిలుపుటను ధారణ యందురు

5 1 6 2 యోగపాదము

యోగపాదము ననుసరించి పంచభూతమయమైన మనదేహము నందుగల ఆయా భూతస్థానములయందు మనస్సును ధరించుటయే "ధారణ" యనబడును [11] భూతస్థానముల యందు మనస్సును

---

11 పంచభూతమయే దేహే భూతేష్వేతేషు పంచసు ॥
మనసోధారణం యత్తద్యుక్తస్య చ యమాదిభిః ।
ధారణా సా చ సంసార సాగరోత్తారకారణమ్ ॥
ఆజానుపాదపర్యన్తం పృథివీ స్థానమిష్యతే ।
పిత్తలా చ చతుస్రా చ వసుధా వజ్రలాంఛితా ॥
స్మర్తవ్యా పంచఘటికా స్తత్రారోప్య ప్రభంజనమ్।
తస్యోపర్యాజు మూలాన్తం వారిస్థానం చతుర్ముఖ ॥
అర్ధచంద్ర సమాకారం శ్వేతమంబ జలాంఛితమ్ ।
స్మర్తవ్యమజ్జేశ్వసన మారోప్య దశనాడికాః ॥

నిలుపువాడు యమాది బహిరంగము లు ఐందిటియందు సిద్ధిపొందినవాడై యుండవలయును ఇట్లుధారణచేయ గల వాడుసంసార సముద్రమును దాటగలడు.

§ 163 సమీక్ష

యోగదర్శనము నందును, యోగపాదము నందును ధారణా లక్షణము వర్ణింప బడినది యోగదర్శనము నాభిచక్రాదుల యందు చిత్తమును ధరించుట ధారణయని చెప్పగా, యోగపాదము దేహము నందలి పంచభూత స్థానముల యందు మనస్సును ధరించుట ధారణ యని వర్ణించినది

ఈ అంశమున యోగ దర్శనమునకు యోగపాదమునకును చాల వరకు సాదృశ్యము కనబడుచున్నది కాని యోగదర్శనము వర్ణించిన నాభి చక్రాది అంతరస్థానములను యోగపాదము పేర్కొనుటలేదు. యోగ పాదము పేర్కొనిన పంచ భూతస్థానములను గూర్చి యోగదర్శనము ప్రస్తావించ లేదు అట్లే బాహ్యవస్తువుల యందు చిత్తమును నిలుపుట ధారణ అను యోగదర్శన సిద్ధాంతము యోగపాదమున కనబడుటలేదు. కనుక కొంత వైసాదృశ్యము ఈ అంశమున కనబడుచున్నది

---

అనాభిదేహమధ్యాన్త మగ్నిస్థానముదాహృతమ్।
తత్ర సిందూర వర్ణోఽగ్ని స్త్ర్యశ్రాంకోదశ పంచవ॥
స్మరత్త్వ్యానాడికాః ప్రాణం కృత్వా కుంభక ధారితమ్।
నా భేరుపరి నాసాన్తం వాయు స్థానంతు తత్ర వై॥
వేదికా కారవద్ధూమ్రో బలవాన్భూత మారుతః।
స్మర్తవ్యం కుంభకేనైవ ప్రాణమారోప్య మారుతః॥
ఘటికా వింశతి స్తస్మాద్ఘ్రాణాద్బ్రహ్మ బిలావధి।
వ్యోమస్థానం నభస్తత్ర భిన్నాంజన సమప్రభమ్॥
యో పా 4 13-21

యోగపాదము పంచ భూతస్థానములయందు, అనిరుద్ధ, నారాయణ, ప్రద్యుమ్న సంకర్షణ, వాసుదేవ మూర్తులను అయిదుగురిని అర్చించు మని చక్కగ నిరూపించినది, ఆరాధనాంగమగు యోగమునకు అనుకూలముగనే యోగపాదము నందు ధారణా స్వరూపము పైవిధముగా ప్రతిపాదించబడినది యోగపాదము ప్రతిపాదించిన పంచ భూత స్థాన విభాగము స్వల్ప భేదముతో యోగతత్త్వోపనిషత్తునందు[12] కూడ కనబడు చున్నది

5 1 7 ధ్యానము

5 1 7 1 యోగదర్శనము

ధారణతో చిత్తమును ఒక ధ్యేయ వస్తువు నందునిలిపిన వాడు తద్భిన్నవస్తువులను మనస్సు లోనికి రానియక అదే వస్తువును భావించుట 'ధ్యానము" అని యోగదర్శనము చెప్పుచున్నది

5 1 7 2 యోగపాదము

యోగపాదము నందు యోగాసనాసీనుడై హృదయ స్థానమున అంజలి ఘటించి, దృష్టిని నాసాగ్రమున నిలిపి నిటారుగా కూర్చొని, ఇంద్రియములను సంహరించి నిర్మలమైన బుద్ధితో పరమాత్మయగు పరవాసుదేవుని చింతించుట ధ్యానమని చెప్పబడినది 13

---

12 ఈశాద్యష్టోత్తరశతోపనిషదః,
యోగతత్త్వోపనిషత్తు వాసుదేవశర్మ, 1925 పు 257 8-102

13 బధ్వా యోగాసనం పూర్వం హృద్దేశే రచితాంజలిః।
నాసాగ్రన్యస్త నయనో జిహ్వాం కృత్వా చ తాలుని॥
దన్తైర్దన్తా నసంస్పృశ్య ఊర్ధ్వకాయస్సమాహితః।
సంహరేదిన్ద్రియగ్రామం తతో బుద్ధ్యా విశుద్ధయా॥
చిన్తనం వాసుదేవస్య పరస్య పరమాత్మనః।
సరూపవ్యాప్యరూపస్య స్వహృద్యుప్పరు హాసనే।।
యత్తద్ధ్యానం ప్రశంసన్తి కైవల్య ఫలదం సదా॥ యో పా 5 1-4

ఇట్లుఒక యామము (3గంటలు)వరకు కుంభక ప్రాణాయామముతో పరవాసుదేవుని ధ్యానించినవాడు ఏడుజన్మలయందు చేసిన పాపమును పోగొట్టుకొనగలడు

5 1 7 3 సమీక్ష :

యోగదర్శనమునందు యోగపాదమునందును వర్ణింపబడిన ధ్యానలక్షణముల పదములలో మార్పు ఉండవచ్చును కాని తత్త్వాంశములు ఒకటిగనే యున్నవి యోగపాదమున ధ్యానప్రకారముకూడా చెప్పబడినది పరమాత్మయగు పరవాసుదేవుని మానసికముగ బాహ్యముగ అరాధించుటకు ఉద్దేశింపబడిన పాంచరాత్రశాస్త్రమునకు తగినట్లు ధ్యాన మిచ్చుట వర్ణించబడినది

అందువలననే ధ్యానఫలమునుకూడ దానికి తగినట్లే యోగ యోగపాదము పేర్కొనుచున్నది యోగాంగములకు విడివిడిగ కైవల్యము ఫలమని యోగదర్శనమెచ్చటను ప్రతిపాదించుటలేదు కాని యోగపాదమున యోగాంగ నిరూపణావసరమున చాలాచోట్ల మోక్షము ఫలముగా చెప్పబడుచున్నది

ఈ అంశమున యోగదర్శనమునకును యోగపాదమునకును సాదృశ్యము చాలా కొద్దిగాను వైసాదృశ్యము చాలా హెచ్చుగాను కనబడుచున్నది

5 1 8 సమాధి

5 1 8 1 యోగదర్శనము

యోగదర్శనమునందు ధ్యానించు వస్తుస్వరూపమును పొందిన ధ్యానము నిలచిపోవు అవస్థను సమాధియందురు ఇందు ధ్యానించు వ్యక్తి "నేను ధ్యానించుచున్నాను" అనువిషయమునుకూడ మరచిపోవును

5 1 8 2 యోగపాదము

యోగపాదము ననుసరించి జీవాత్మపరమాత్మల ఐక్యమేసమాధి

ఇట్లు సమాధిసిద్ధిని పొందినవాడు లోకకళ్యాణమును సంపాదించగలడు. చంచలమైన బాహ్యజలము నిశ్చలమైన సముద్రమును ప్రవేశించి తన చలస్వభావమును ఎట్లు వదలునో అట్లే సమాధిస్థితినొందిన జీవుడుకూడ పరమాత్మయగు శ్రీమహావిష్ణువునందు లీనమై తన జీవస్వభావమును వదలునని యోగపాదము వివరించుచున్నది [14]

5.1 8 3 సమీక్ష

సమాధి స్వరూప నిరూపణమున యోగదర్శనమునకును యోగపాదమునకును సాదృశ్యము కనబడుటలేదు యోగదర్శనమునందు స్వరూపశూన్యమైన ఆత్మస్థితియే సమాధియని పేర్కొనబడగా, జీవాత్మ పరమాత్మల ఐక్యస్థితియే సమాధి యని యోగపాదము ప్రతిపాదించుచున్నది యోగపాదమునందు ఈ జీవాత్మ పరమాత్మల ఐక్యము సోదాహరణముగ వివరించబడినది

5.2 యోగపాదముపై యోగదర్శన ప్రభావము

పాతంజల యోగదర్శనము క్రీ పూ 2వ శతాబ్దమున రచింపబడినది ఆపైన వ్యాసుడు రచించిన సాంఖ్యప్రవచనము లేక

---

14 జీవాత్మనః పరస్యాపి యదైక్యముభయోరపి ।
సమాధి స్సతు విజ్ఞేయ స్సాధ్వర్థానాం ప్రసాధకః ॥
అహమేవ పరంబ్రహ్మ తదితిధ్యాన మాస్థితః ।
స్థాణుభూతో ద్పృథక్కశ్చ ద్విషయాణాన్నైవ బుధ్యతే ॥
యథా బాహ్యజలం వారాం ప్రవిష్టం నిశ్చలం నిధిమ్ ।
చల స్వభావం త్యజతి తథాజీవః ప్రతీయతే ॥
పరమాత్మని వైకుంఠే సమాధి స్తస్య యోగినః ।

యో పా 5 1,-20

యోగభాష్యము, వాచస్పతి మిశ్రుని తత్త్వవైశారది, భోజదేవుని వృత్తి మొదలైన ప్రసిద్ధగ్రంథము లేర్పడినవి చారిత్రకుల నిర్ణయము ప్రకారము పాంచరాత్ర వాఙ్మయమునందలి పాద్మసంహిత క్రీ శ 6వ శతాబ్దమున ఏర్పడినట్లు తెలియుచున్నవి యోగదర్శనమునకును యోగపాదమునకును మధ్యకాలము సుమారు ఎనిమిది శతాబ్దములు కలవు ఈ ఎనిమిది శతాబ్దముల కాలములో ప్రచారములో ఉన్న పాతంజల యోగదర్శనమునందలి సిద్ధాంతము లెంతవరకు పాంచరాత్ర యోగమునందు చేరినవి అందును విశేషించి పాద్మసంహితయందలి యోగపాదమునందు ఎంతవరకు చేరినవని పరిశీలించవలయును

యోగదర్శనమునందలి ప్రతి యోగాంగమును, యోగపాదమునందు ప్రతిపాదించబడిన ప్రతి యోగాంగముతోను క్రిందటి ప్రకరణమున సూక్ష్మేక్షణికతో పోల్చి చూచితిమి యోగదర్శన - యోగపాద- ప్రతిపాదితాంశముల సాదృశ్య వైసాదృశ్యములను పరిశీలించినచో యోగదర్శన ప్రభావము యోగపాదముపై ఎంతవరకు కలదో తెల్పి చెప్పవచ్చును కొన్ని ముఖ్యాంశములలో ఈ ప్రభావమునుగూర్చి సంగ్రహముగా ప్రస్తుతము పరిశీలింతము

1 యోగమునకు యమాదులు అష్టాంగములున్నవని యోగదర్శనము తెలియజేయుచున్నది పాద్మసంహితలోగల యోగపాదము కూడ అష్టాంగములనుస్వీకరించుచున్నది పాద్మసంహితకుమూలభూతమైన జయాఖ్య సంహిత యోగమునకు ప్రాణాయామాదులను అష్టాంగములనే ప్రతిపాదించినది యమనియమములను జయాఖ్యసంహిత ప్రస్తావించలేదు వాటికి బదులు "యోగము" "ఊహ" అను క్రొత్త అంగములను రెంటిని జయాఖ్య సంహిత పేర్కొనెను

యోగాంగ నిరూపణమున యోగపాదముపై జయాఖ్య సంహిత

లోని యోగాఖ్యాన ప్రభావముకంటె యోగదర్శన ప్రభావమే హెచ్చుగా నున్నదని చెప్పవచ్చును

2 యోగపాదము యమములను నిరూపించుటలో కొంతవరకు యోగదర్శనమునే అనుసరించినది అహింస, సత్యము అస్తేయము, బ్రహ్మచర్యము అను నాలుగు యమములు యోగదర్శన ప్రభావము వలననే యోగపాదమునందు చేర్చబడినవి

3 నియమములను నిరూపించుటలో కూడ యోగపాదముపై యోగదర్శన ప్రభావము లేకపోలేదు తపస్సు, సంతోషము, స్వాధ్యాయము, ఈశ్వర ప్రణిధానము అను నాలుగు నియమములు అట్లే యోగదర్శనమునుండి యోగపాదమున తీసుకొనబడినవి

4 యోగపాదమునందు చెప్పబడిన ఎనిమిది ఆసనములలో నాలుగు ఆసనములు వ్యాసభాష్యమునందు ప్రతిపాదించబడినవే పతంజలి యోగదర్శనము ఆసనములను విడివిడిగా పేర్కొనకపోయి నప్పటికిని వ్యాసభాష్యమున గల నాలుగు ఆసనములు యోగపాదము నందు చేర్చబడినవి ఈ అంశమునకూడ వ్యాసభాష్య ప్రభావము యోగపాదమున గలదని చెప్పవచ్చును

5 ప్రాణాయామ నిరూపణ విషయమున యోగదర్శన ప్రభావము యోగపాదముపై కనబడుటలేదు యోగదర్శనమునకంటె యోగపాదము నందే ఈ అంశము అతివిస్తరముగా వివరించబడినది

6 ప్రత్యాహార నిరూపణమునందును యోగపాదముపై యోగదర్శన ప్రభావము అధికముగా కనబడుటలేదు ఆరాధనాంగమగు యోగమునకు కావలసిన రీతిలో యోగపాదమునందు ప్రత్యాహారము తీర్చిదిద్దబడినదని ముందే చెప్పితిని (5 1 5 3)

7 యోగపాదము ధారణమునుకూడ స్వతంత్రముగనే ఆరాధనమునకు అనుకూలమగునట్లు నిర్వచించినది ఈ అంశమున

నాగదర్శన ప్రభావము యోగ పాదము పైలేదని చెప్పవచ్చును

ii ధ్యాన స్వరూపము యోగపాదము నందు విలక్షణముగ తీర్చి ద్దబడినది అట్లు తీర్చి దిద్దుటలో యోగదర్శన ప్రభావము కొద్దిగా నుండి యుండ వచ్చును

iii సమాధి పాదము నందు యోగపాదము పై యోగ దర్శన ప్రభావము పరోక్షముగా కొంత ఉండి ఉండ వచ్చును

యోగ పాదము మానస-బాహ్యయాగరూపమగు ఆరాధనమునకు అంగమైన యోగమును దాని అంగములను నిరూపించుటలో యోగ దర్శనము ను చాలా వరకు ఆధారముగ తీసుకొని కావలసిన చోట్ల తగిన మార్పులను చేసికొని నట్లు పై పరిశీలనము వలన విశదమగు చున్నది

5 3 క్రియా-చర్యాపాదములు-యోగప్రసక్తి :

పతంజలి యోగమునకు పాంచరాత్ర యోగమునకు వినియోగ మందు భేదము కలదని ఇంతకు పూర్వమే సూచించితిని పాంచరాత్ర సంహితలలో యోగమును గూర్చిన ప్రసంగము చాలా తక్కువగా ఉన్న ప్పటికిని, యోగము యొక్క అవసరము పాంచ రాత్రాగమోక్తమగు ఆరాధనాదుల యందు హెచ్చుగ కలదని ఆయా సంహితలను పరిశీలించి నపుడు మనకు తెలియు చున్నది

పాద్మ సంహితలో యోగ పాదము కలదు అందు యోగాంగ ములు పాంచ రాత్ర యోగమునకు తగినట్లు తీర్చిదిద్దబడినది ఇట్లు ఆ శాస్త్రమునకు తగినట్లు నిరూపింపబడిన యోగము పాద్మసంహితలోని క్రియా చర్యాపాదములందు ఎట్లు వినియోగింప బడినదను ప్రశ్న ఉద్భవించు చున్నది కనుక పాద్మ సంహితలోని క్రియా చర్యా పాద ములందు ఈ యోగ ప్రసక్తి ఎక్కడెక్కడ ఎట్లు వచ్చు చున్నదను అంశము నిచట పరిశీలింతము

## 5 3 1 క్రియాపాదము

ఆగమ శాస్త్రములలోని క్రియా పాద మంతయు కర్షణాదిప్రతిష్ఠాంత క్రియా కలాపమును నిరూపించుచు ప్రసక్తాను ప్రసక్తముగ అందు లక్షణవిచారమే ఎక్కువగా కనబడును వైదిక క్రియా కలాపాచరణము అక్కడక్కడ కొద్దిగా ఉండును అయినప్పటికి క్రియా పాదమునందు యోగ ప్రసక్తిగల సందర్భము లేవి? అచట యోగముయొక్క వినియోగ మెంతవరకు కనపడు చున్నదను అంశమును విచారింతము

1 క్రియా పాదమునందు గర్భన్యాస ప్రకరణమున భూమండల ధ్యానవిధి ఉపదేశించబడినది అచట మనస్సు నందు భూమి నావేశింపజేసి తనను కేశవునిగా భావన చేయవలెనని చెప్పబడినది [15] ధ్యానమును యోగాంగము నందు సిద్ధిని పొందిన వాడే మనస్సును ఏకాగ్రమొనర్చి ఇటువంటి ధ్యానమును చేయగలడు

2 క్రియా పాదము 24 వ అధ్యాయమున ఆచార్య లక్షణమును వివరించుచు, ఆయన కుండవలసిన కొన్ని గుణముల నిట్లు చెప్పినది—

"జితేంద్రియః ఋజుః దయావాన్ సత్యవాక్,
ధృతిమాన్, జితద్వన్ద్వః ధ్యానపరః, ఆస్తికః,"

మొదలగునవి ఇవి యన్నియు యోగధ్యానముతో యోగాంగముల యందు సిద్ధిని పొందిన వానికి మాత్రమే సాధ్యములగునని చెప్పుటకు

---

15 ధ్యాయన్భూమండలం సర్వం సాద్రిద్వీప సముద్రకమ్।
దిగ్గజోత్తమ్భితం శేష ఫణీంద్ర శిఖర స్థితమ్॥
మనసా వేశ్య వసుధాం ద్విహస్తాం శ్యామలాం శుభామ్।
ఆ కల్పితాన్నృతుస్నాతా మాదధ్యాద్గర్భ సంపదమ్॥
ఆత్మానం కేశవం ధ్యాత్వా సర్వాభరణ భూషితమ్॥
పా సం క్రి 6 26-28

పిలగు చున్నది [16]

3 అంకురార్పణసమయమున భూదేవిని ధ్యానించవలెనని చెప్పందర్భమున [17] ధ్యానమను అంగము ఉపయోగమునకువచ్చు చున్నది అట్లే అనేక సందర్భములలో అనేక మూర్తులను ధ్యానించుట ఆగమప్రయోగముల యందు సర్వసాధారణము యోగసిద్ధిని పొందనివానికి ధ్యానము నందుమనస్సునిలువదు. గనుక యోగపాదప్రతిపాదిత యోగము యొక్క అవసరము ప్రయోగ విధిలో అడుగడుగున కలదని తెలిసికొనవచ్చును.

4 అదే ప్రకరణమున ఋత్విజులను వర్ణించుచు "ప్రాణాయామ పరాయణులని" చెప్పబడినది [18] ఋత్విజులు ప్రాణాయామమను యోగాంగమున సిద్ధిని పొందిన వారై యుండవలెనని దీని వలన అర్థమగు చున్నది

5 ప్రతిష్ఠా ప్రకరణమున షోడశన్యాసములు చేయుదురు అందు నాడీ దశవాయు న్యాసములు కూడ కలవు యోగపాదమున చెప్పిన రీతిలోనే ఇచ్చట దశనాడులు దశ వాయువులు పేర్కొన బడినవి [19]

---

16 పా సం క్రి 24 5 11

17 మహీ సూక్తేన సంస్పృశ్య ధ్యాయన్నేకాగ్రచేతసా
అందులోనే 24 48

18 పవిత్ర పాణయః స్నాతాః ప్రాణాయామ పరాయణాః॥
అందులోనే 24,16

19 సుషుమ్నా పింగళా పూషా హస్తిజిహ్వా యశస్వినీ॥
అలంబుసేడా గాంధారీ శంఖినీ చ కుహూరపి।
ప్రాణాపాన సమానాశ్చ వ్యానోదానౌ చ వాయవః॥
నాగః కూర్మశ్చ కృకరో దేవదత్తో ధనంజయః॥
అందులోనే 27 159 161

6 ప్రతిష్ఠానంతరము మూలబేరమునకు ముందు పద్మాసనమున కూర్చొని ప్రాణాయామ మొనర్చి శుద్ధాత్ముడై పరబ్రహ్మధ్యానము చేయవలెనని ధ్యాన ప్రకారము కూడ వివరించబడినది ఈ సందర్భమున ఆసనము, ప్రాణాయామము ధ్యానమను మూడు యోగాంగముల వినియోగము మనకు స్పష్టముగ కనబడుచున్నది

ఇట్లు పాద్మ సంహితలోని క్రియా పాదమున ఎన్నియో సందర్భములలో యోగ పాదము నందు చెప్పబడిన యోగాంగముల యందు నిష్ణాతుడైన సాధకుడు చేయవలసిన క్రియాకలాపము పేర్కొనబడినది స్థాలీపులాకముగా కొన్ని ఉదాహరణములను మాత్రమే ఇచ్చట నిచ్చితిని

5 1 2 చర్యాపాదము

యోగాంగముల వినియోగమునకు అవకాశము క్రియాపాదమున కంటె చర్యాపాదము నందే ఎక్కువగా కలదు. చర్యాపాదమున ప్రతిష్ఠానంతర మాచరించబడు నిత్య నైమిత్తిక కామ్యోత్సవ రూప క్రియాకలాప మందును ఏ క్రియా కలాపము కైనను ఏదో ఒక ఆసనము నందు కూర్చొని ప్రాణాయామ మొనర్చి స్థిరచిత్తుడై ధ్యానము చేసి నిర్వహించవలసినదే కనుక యోగాంగ వినియోగము తప్పనిసరిగ నుండును కనుక చర్యాపాదము నందు యోగసంబంధము గల కొన్ని ముఖ్య సందర్భములను ఈ ప్రకరణమున పరామర్శింతును

1 చర్యాపాదములోని ద్వితీయాధ్యాయము చక్రాబ్జమండల

---

20 ముహూర్తే శోభనే ప్రాప్తే దేశికః కమలాసన॥
పురతో మూల బేరస్య బద్ధ పద్మాసనః స్థితః।
ప్రాణానాయమ్య శుద్ధాత్మా ధ్యాయేద్బ్రహ్మ సనాతనమ్॥
పా.సం.క్రి 28 51 52

దీక్షను నిరూపించు చున్నది అందు ఆచార్యుడు చక్రాబ్జ మండలమును వేయుటకు ముందు "ధారణా శోధిత తనువు"గా కావలెనని చెప్పియున్నది 21 ధారణ' అను యోగాంగమున కృతకృత్యుడైన వాడే అట్లు చేయుటకు సమర్థుడగును

2 ఇదే ప్రకరణమున దీక్షితుడగు శిష్యునకు గురువు కొన్ని నియమముల నుపదేశించును ఆనియమములలో యోగమునకు సంబంధించిన కొన్ని ముఖ్యాంశములు కలవు 1 భగవద్ధ్యానము చేయుట 2 సర్వభూతముల యందు సమవృత్తిత్వము 3 కామక్రోధవర్జనము 4 ఇంద్రియములను విషయముల నుండి మరల్చుట 5 సర్వావస్థల యందు భగవంతుని స్మరించుట మొదలగు వాటి యందు యమ నియమ ప్రత్యాహార-ధారణ ధ్యానములను యోగాంగములవి నియోగము రని చెప్పుచున్నది 22

3 పాంచరాత్రాగమము పంచకాలప్రక్రియను ప్రతిపాదించు చున్నది అందు యోగమను కాలము అయిదవది ఆ యోగమను కాలమున యోగాసనము నందుండి సంహార క్రమము నాశ్రయించి, తత్త్వములను ఆత్మయందు సంహరించి, జీవాత్మను పరమాత్మయందు

---

21 మండపే యజనే స్థాప్యః ద్వార కుంభాదిపూర్వవత్॥
ధారణా శోధిత తనుశ్చక్రాబ్జం వర్తయేద్గురుః॥
పా సం చ 2 8 9

22 సమస్సర్వేషు భూతేషు కామక్రోధౌ వివర్జయేత్॥
శనైశ్శనైరింద్రియాణి విషయేభ్యో నివారయేత్।
ఆసీనో వా శయానో వా గచ్ఛన్ భుంజాన ఏవ వా।
[illegible] ॥

లీనమగునట్లు చేయవలెను [23] సమాధ్యవస్థను ఈసందర్భము చక్కగా వివరించుచున్నది

4 చర్యా పాదమున 21 వ అధ్యాయమున దీక్షితుడై మంత్ర సిద్ధాంతము ననుసరించు వానికి ధ్యేయవస్తువైన వాసుదేవ తత్త్వము నుపదేశించి ధ్యానము చేయవలెనని చెప్పబడినది [24]ఇచ్చట ధ్యానమును యోగాంగము ఉద్దేశింపబడినది

5 చర్యాపాదము నందు యోగము నాశ్రయించి దేహత్యాగమును

---

23 యోగాసనే సుఖాసీనో యుంజీతాత్మా నమాత్మని।
యథోక్తేన ప్రకారేణ యథాశక్తి చతుర్ముఖ॥
సంహార క్రమ మాశ్రిత్య తత్త్వాన్యాత్మని సంహరేత్।
ఆత్మానం చాపి హృత్పద్మే పరమాత్మని నిక్షిపేత్॥
సంహరేదుత్థితో యోగాత్స్వవపుం క్లేశాత్ప్రహం త్యజేత్।

పా సం చ 13 76–78

24 ధ్యేయం వస్తు ప్రవక్ష్యామి మంత్రసిద్ధాంతినాం నృణామ్।
ద్విభుజం చేద్వాసుదేవం రేఖాభిస్తలయోః కరే॥
లాంఛితం శంఖచక్రాద్యైః ధ్యాయేత్తద్ద్విగుణైః పునః।
ద్వాభ్యాం కరాభ్యాం బిభ్రాణం శంఖ చక్రగదాంబుజే॥
ముఖ్యాభ్యామథవాఽభీతిదానం కట్యవలమ్బనమ్।
ఇతోఽధికే భుజగణే బహ్వాయుధ ధరం హరిమ్॥
వర్ణేన శ్యామసుభగ మథవా ధవల ద్యుతిమ్।
శైలాది వస్తుభిః క్లృప్తం బేరం వాదిపదే స్థితమ్॥
ఆసీనం వా శయానం వా గరుడారూఢమేవ వా।
ధ్యాయేయురర్పయేయుశ్చ త్రయీమంత్రైః త్రయీవిదః॥

అందులోనే 21 25–27

చేయు పద్ధతి నిరూపించబడినది. హృదయారవిందమున అంగుష్ఠమాత్రుడైన చతుర్భుజుని ధ్యానమొనర్చి నిర్మలమైన మనస్సుతో అర్చించి, బ్రహ్మనాడిని స్మరించి, బ్రహ్మరంధ్రము ద్వారా దేహసమీరణము ఉత్క్రమణము చెందునట్లుచేసి దేహమును త్యజింపవచ్చును. ఇది నిత్యము యోగాభ్యాసము చేయువానికే సాధ్యమగును.[26] ఇచ్చట యోగాంశము లెన్నియో వివరింపబడినవి.

---

౨౬ యుంజీత యోగవిధినా హృదయాంభోరుహాసనే।
కర్ణికాయాం సుఖాసీనం శుద్ధస్ఫటిక వర్చసమ్॥
చతుర్భుజ ముదారాంగం జ్యోతిర్మండల మధ్యగమ్।
అంగుష్ఠ మాత్రం పురుషం ధ్యాత్వా భోగైర్యథాక్రమమ్॥
అభ్యర్చయే న్నిర్మలేన మనసా సుసమాహితః।
యోగాభ్యాస బలే నైవ గుణోత్కర్షః ప్రజాయతే॥
చంద్రార్కాగ్నిమయం బీజం రవిమండల సన్నిభమ్।
శత సూక్ష్మతరం బింబం రాజముద్గసమ ప్రభమ్॥
తంసర్వమంత్రతా నాత్రమస్య స్థితం విద్యాద్విచక్షణమ్।
తతస్తు రాజికాభిప్రమాణం చింతయేత్క్రమాత్॥
ఉత్పాదక మథాన్యాభిర్వ్యసోఽన్తే నాద ఆశ్రితః।
తం విలీయ సముత్పన్నం మశ్వవాల ప్రమాణకమ్॥
యస్య గచ్ఛతి తే వ్యోమ్ని వ్యోమ చాగచ్ఛతే హృది।
తతో విచింతయే త్సూక్ష్మం మాశ్వవాల ప్రమాణకమ్॥
బ్రహ్మనాడీ మనేనాథ పశ్యతి ధ్యాన సేవనాత్।
తతోంగ రోమ మాత్రం తు బీజవాలం సమంతతః॥
ధ్యాయేన్నియమ మాస్థాయ బ్రహ్మనాడీ ప్రకాశకమ్।
ఏవం ధ్యాయన్నిమం బిందుం పరిపక్వం పరిత్యజేత్॥

6 దేహపాతలక్షణమును వ్యాఖ్యానించు సందర్భమున యోగాంగముల నెన్నింటినో చర్యపాదము పేర్కొనినది యుక్తాహార విహారుడై క్రియాసక్తుడై యుక్తస్వప్నావబోధుడైయోగయుక్తుడైన వాడు ధారణకలవాడై సమాధిస్థుడై భగవంతునితో ఐక్యము నంది దేహమును స్వేచ్ఛతో విడిచి వేయగలడు 26వ సందర్భమున యోగ సారమంతయు పేర్కొనబడినది

---

ప్రజ్ఞాయ పురా ఎంతం పాతలక్షణ ముత్తమమ్।
నిరుద్ధ సంధిమాత్రం చ కృత్వా దేహ సమీరణమ్॥
ముక్త్వా తద్బ్రహ్మ రంధ్రేణ ఉత్క్రాన్తికరణేన చ।
ధ్యాత్వా పరిత్యజేద్దేహం నిత్యాభ్యాసరతో యది॥

పా సం చ 24 94-104

26 యుక్తాహార విహారస్య క్రియాసక్తస్య తద్విజ।
యుక్తస్స్వప్నావబోధస్య యోగయుక్తస్య సర్వదా॥
వివర్తతే సదా శబ్దో హృద్గతో దుందుభిస్వనః।
స్పర్శం న శీతం నా ప్యుష్ణం విజానాతి త్వగింద్రియమ్॥
భ్రువోర్మధ్యే యదా జ్యోతిః ద్వాదశాంతే వ్యవస్థితమ్।
ప్రత్యస్తమేతి వై శీఘ్రం న చోదయతి వై పునః॥
న జానాతి సమాధిస్థో హార్దమబ్జం యదాంతరే।
పరిశుష్యతి గాత్రస్థం శోణితం శ్లేష్మలక్షణమ్॥
న వేత్తి పార్థివం గన్ధం న బాహ్యాభ్యన్తరే యదా।
ఎండస్తదా ప్రబోద్ధవ్య కాలేనైవ బరేణతు॥
పృథివ్యాం సంస్థితం చైవ ధారణాయాం సమాహితః।
న వేత్తి శబ్దం ప్రాసక్తం పంచ మాత్రం చ మేక్షణే॥
స్థితస్సమేధా బాహ్యేతు శీతోష్ణేన చవిందతి।
పతేద్దిన చతుష్కేణ ఎండ స్తత్కాలితేక్షణే॥

ఇట్లు చర్యాపాదమున అనేక సందర్భములయందు యోగ ప్రసక్తి వచ్చుచున్నది. పాంచరాత్రికుడగు సాధకుడు యోగాభ్యాసమున నిష్ణాతుడై యుండవలయునని తెలియజేయుటకు కొన్ని ఉదాహరణములను మాత్రమిచ్చట పేర్కొని యున్నాను.

---

రూపధ్యానం సమాసాద్య పూర్వోక్త విధినా యది।
న భాతి హృదయాకాశే బహిర్వా జ్యోతిషాం పతిః॥
పిండపాతో హ్యవశ్యంస్యాత్ జ్ఞానాచార్యైః పురోదితైః।
తృతీయేఽహ్ని చతుర్వక్త్ర సర్వం మే తత్తదాక్షణే॥
సమాధౌ యది నాయత్వే యోగీ సమ్యక్ప్రవర్తతే।
న వేత్తి పరమాహ్లాదం తృషితం పరికంపతే॥
దిన ద్వయేన పిండస్య పాతోఽస్య ద్వితయక్షణే।
స్థితో గగన భాగేతు ప్రాగుక్త విధినా యది॥
న వేత్తి విధినా గన్ధం తదాప్యహ్యేతు శుభాశుభమ్।
తత్రైవైకదినే వాథ లక్షణే ప్రథమేక్షణే॥
ధ్యాత్వైవ విధినా సమ్యగ్యోగీ ధ్యానైకమానసః।
మయిసన్నర్పితమనా వ్యాహరన్ ద్వాదశాక్షరమ్॥
స్వయ ముత్క్రమతే పిండా ద్యాయాద్యాగ నికేతనమ్।

పాం. సం. చ. 24. 111-124.

# 6. షష్ఠాధ్యాయము

## 6.1 ఉపసంహారము :

పాంచరాత్ర వాఙ్మయములోని పాద్మసంహితయందుగల యోగపాదము కొన్ని యోగతత్త్వములను ఉపపాదించుచున్నది. పతంజలిమహర్షి ప్రణీతమైన యోగదర్శనము అష్టాంగసహిత యోగమును నిరూపించినది. పాతంజల యోగమెంతవఱకు యోగపాదమునందు, కనపడుచున్న పాంచరాత్రయోగమునకు దగ్గఱగా నున్నదని, పాతంజల యోగప్రభావము యోగపాదముపై కలదా? లేదా? ఉన్నచో అది ఎంతవరకు? అను అంశములను కూలంకషముగ ఈ సిద్ధాంత వ్యాసమునందు చర్చించితిని. అయిదు అధ్యాయములలో జరిగిన పరిశీలన సారాంశములను కొన్నింటిని సంగ్రహముగ ఈ ఉపసంహారాధ్యాయమునందు పొందుపరచుచున్నాను.

1 పాంచరాత్ర పదమునకు వివిధ సంహితలలోని నిర్వచనములను పరిశీలించి "పంచభిరాత్రిభిః నిర్వ్యూహ్యతోఽనేనేతి ఇతి పాంచరాత్రమ్" అను వ్యుత్పత్తి యుక్తిసహముగ నున్నదని నిరూపింపబడినది

2 పాంచరాత్రశాస్త్రోత్పత్తి విషయమున సంప్రదాయవాదమును, నవ్యవాదమును కూలంకషముగ చర్చించి, క్రీ శ రెండవ శతాబ్దము నుండి పాంచరాత్రసంహితలేర్పడినవని చెప్పు నవ్యవాదము యుక్తియుక్తముగ నున్నదని నిర్ధారణ చేయబడినది

3 ఋగాదివేద విభాగము జరుగక ముందే ఏకాయన వేదము ప్రచారములో నుండెననియు త్రేతా ద్వాపర యుగములలో అది అంతర్ధానము నంది, తిరిగి కలియుగారంభమున పాంచరాత్రమను పేర భగవన్ముఖోద్గతమైనదనియు విశదీకరించబడినది

4 సంహితావాఙ్మయ స్వరూప స్వభావములనుబట్టి ఆది-ఆగమ-ఆచార్య - ఆధునిక కాలములను నాలుగ దశలలో పాంచరాత్రశాస్త్ర వికాసము ఏర్పడినదని సోదాహరణముగ ప్రతిపాదించబడినది

5 అనేక సంహితలలో చెప్పబడిన సంహితల సంఖ్యను పేర్కొని పాద్మాది సంహితలు, ప్రాచీనగ్రంథములు పేర్కొన్నట్లు పాంచరాత్ర శాస్త్రము అష్టోత్తరశత సంహితాయుతమను సంప్రదాయవాదుల సిద్ధాంతము హేతుబద్ధముగ నున్నదని నిర్ణయించబడినది

6 పాంచరాత్రశాస్త్రము ప్రతిపాదించిన జ్ఞాన యోగ-క్రియా చర్యాపాదములను సమగ్రముగ నిరూపించుటచే, పాద్మసంహిత ఇతర సంహితలన్నింటిలోను ఉదాహరణార్హమైనదని వ్యవస్థాపన చేయబడినది

7 రత్నత్రయమునందలి జయాఖ్యసంహితనాధారముగ చేసి

ఏర్పడిన పాద్మసంహిత క్రీ శ ఆరవశతాబ్దమునాటికి రూపొంది యుండెనని సోపష్టంభముగ సవిస్తరముగ నిరూపించబడినది

8 ఈ శాస్త్రమున యోగపాదమును ప్రవేశపెట్టుటకు కారణమేమై యుండునని ఆశంకించి అనేక వికల్పములను పేర్కొని క్రియలననుష్ఠించుటకు, చర్యలనాచరించుటకు మనోనిగ్రహము ముఖ్యము గాన క్రియా - చర్యాపాదముల కంగముగా యోగముపదేశించబడినదని సయుక్తికముగ సిద్ధాంతీకరించబడినది

9 యోగపాదప్రతిపాదితములైన యోగాంగములను జయాఖ్య సంహితలోని యోగాఖ్యాన ప్రతిపాదితములైన యోగాంగములను నిరూపించి, ఆ రెండింటి తారతమ్యమును పరిశీలించి యోగాఖ్యాన ప్రభావము యోగపాదముపై తగినంతలేదని నిర్ణయించడమైనది

10 శివప్రోక్త - హిరణ్యగర్భప్రోక్త భేదముతో యోగద్వైవిధ్యమును పేర్కొని, శివప్రోక్తయోగము చతుర్విధమని ప్రతిపాదించి, హిరణ్యగర్భప్రోక్తమే రాజయోగమని పతంజలి దానిని అనుశాసించెనని సవిస్తరముగ నిరూపించబడినది

11 యోగస్వరూపమును పరిశీలించి, యోగదర్శనకర్తృత్వమును ప్రస్తావించి, పతంజలి ఒక్కడేనను సంప్రదాయవాదమును నిరసించి, మహాభాష్యమును యోగసూత్రములనురచించిన పతంజలిఒక్కడేనని క్రీ పూ రెండవశతాబ్దమున అతడుండెనను ఎస్ ఎన్ దాస్‌గుప్తమతము యుక్తముగ నున్నదని సిద్ధాంతీకరించబడినది

12 క్రీ పూ రెండవశతాబ్దమున యోగదర్శనము క్రీ శ ఆర శతాబ్దమున యోగపాదము ఏర్పడినదని నిరూపించి పాంచరాత యోగముపై యోగదర్శన ప్రభావము కొంత కలదని విశదీకరించి మూడుదశలలో పాంచరాత్రయోగము స్వరూపలాభము నందినద నిర్ణయించబడినది

13 యోగపాదమునందు ప్రతిపాదింపబడిన యోగాంగములకు యోగదర్శన ప్రతిపాదిత యోగాంగములకు కలసాదృశ్య–వైసాదృశ్యముల పరిశీలించి ఆరాధనాంగమగు యోగమునకు అవసరమగునట్లు యోగపాదమున యోగాంగములు తీర్చిదిద్దబడినవని నిర్ధారణ చేయబడినది.

14. యోగపాదముపై గల యోగదర్శన ప్రభావమును చర్చించి ప్రతి అంగమును నిరూపించుటలో యోగదర్శన ప్రభావము ఇంత మాత్రము కలదని సోదాహరణముగ నిరూపించబడినది.

15 యోగపాద ప్రతిపాదితమైన పాంచరాత్రయోగము ఎట్లు చర్యలను, క్రియలను అనుష్ఠించునపుడుపయోగపడునని ఆయా పాదములలోని సందర్భములను వివరించుచు విపులముగ ప్రతిపాదింపబడినది.

---

# ఉపయుక్త గ్రంథావళి
## (BIBLIOGRAPHY)

### 1. మూల గ్రంథములు
### (Original Texts)


అనిరుద్ధ సంహితా
శ్రీనివాస అయ్యంగార్, ఎ.
మైసూరు, 1956.

అష్టాదశోపనిషదః
లిమాయే, వి.పి. & వాడేకర్, ఆర్.డి.
వైదిక సంశోధనమండల్
పూనా, 1958.

ఆగమప్రామాణ్యమ్
నరసింహాచార్య, ఎమ్.
బరోడ గైక్వాడ్ ఓరియంటల్ సిరీస్, 160.
బరోడా, 1976.

ఈశావాస్యోపనిషత్
(ఈశాద్యష్టోత్తరశతోపనిషదః)
వాసుదేవశర్మ.
నిర్ణయసాగర్ ప్రెస్
బొంబాయి, 1925.

ఈశ్వరసంహితా
అనంతాచార్యస్వామి, పి.బి.
శాస్త్రముక్తావళి సిరీస్, 45.
కాంచీపురం, 1923.

ఉత్సవ సంగ్రహః
సంవత్కుమారముని, హెచ్ హెచ్
జి ఆర్ జోషియార్ సన్స్
మైసూర్, 1958

కఠోపనిషత్
వరదాచారి, కె ఎ & తాతాచార్య, డి టి
తిరుపతి, 1948

కర్మమీమాంసా
కీత్ ఎ బి
కలకత్తా, 1921
కూర్మపురాణము
ఆచార్య శ్రీరామశర్మ,
బరేలీ

ఘెరండసంహితా
శ్రీ గంగా విష్ణుకృష్ణదాస్
బొంబాయి, సంవత్ 2013

చరకసంహితా
ఆచార్య వైద్యజాదవజీత్రికంజీ
చౌఖాంబ సంస్కృత సంస్థానమ్
వారాణసి 1984

జయాఖ్య సంహితా
భట్టాచార్య బి
ఓరియంటల్ ఇన్స్టిట్యూట్
బరోడా, 1931

జాబాలదర్శనోపనిషత్
(ఈశాద్యష్టోత్తర శతోపనిషదః)
వాసుదేవశర్మ
నిర్ణయసాగర్ ప్రెస్
బొంబాయి, 19[illegible]5

తర్కవాచస్పత్యమ్
శ్రీతారానాథ భట్టాచార్యః, తర్కవాచస్పతి
ప్రథమ భాగము
చౌఖాంబ సంస్కృతసీరిస్
వారాణసి, 1962

దక్షస్మృతిః
అష్టాదశస్మృతయః
ఖేమరాజ శ్రీకృష్ణదాస శ్రేష్ఠి,
బొంబాయి, 1930

నారాయణ పూర్వతాపిన్యుపనిషత్
(ఈశాద్యష్టోత్తర శతోపనిషదః)
వాసుదేవశర్మ
నిర్ణయసాగర్ ప్రెస్
బొంబాయి, 1925

న్యాయకోశః
భీమాచార్య ఝల్కీకర్
వాసుదేవశాస్త్రి అభ్యంకర్
భండార్కర్ ఓరియంటల్ రిసెర్చ్ ఇన్స్టిట్యూట్
పూనా, 1978

పరమపురుషసంహితా
సీతారామాచార్య ఎ
భద్రాచలం, 1983

పరమసంహితా
భట్టాచార్య, బి
ఓరియంటల్ రిసెర్చ్ ఇన్స్టిట్యూట్
బరోడా, 1940

పాద్మసంహితా
(జ్ఞాన యోగ-క్రియా-పాదాః)
త్రిదండి శ్రీమన్నారాయణరామానుజజీయర్
భద్రాచలం

పాద్మసంహితా
(చర్యాపాదము)
రామానుజం జ్యోతిష్క్ గోమఠం
మైసూరు, 1887

పారమేశ్వరసంహితా
గోవిందాచార్యః
శ్రీరంగము, 1953

పురుషోత్తమ సంహితా
సీతారామాచార్యులు, ఎ
భద్రాచలం, 1931

పౌష్కర సంహితా
సంపత్కుమారముని, హెచ్ హెచ్
మేల్కోట, 1934

భారద్వాజ సంహితా
సరయూప్రసాదమిశ్ర
బొంబాయి, 1927

మనుస్మృతిః
ప్రొఫెసర్ శాస్త్రి జె ఎల్
మోతీలాల్ బనారసీదాస్
ఢిల్లీ, 1983

మహాభారతమ్
సుక్థంకర్ వి ఎస్& బెల్వాల్కర్, ఎస్ కె
Vol 16 శాంతిపర్వం పార్ట్ III బి
భండార్కర్ ఓరియంటల్ రిసెర్చ్ ఇన్స్టిట్యూట్
పూనా, 1954

మహోత్సవవిధి
లక్ష్మీనరసింహాచార్యః, శ్రీ భాగవతం
రఘునాథాచార్య ఎస్ బి.
పద్మశ్రీ పబ్లికేషన్స్
తిరుపతి, 1987

మానమేయ రహస్యశ్లోక వార్తికము
శ్రీనివాసాచార్యః లక్ష్మీపురం
మైసూరు, 1925

మార్కండేయ సంహితా
తిరుమల తిరుపతి దేవస్థాన ప్రచురణము
తిరుపతి 1984

యాజ్ఞవల్క్యస్మృతిః
నారాయణశాస్త్రి
బెనారస్, 1630

యోగతత్త్వోపనిషత్
(ఈశాద్యష్టోత్తర శతోపనిషదః)
వాసుదేవశర్మ
నిర్ణయ సాగర ప్రెస్
బొంబాయి, 1925

యోగదర్శనమ్
(పతంజలి యోగ సూత్రాణి)
రామప్రసాద్
అలహాబాద్, 1912

యోగవాసిష్ఠమ్
(ప్రథమభాగము)
లక్ష్మణశాస్త్రి పణశీకర్ వాసుదేవ
న్యూఢిల్లీ, 1981

యోగ శిఖోపనిషత్
(ఈశాద్యష్టోత్తరశతోపనిషద )
వాసుదేవశర్మ
నిర్ణయ సాగర ప్రెస్
బొంబాయి, 1925

రహస్యగ్రంథాః
శ్రీవీరరాఘవాచార్యులు, ఉత్తమూరు
శ్రీమద్వేదాంతదేశిక సెవన్త్ సెంటినరీ ట్రస్టు
మద్రాసు, 1969

వరాహోపనిషత్
(ఈశాద్యష్టోత్తరశతోపనిషద )
వాసుదేవ శర్మ
నిర్ణయ సాగర ప్రెస్
బొంబాయి, 1925

వాక్యపదీయము Vol 1.
రఘువన్ ఎళ్ళై, కె
మోతీలాల్ బనారసిదాస్
వారాణసి, 1971

వాల్మీకి రామాయణమ్
పండిత పుస్తకాలయ
కాశీ, 1959

విశ్వామిత్ర సంహితా
శంకరభట్ట,యు
కేంద్రీయ సంస్కృత విద్యాపీఠం
తిరుపతి 1970

విష్ణుతిలక సంహితా
రామవాదార్య, కె ఇ కృష్ణశాస్త్రి, వి
బెంగుళూరు, 1896

శతపథ బ్రాహ్మణమ్
శ్రీరామ స్వరూపశర్మ
రిసెర్చి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఏన్షియంట్ స్టడీస్
న్యూఢిల్లీ 1987

శతపథ బ్రాహ్మణమ్
(సాయణభాష్యమ్)
పార్టు IV కల్యాణ్, బాంబే
సంవత్, 1897

శాండిల్య సంహితా
(భక్తి కాండ)
గోపీనాథ్ కవిరాజ
బెనారస్, 1935-36

శ్రీమద్భగవద్గీతా
శ్రీనిర్వికల్పానంద స్వామి
శ్రీరామకృష్ణ మఠము, మైలాపూరు
మద్రాసు, 1944

శ్రీమద్భాగవతమ్
వావిళ్ళ రామస్వామి శాస్త్రు&సన్స్
మద్రాసు 1941

సర్వదర్శన సంగ్రహః
వాసుదేవ శాస్త్రి, అభ్యంకర్
పూనా, 1951

సాంఖ్య యోగకోశః
ఆచార్య కేదారనాథ త్రిపాఠి
వారణాసి, 1974,

స్కంద పురాణమ్
ఆచార్య శ్రీరామశర్మ
బరేలి

స్పంద ప్రదీపికా
ఉత్పలాచార్యః
పండిత వామన శాస్త్రి
విజయనగర సంస్కృత సిరీస్, vol xiv
బొంబాయి, 1898

Aphorisms of Yoga
Shree Purohit Swamy
London, 1938

HathaYoga Pradīpika
Svatma Rama
with the commentary of
Jyotsna & Brahmananda
The Adyar Library and Research Centre
Madras, 1975

Patanjali Yoga
Saraswathy, K N & Ardhanareesvaram, B
Madras

Patanjali Yoga Sutras
Jivananda Vidyasagar
Culcutta 1867

Patanjali Yoga Sutras
Vasantananda
Madras

Patanjali Yoga Sutras
Vacana Rama sarma
Kanyakubja 1978 79

Text Book of Yoga
Feuersteion, George
London, 1975

The Yoga Sutras
Subramanya Sastri, S
Adyar, Madras, 1934

The Yoga of Patanjali
Yadri, M R.
Poona, 1979.

The Yoga Sūtrā of Patanjali
Haughton woods, James
Delhi, 1966.

Yogasūtram
Pandita Baladeva misra
Benaras, 1931.

Yoga Sūtrā of Patanjali
Ballantyne, J.R. & Govinda Sastri, Deva
Culcutta, 1882

Yoga Sūtra of Patanjali
with the Commentary of Vyāsa
Baba Bagantic.
Delhi, 1976.

# 2. పరిశీలనలు

## (STUDIES)


ప్రసాద భూపాలుడు — ఆంధ్రవిజ్ఞానము నాల్గవ భాగము రాజమండ్రి, 1961.

వేంకటావధాని, దివాకర్ల — విజ్ఞానసర్వస్వము ఆరవ భాగము, విశ్వసాహితి, హైదరాబాద్ 1961

శ్రీఅనుభవానందస్వాములవారు — సర్వసిద్ధాంతసారము ప్రథమ భాగము సాంఖ్య యోగదర్శనములు బాపట్ల, 1964

శ్రీ నిర్వికల్పానందస్వామి — భారతీయ తత్త్వశాస్త్రము ప్రథమభాగము, తెనాలి, 1960

— — — భారతీయ తత్త్వశాస్త్రము చతుర్థభాగము, తెనాలి, 1954

సచ్చిదానందమూర్తి కొత్త — విజ్ఞానసర్వస్వము (దర్శనములు - మతములు) 7వ భాగము హైదరాబాదు 1962

Asrani, U A — Yoga Unveiled Delhi 1977

Atmananda Swamy — The four yogas or the four paths to spiritual enlightment Bombay 1966,

Bahadur, K P, — The wisdom of yoga New Delhi 1977

| | |
|---|---|
| Bharati Suddhananda | Secrets of Samayoga, Madras, 1970 |
| Bhatt, S R | The Philosophy of Pañca ratra, Madras, 1968 |
| Brahma Vidya | Yoga Philosophy&Modern Philosophy, Bengal, 1909 |
| Chatterji | Yoga Philosophy, Sukkur, 1894 |
| Dasgupta S N | A History of Indian Philo sophy, Vol I New Delhi 1975 |
| — — — | Yoga as Philosophy and Religion, London 1923 |
| — — — | Yoga Philosophy, Delhi 1930 |
| — — — | Yoga Philosophy in Rela tion to other systems of Indian thought, Culcutta 1930 |
| Dass S K | Glimpses of divine light, Delhi, 1987 |
| Gherwala, R S | Patanjali's Raja Yoga, New Delhi 1979 |
| Gonda, Jan | A History of Indian Liter- ature, (Medieval Religious Literature in Sanskrit) Vol II Otto Harrassowitz Wiesbadesh, 1977 |

| | |
|---|---|
| Hastings, James | Encyclopaedia of Religion and Ethics Vol XII, Newyork, 1958 |
| Haughton woods James | The Yoga System of Patanjali of the ancient Hindu doctrine of concentration of mind Delhi, 1914 |
| Hewitt James, | Yoga and Meditation 1978 |
| Hiriyanna, M | Outlines of Indian Philosophy London, 1932 |
| Hutchinson Ronald | Yoga a way of life, London 1974 |
| Indra Devi | Sai Baba and Sai Yoga, Delhi, 1975 |
| Iyengar, B K S | Light on Yoga London 1966 |
| Jñanananda Swamy | The Philosophy of Yoga Ahmadabad, 1938 |
| Krishnananda Swamy | Yoga as a Universal Science, Sivananda Nagar, 1983 |
| Kumari Pavan | Patanjala Yoga Sutra A Critical Study Delhi 1979 |
| — — — | Yoga Sara Sangraha India 1981 |
| Leuba E H | The Yoga System of Mental Concentration and religious mysticism, Newyork 1919 |
| Macdonel A | A History of Sanskrit literature Varanasi 1971 |

Mishra Umesh — Place of Yoga among the Various Schools of Indian thought Allahabad 1933

Narasimhacharya, M — Yamunas contribution to Visistadvaita, Madras

Potter Karel, H — The Encyclopaedio of Indian Philosophy Vol I, Varanasi, 1970

Radhakrishna, S — A Source book in Indian Philosophy, Princeton, 1957

— — — Indian Philosophy London, 1948

Raghunadhacharya S B — Raka –commentary on Kriya Kairava Chandrika, Nadigaddapalem, 1975

Satyaprakash Swamy — Patañjali Raja Yoga Delhi 1975

Schrader F O — Introduction to Pañcaratra and Ahirbudhnya Samhita Madras 1916

Smith H D — A descriptive bibliography of the printed Texts of the Pañcaratragama Vol II Baroda 1981

— — — A Smith Āgama Collection Sanskrit Books and Manuscripts relating to Pañcaratra studies Syracuse University USA, 1978

| | |
|---|---|
| Srinivasa Raghavan, A | Visistādvaita, Ramanuja Research Society Madras, 1974 |
| Thakar Vimala | Life as Yoga, Delhi, 1977 |
| Varadachary V | Āgamas and South Indian Vaiṣṇavism, Madras, 1982 |
| Vasu, S C | An Introduction to Yoga Philosophy, New Delhi, 1981 |
| Venkatachari, K K A | Āgama and Silpa, proceedings of the Seminar held in Dec 1981 Bombay, 1981 |
| Vettam Mani | Puranic Encyclopaedia, Delhi, 1975 |
| Vidyarthi, P B | Early Indian Religious Thought, New Delhi, 1976 |
| Vivekananda Swamy | The Complete Works, Vol I, Culcutta, 1970 |
| Werner Kard | Yoga and Indian Philosophy, Delhi, 1977 |
| Wood Earnest | Yoga, London, 1962 |

# 3. పరిశోధనపత్రములు

## (RESEARCH PAPERS)

### 3 1 సంస్కృతము


| | |
|---|---|
| नरसिंहाचार्य यस बि यल | महोत्सवे लोकहिताय नूनम<br>तिरुमल तिरुपति देवस्थानम तिरुपति 1971 |
| रघुनाथाचार्य, एस् बि | पाञ्चरात्र वदिकम त्रविनियोग तिरुमल |
| — — — | पातञ्जलयोगशास्त्रम आकाशवाणी प्रसङ्ग<br>विजयवाड-अक्टोबर, 1981 |
| ———————— | विश्वक्सेन विषय पाञ्चरात्र वखानसयो मतभद<br>Journal of the Ganganatha Jh<br>Kendriya Sanskrit Vidyapeeth<br>Vol XXIX Parts 1-4<br>Allahabad, 1973 |


### 3 2 ENGLISH


| | |
|---|---|
| Apte P P | Ekayanaveda, CASS studie<br>Number-I |
| — — — — — — | Mandalaradhana,<br>Journal of the Oriental<br>Institute Vol No XXII |
| ———————— | Pañcaratra Name and Orig<br>CASS Studies, Number-2 |
| ———————— | The Gita and the Pañcarat<br>Souvenir, All India Veda<br>Vedanta Āgama Literary<br>Exhibition, Tirumala, 1975 |
| Dandekar, R N | God in Hindu thought,<br>Journal of A BORI, Vol X<br>VII-XLIX Poona, 1967 |

Narasimhachary M    A source book of Vaisnava Iconography according to Panca ratragama Texts, Introduction P P XIX-XXXII Madras, 1969

Raghavan, V    The Name Pancaratra' Journal of American Oriental Society 85 (195

Raghunadhacharya S B    Mahotsava in Pancaratra-A Short Study, Sri Ramanujavani S R V Centre, Madras, 1977

Smith, H D    The three Gems of the Pancaratra gama-Canon An Appraisal Adapted from a paper delivered at the 176th Annual meeting of the American Oriental Society Philadelphia Pennsylvania, U S A, April, 196

————————    A Typological survey of Definition The name Pancaratra", The Journal of oriental Research Madras, 1973

Srinivasa Iyengar, A    Origin and History of temple worship T T D Journal Tirupati

Van Buitenen J A B    The name 'Pancaratra', History o religion (Journal) I (196 )

Varadacharya, V    Ramanuja's influence on temple and religious worship, Sri Ramanujavani, SRV centre, Madras 197

Venkatachari, K K A    Pancaratra and worship, Souvenir All India Veda Vedanta Agama literary Exhibition, Tirumala 1972

## 3 3 తెలుగు


| | |
|---|---|
| పార్థసారథిభట్టాచార్యులు, ఆర్ | ఆగమములు, జర్నల్ ఆఫ్ ఎస్ వి ఓ ఆర్ ఐ Vol XIV తిరుపతి, 1955 |
| — — — | ఆగమములు-వాని అవాంతరభేదాః జర్నల్ ఆఫ్ ఎస్ వి ఓ ఆర్ ఐ Vol XVI తిరుపతి |
| — — — | వైఖానసశాస్త్రము - దాని విశిష్టత జర్నల్ ఆఫ్ ఎస్ వి ఓ ఆర్ ఐ Vol XI తిరుపతి, 1950 |
| — — — | సమూర్తయజనము-వైఖానస శాస్త్రము, జర్నల్ ఆక్ ఎస్ వి ఓ ఆర్ ఐ Vol XI తిరుపతి 1974 |
| రఘునాథాచార్య, ఎస్ బి | పాంచరాత్రప్రాశస్త్యము, ప్రత్యేక సంచిక, ఆల్ ఇండియా వేద వేదాంత ఆగమ లిటరరీ ఎగ్జిబిషన్, తిరుమల, 1972 |

# సంకేత పదసూచి

| | |
|---|---|
| ఆ పు. | ఆదిత్యపురాణమ్ |
| ఆ పూ | ఆత్మపూజోపనిషత్ |
| ఆ. ప్రా | ఆగమ ప్రామాణ్యమ్ |
| ఈ సం | ఈశ్వర సంహితా |
| ఉ సం | ఉత్సవ సంగ్రహః |
| క ఉ | కఠోపనిషత్ |
| కూ పు | కూర్మపురాణమ్ |
| చ సం | చరక సంహితా |
| ఛాం ఉ | ఛాందోగ్యోపనిషత్ |
| జ సం | జయాఖ్య సంహితా |
| జా ద | జాబాల దర్శనోపనిషత్ |
| త వా | తర్కవాచస్పత్యమ్ |
| ద స్మృ | దక్షస్మృతిః |
| నా పూ తా | నారాయణ పూర్వతాపిన్యుపనిషత్ |
| ప పు సం | పరమ పురుష సంహితా |
| ప సం | పరమ సంహితా |
| పా సం | పాద్మ సంహితా |
| పా ర సం | పారమేశ్వర సంహితా |
| పు సం | పురుషోత్తమ సంహితా |
| పౌ సం | పౌష్కర సంహితా |
| భ గీ | భగవద్గీతా |
| భా సం | భారద్వాజ సంహితా |
| మ భా | మహాభారతమ్ |
| మ వి | మహోత్సవవిధిః |
| మ స్మృ | మనుస్మృతిః |
| మా సం | మార్కండేయ సంహితా |

| | |
|---|---|
| యా స్మృ | యాజ్ఞవల్క్య స్మృతిః |
| యో త | యోగతత్త్వోపనిషత్ |
| యో ద | యోగ దర్శనమ్ |
| యో పా | యోగ పాదము |
| యో వా | యోగవాసిష్ఠమ్ |
| యో శి | యోగ శిఖోపనిషత్ |
| వ ఉ | వరాహోపనిషత్ |
| వా ప | వాక్య పదీయమ్ |
| వి పు | విష్ణుపురాణమ్ |
| విశ్వా సం | విశ్వామిత్ర సంహితా |
| వి సం | విష్ణుతిలక సంహితా |
| విహ సం | విహగేంద్ర సంహితా |
| శ బ్రా | శతపథ బ్రాహ్మణమ్ |
| శాం సం | శాండిల్య సంహితా |
| శ్రీ భా | శ్రీమద్భాగవతమ్ |
| శ్రీ రా | శ్రీమద్రామాయణమ్ |
| శ్రీ॰ల॰ నా క్రతు | శ్రీ లక్ష్మీనారాయణక్రతు విశేషసంచిక |
| స ద సం | సర్వదర్శన సంగ్రహః |
| స ర | సచ్చరిత్రరక్ష |
| సా॰ స | సాత్త్వత సంహితా |
| సాం ప్ర | సాంఖ్య ప్రవచనమ్ |
| స్కం పు | స్కంద పురాణమ్ |
| స్పం ప్ర | స్పంద ప్రదీపికా |
| హ యో ప్ర | హఠయోగ ప్రదీపికా |
| A S V | Agamas and south Indian vaisna vism |
| I P A S | Introduction to Pañcaratra and Ahir budhnya samhita |
| J S | Jayakhya samhita |
| S V O R I | Sri Venkateswara oriental Res arch Institute |